మే
2019

157

సంపుటి : 14 సంచిక : 1 వెల రు. 10 /-

ఈ సంచికలో........

నడుస్తున్న చరిత్రే మార్క్సిజం
మతం గురించి మార్క్స్
మార్క్సిజంతో పనిలేదా!?
కార్మికవర్గ అంతర్జాతీయత
మార్క్సిజం - వ్యక్తి - సమాజం
అశాస్త్రీయ సిద్ధాంతాలతో మార్క్స్ పోరాటం
పెట్టుబడిదారీ వ్యవస్థ బహుళత్వం
యువతలో మళ్లీ ఆదరణ పొందుతున్న మార్క్సిజం
మార్క్సిజం ఒక మహా సైద్ధాంతిక ప్రవాహం
విప్లవ చైతన్యదీప్తి జెన్నీ మార్క్స్

స్ఫూర్తి

# విప్లవ చైతన్యదీప్తి

# జెన్నీ మార్క్స్

యు రామకృష్ణ

"ఆమె విప్లవోద్యమానికి ఏం చేసిందో ప్రజల దృష్టికి రాలేదు. పత్రికలకు ఎక్కలేదు. ఆమె చేసిందేమిటో ఆమెతో కలిసి పనిచేసిన వారందరికీ తెలుసు. ఆమె అవగాహన అతి నిశితం. ఎంతో విమర్శనాత్మకం. పొరబాటు ఎరుగని రాజకీయ చాకచక్యం. ఆమె శక్తి అపారం. ఆమె దీక్ష అంతులేనిది. ఇతరుల సంతోషంలోనే తన ఆనందాన్ని చూసుకునే మహిళ ఎవరైనా ఉంటే ఆమే ఈమె. కార్మికవర్గ పాత శ్రేణిలో, విప్లవోద్యమ బాటలో ఒక అనుభజ్ఞురాలు రాలిపో యింది" ....మార్క్సిస్టు మహోపాధ్యాయుని జీవిత సహచరిణి జెన్నీ మార్క్స్ చనిపోయినప్పుడు ఆమె సమాధి వద్ద ఏంగెల్స్ ఆమె గురించి అన్న మాటలివి. విప్లవ చైతన్యానికి నిజమైన నిర్వచనం జెన్నీ మార్క్స్. ప్రపంచ కార్మిక వర్గానికి సిద్ధాంత ఆయుధం అందించడంలో మార్క్స్‌కు అన్ని విధాలా సహకరించిన జెన్నీ ఆ క్రమంలో అనేక కష్టాలు పడింది, వేదనలు అనుభవించింది. అందుకే మార్క్స్‌తోబాటు ఆమె జీవితం కూడా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది.

జెన్నీ ఓ రాచరిక అధికారవర్గ కుటుంబం లో పుట్టింది. ఆమె సోదరుడు ఎడ్గార్, మార్క్స్‌కు స్నేహితుడు. వారి సాన్నిహిత్యం ఫలితం గానే మార్క్స్‌కూ, జెన్నీకీ బాల్యంలోనే స్నేహం ఏర్పడింది. కాలం గడిచేకొద్దీ అది అనురాగ బంధమైంది. మార్క్స్‌ది సాధారణ కుటుంబం. జెన్నీ–మార్క్స్ కుటుంబాలకు ఆర్థిక అంతస్థుల్లో ఎంతో దూరం. పరస్పర అవగాహన వల్ల వారు సన్నిహితమయ్యారు. మార్క్స్ ఉద్రేకి. భావుకుడు. అసమాన మేధావి. వినూత్న వ్యక్తిత్వం. జెన్నీ సౌందర్యరాశి. బాలే నృత్యంలో అసమాన ప్రజ్ఞకలది. ఎందరో ఆమె అభిమానా నికి అర్రులు చాచేవారు. ఏ అధికారవర్గ కుటుంబమైనా ఆమెను కోడలుగా ఆనందంగా ఆహ్వానించేది. కానీ ఆమె సాధారణ కుటుంబీకు డయిన మార్క్స్‌కు తన హృదయం అర్పించింది. జీవిత భాగస్వాములు కావాలనుకున్న వారి బాసలు



జెన్నీ మార్క్స్

ఏడేళ్లపాటు రహస్యంగా ఉంచవలసి వచ్చింది. వారి వివాహ ప్రతిపాదనకు ఎన్నో అవరోధాలు ఎదురయ్యాయి. ఆమె తన బంధు వర్గాన్ని ప్రతిఘటించాల్సి వచ్చింది. జెన్నీకి మార్క్స్‌లోని మేధావి ఆకర్షించాడు. ఆయన భావాలూ, సాంస్కృతిక జీవన విలువలూ, ఆలోచనలూ ఆమెను ప్రభావితం చేశాయి. మార్క్స్ శక్తి సామర్థ్యాలనూ, మేధా సంపత్తినీ అందరికన్నా ముందు ఆమె గమనించింది. ఆమెలోని అంత: సౌందర్యాన్ని ఆరాధించాడు మార్క్స్. కళారంగంలో ఆమె విజ్ఞత ప్రత్యేక బాణీగా తోచిందాయనకు.

మార్క్స్ చదువు ముగించాడు. డాక్టరేట్ పొందాడు. కానీ ప్రష్యాలో రాజుకూ, తలెత్తుతున్న పెట్టుబడిదారీ వర్గానికీ ఘర్షణ ప్రారంభమైంది. పెరుగుతున్న ఫ్యూడల్ వ్యతిరేక పోరాటాన్ని అణచి వేసేందుకు సిద్ధాంత రంగంలో రాచరికం దాడి ప్రారంభించింది. అభ్యుదయ భావాలకు ఏ విశ్వవిద్యాలయం లోనూ స్థానం లేదు. మార్క్స్ తన చుట్టూ సాగుతున్న పోరాటంలో అంతర్భాగమయ్యాడు. ఆ పోరాటం జర్మనీలో సాగించడం అసాధ్యం. అందుకే పారిస్‌ను తన కార్యస్థానంగా ఎంచుకున్నాడు. కుటుంబాన్ని పోషించే సంపద ఆయన వద్ద లేదు. అందుకే జెన్నీ–మార్క్స్ వివాహం మరికొంతకాలం వాయిదా పడింది. మార్క్స్ జీవితంలో రానున్న బాధల నీడలు అప్పుడే పరుచుకుంటున్నాయి. మార్క్స్ సైద్ధాంతిక పోరాటం సాగిస్తున్నాడు. ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అప్పుడు జెన్నీ ఆయనకో ఉత్తరం రాసింది. "నీ కోసం ముందడుగు వేస్తున్నా. నీ దారిని శుభ్రపరిచి, నీ గమనం సుగమం చేసి, నీ పయనానికి సిద్ధం చేయగలిగితే, నీ మార్గంలో అన్ని అడ్డంకులనూ తొలగించే మహాశక్తి నాకు కలిగితే ఎంత బాగుండును?" అని.

ఏడేళ్లు ఎదురుచూసిన ఆ హృదయాలు 1843 జూన్ 19న వివాహబంధంతో ఒక్కటయ్యాయి. వెంటనే ప్రభుత్వ గూఢచారి శాఖ అధిపతి ప్రత్యక్షమయ్యాడు. ప్రభుత్వ ఉద్యోగం ఎర చూపాడు. దాంపత్య జీవితంలో అప్పుడే అడుగిడిన ఆ జంట ఉద్యోగమిచ్చే సుఖాన్ని కాలదన్నింది. లంచంతో లంగదీసుకోవడం అసాధ్యమని ప్రకటించింది. మార్క్స్, జెన్నీలు ఫ్రాన్స్ చేరారు. వారికి రాజకీయ ప్రవాసితులు ఎదుర్కొనే బాధలు, చేయవలసిన త్యాగమూ స్వాగతం చెప్పాయి. అయినా కోరి ఎన్నుకున్న బాట అది. స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకూ, ప్రజాస్వామ్య దీప్తికీ, జాతి గౌరవానికీ, ప్రవాస జీవితాన్ని వరించిన వారి మహాప్రస్థానం ప్రారంభ మయ్యింది. మార్క్స్ తన భావాలను జెన్నీతో పంచుకునేవాడు. ఆమెతో చర్చించి పుంఖాను పుంఖాలుగా ఏర్పడుతున్న భావాలకు రూపకల్పన చేసుకునేవాడు. భావ సముదాయపు మంచి చెడ్డలను బేరీజు వేసుకునేవాడు.

జెన్నీ గర్భవతి. కుటుంబ పేదరికం కారణంగా ఆ సమయంలో రైన్‌లేండ్‌లోని స్నేహితులు ఆదుకుని గట్టెక్కించారు. స్వదేశంలో ఫ్యూడల్ వ్యతిరేక మహోద్యమం సాగుతోంది. దాని లోతుపాతులను మార్క్స్ ఎంతో ప్రజ్ఞాపాటవాలతో వివరించేవాడు. అందువల్ల కమ్యూనిస్టులేగాక, నిజమైన ప్రజాతంత్రవాదులంతా ఆయన చుట్టూ సమీకృతులయ్యేవారు. నూతన దంపతులకు అందిన కొద్దిపాటి ధనం వారొక పర్సులో పెట్టి బయటే ఉంచేవారు. ప్రవాసితులెవరైనా తమ అవసరాలకు దానిని వాడుకునేవారు. అంతటి ఆర్ద్రత ప్రదర్శించేది జెన్నీ. పారిస్‌లో వారిల్లు చాలా చిన్నది. అయినా రాజకీయ కార్యకర్తలంతా అక్కడ చేరేవారు. జెన్నీ ఆదరణ, అభిమానం, వారిపట్ల ఆమె చూపే అనురాగం ఆ ఇంటిని ఒక రాజకీయ కేంద్రంగా మార్చాయి. కానీ ప్రష్యన్ ప్రభుత్వం వారి కార్యకలాపాలను ఓ

(మిగతా 35వ పేజీలో)

## ఈ సంచికలో...


1. విప్లవ చైతన్యదీప్తి జెన్నీ మార్క్స్
యు రామకృష్ణ.................... 2
2. నడుస్తున్న చరిత్రే మార్క్సిజం
వి శ్రీనివాసరావు .................. 4
3. మతం గురించి మార్క్స్
తమ్మినేని వీరభద్రం ................. 6
4. మార్క్సిజంతో పనిలేదా!?
ప్రభాత్ పట్నాయక్ .................. 8
5. మార్క్సిజం - కార్మికవర్గ అంతర్జాతీయత
జాన్ బెల్లమీ ఫాస్టర్................ 15
6. మార్క్సిజం - వ్యక్తి - సమాజం
జి. సిమిర్‌నోవ్ ..................... 20
7. అశాస్త్రీయ సిద్ధాంతాలతో మార్క్స్ పోరాటం
ఎం శివరామకృష్ణన్ .............. 23
8. పెట్టుబడిదారీ వ్యవస్థ బహుళత్వం
మైఖేల్ హార్డ్, టోని నెగ్రి .......... 26
9. యువతలో మళ్లీ ఆదరణ పొందుతున్న మార్క్సిజం
ఎస్ వెంకట్రావు .................. 31
10. మార్క్సిజం ఒక మహా సైద్ధాంతిక ప్రవాహం
బండారు రవికుమార్ .............. 33



**సంపాదకుడు:**

**ఎస్. వెంకట్రావు**

**సంపాదక వర్గం:**

**పాటూరు రామయ్య**
**బి.వి. రాఘవులు**
**తమ్మినేని వీరభద్రం**
**ఎస్. వీరయ్య**
**తెలకపల్లి రవి**

**భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ తరపున
ప్రచురణ కర్త, ముద్రాపకుడు:**బి.వి.రాఘవులు**
సంపాదకుడు : **ఎస్. వెంకట్రావు**
**ముద్రణ:** ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ ప్రెస్, 14-12-19, కృష్ణనగర్, తాడేపల్లి(మ), గుంటూరు(జి)
**ఫోన్: ఎడిటర్ : 9490099333**
**మేనేజర్ : కె.హరికిషోర్: 9490098977**
email:venkataraosankarapu@gmail.com
email:marxistap@gmail.com
visit cpi(m) site at : cpim.org


# మార్క్సిజం

మే 5తో కారల్ మార్క్స్ ద్విశత జయంతి సంవత్సరం ముగింపు కొచ్చింది. ఈ సందర్భంగా ప్రపంచ వ్యాపితంగా ఏడాది పాటు 'నేటి ఆధునిక సమాజంలో మార్క్సిజం ప్రాసంగికత'పై పెద్ద ఎత్తున చర్చ జరిగింది. కమ్యూనిస్టులూ, మార్క్సిస్టు మేధావులే కాదు అన్ని రకాల మేధో వర్గమూ ఈ చర్చలో పాల్గొన్నది. చివరికి కమ్యూనిస్టు వ్యతిరేకులు కూడా మార్క్సిజం ప్రాసంగికత కోల్పోయిందని చెప్పడం కోసం తమదైన శైలిలో చర్చ నడిపారు. ఏమైనా మార్క్స్ మహనీయుడు జన్మించి 200 సంవత్సరాల తరువాత. ఆయన మరణించి 136 సంవత్సరాల తరువాత కూడా ఆయన సిద్ధాంతంపై చర్చ జరగడమే మార్క్సిజం ప్రాసంగికతను చెప్పక చెబుతోంది.

మార్క్సిజం ప్రాసంగికత కోల్పోయిందని వాదించే వారికి నేటి సామాజిక పరిస్థితులే సరైన సమాధానం చెబుతున్నాయి. ప్రజలందరికీ విద్య, వైద్యం, ఆహారం, అన్ని రకాల సదుపాయాలు కల్పించగలిగేంత వనరులు, పెట్టుబడి, టెక్నాలజీ ఇప్పుడు ఉన్నాయి. అయినా పేదరికం ఎందుకు పెరుగుతోందో, ప్రపంచం ఎందుకు సంక్షోభంలో కూరుకుపోయిందో చెప్పగలిగే శక్తి పెట్టుబడిదారీ సిద్ధాంతవేత్తల దగ్గర లేదు. పెట్టుబడిదారీ వ్యవస్థలో పదేపదే వచ్చే సంక్షోభాలకు కారణం ఏమిటో తెలుసుకోవాలంటే ఎవరైనా మార్క్సిజాన్ని ఆశ్రయించాల్సిందే. ఎందుకంటే పెట్టుబడిదారీ సమాజాన్ని మార్క్స్ విశ్లేషించినంత ప్రతిభావంతంగా మరెవరూ విశ్లేషించలేకపోయారు.

మార్క్సిజాన్ని ఒక పిడివాదంగా కాకుండా ఆచరణకు కరదీపికగా చూసేవాడే నిజమైన మార్క్సిస్టు. "....ఈ ప్రపంచ భవిష్యత్తును ఊహించే మంత్రదండం మార్క్సిస్టుల దగ్గర లేదు. సామాజిక, ఆర్థికాభివృద్ధి ధోరణులు ఇలా ఉండబోతున్నాయని ముందుగానే ఊహించడానికి ఉపయోగపడే విశ్లేషణా పద్ధతులు మార్క్సిస్టుల దగ్గర రడీమేడ్‌గా ఉంటాయని కొందరనుకుంటారు. విమర్శనా రహితంగా ఇటువంటి నిర్ధారణలకు రావడమంటే మార్క్సిజాన్ని మరో మతభావన కింద మార్చడమే అవుతుంది. సామాజిక, ఆర్థిక పురోగమనం ఎలా జరుగుతుందో మార్క్స్ ముందుగానే ఒక మ్యాపు తయారు చేసిపెట్టినట్లూ, ప్రజలు ఎలాగోలా ఆ మార్గాన వెళితే సరిపోతుందన్నట్లూ భావిస్తారు. ఇది పూర్తిగా అవగాహనా రాహిత్యం. మార్క్సిస్టు భవిష్యద్దర్శనం అటువంటి పథకాలపై ఆధారపడి జరగదు. పైగా ముందుగానే సిద్ధం చేసుకున్న పథకం ప్రకారం సమాజం నడక సాగించబోదని మార్క్సిజం చెబుతుంది.." అని ప్రఖ్యాత మార్క్సిస్టు శాస్త్ర వేత్త జెడి బెర్నాల్ చెప్పాడు. కాల గమనంలోని ఏ క్షణంలోనైనా మనకు కనిపించేది అప్పటి వివిధ ఆర్థిక, సామాజిక శక్తుల కలయిక, వాటి మధ్య ఘర్షణ, దాని వల్ల ఏర్పడే కొత్త పరిస్థితులు మాత్రమేనని మార్క్సిజం చెబుతుంది. దీనికి మించి మనం చూడగలిగే క్రమం ఒక్కటే, అదేమంటే ఆ క్రమం అంతం కాదు, అది మరో కొత్త రూపాన్ని – మనం ముందుగా ఊహించలేని రూపాన్ని – తీసుకుంటుంది అనేదే. అందువల్ల మార్క్సిజం అనేది ఒక పద్ధతి. కార్యాచరణకు ఒక కరదీపిక. ఆ విధంగా మాత్రమే దానికి విలువ వస్తుంది మినహా ఒక గుడ్డినమ్మకంగానో, లేదా జోతిష్యంగానో దాన్ని పరిగణించకూడదు.

సమాజాన్ని మార్చే ప్రక్రియ చైతన్యయుతంగా జరగాలి. ఈ సమాజంలో జరిగే మార్పులు కొన్ని నియాలకు అనుగుణంగా జరుగుతాయి. ఆ నియమాలను గుర్తించి మనకు తెలియజెప్పింది మార్క్సిజం. వాటి ఆధారంగా ప్రస్తుత పరిస్థితులను అర్థంచేసుకుని మార్పుకోసం ప్రయత్నించాలి. అదే ప్రతీ మార్క్సిస్టు చేపట్టవలసిన కర్తవ్యం.


**చందా వివరాలు**

విడిపత్రిక: **రూ.10**, సంవత్సర చందా:**రూ.100**, పోస్టు ద్వారా **రూ. 120**

పోస్టు ద్వారా లేదా ఏజెంటు ద్వారా తెప్పించుకోవచ్చు.
లేదా మీ స్థానిక పార్టీ కార్యాలయంలో సంప్రదించండి.
ప్రజాశక్తి బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలలోనూ లభిస్తాయి.

చిరునామా
**మేనేజర్,**
**మార్క్సిస్టు (సైద్ధాంతిక మాసపత్రిక),**
**ఎం.బి. విజ్ఞానకేంద్రం,**
**డోర్ నెం. 27-30-3, ఆకులవారి వీధి,**
**గవర్నర్‌పేట, విజయవాడ-520 002**

**కారల్ మార్క్స్ ద్వి శతజయంతి ప్రత్యేకం**

# నడుస్తున్న చరిత్రే మార్క్సిజం



రచయిత సిపిఐ(ఎం) కేంద్రకమిటీ సభ్యులు

వి. శ్రీనివాసరావు


**2019** సంవత్సరానికి మార్క్స్ జన్మించి రెండు వందల ఏళ్లవుతోంది. 21వ శతాబ్దంలో మార్క్సిజం తిరిగి నూతన వెలుగులు విరజిమ్ముతోంది. 1990ల్లో సోవియట్ పతనంతో కమ్యూనిజానికి కాలం చెల్లిందని, మార్క్సిజం అంతమైందని ఊరూవాడా గంతులేసి ప్రచారం చేసింది కార్పొరేట్ మీడియా. ఒక తరాన్ని కమ్యూనిస్టు సిద్ధాంతానికి దూరం చేసింది. అయితే వీరి సంబరం ఎంతో కాలం నిలవలేదు. 2008 నుంచి ఆరంభమైన పెట్టుబడిదారీ సంక్షోభంతో కమ్యూనిస్టు వ్యతిరేకతకు కాలం చెల్లింది. పెట్టుబడిదారీ వ్యవస్థ, ప్రపంచీకరణ ఆత్మరక్షణలో పడ్డాయి. తనను తాను రక్షించుకోవడానికి అది ప్రజల్ని భక్షించడం ఆరంభించింది. 2000వ సంవత్సరం తర్వాత యవ్వనంలోకి అడుగు పెట్టిన తరాన్ని 'మిలీనియల్స్' అంటున్నారు. వీరికి కళ్ల ముందే కష్టాలు మొదలయ్యాయి. కమ్యూనిస్టు వ్యతిరేకత కన్నా పెట్టుబడిదారీ సంక్షోభం వారిని ఎక్కువగా వెంటాడుతోంది. ఇజాలకు వ్యతిరేకంగా సాగిన కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారంతో ఈ తరం అంతగా ప్రభావితం కాలేదు. విద్యా విధానాలు, సాంస్కృతిక సంబంధాల్లో వచ్చిన మార్పులు ఈ తరాన్ని సమాజానికి దూరంగా ఉంచాయి. ఒంటరితనాన్ని పెంచాయి. వారి మెదళ్లు ఏమీ రాయని బ్లాక్‌బోర్డు లాగా ఉంటాయి. ఎవరేది రాస్తే దాని ప్రభావానికి గురవుతుంటాయి. వారిలోని నిరాశ, నిస్పృహ దారీతెన్నూ తెలియని భావదారిద్ర్యాన్ని ఉపయోగించుకొని మతోన్మాదం పెచ్చరిల్లింది. ఈ సంక్షోభ వలయం నుంచి యువతరాన్ని బయటపడేసే 'మెస్సయ్య' నంటూ మోడీ ముందుకొచ్చాడు. ఈ ఐదేళ్లలో ప్రజలు క్రమంగా వారి నిజ స్వరూపాన్ని, మోసకారి తనాన్ని అర్థం చేసుకుంటున్నారు. యువతలో పెల్లుబుకుతున్న అసంతృప్తిని దారి తప్పించేందుకు మతోన్మాదాన్ని, జాతీయ ఉద్రేకాలను రెచ్చగొడుతున్నారు. అసలు సమస్యలు అజెండా మీదకు రాకుండా చక్కగా పక్కదారి పట్టించి ఉద్రేకాలను రెచ్చగొట్టడాన్నే 'సత్యానంతరవాదం' అంటున్నారు. దానికి ప్రాతినిధ్యం వహించే 'పోస్ట్-ట్రూత్' అనే ఆంగ్ల పదాన్ని 2016వ సంవత్సరానికి ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ అంతర్జాతీయ పదంగా ప్రకటించింది. సంక్షోభం నుంచి ఈ వ్యవస్థను బయట పడేసేందుకు పెట్టుబడిదారీ మేధావులు రకరకాల విన్యాసాలు చేస్తున్నారు. మన దేశంలో పెద్ద నోట్ల రద్దు, జిఎస్‌టి వంటి చర్యలు అలాంటివే. విదేశీ పెట్టుబడులస్తాయని, ఉపాధి పెరుగుతుందని ఊరించిన పాలకులు జనానికి చుక్కలు చూపిస్తున్నారు. నిరుద్యోగానికి తోడు వ్యవసాయ సంక్షోభం, పడిపోయిన పారిశ్రామికోత్పత్తి దేశాన్ని పీడిస్తున్నాయి. ఈ సమయంలోనే మరల జనానికి మార్క్స్ కనిపిస్తున్నాడు. ప్రపంచ వ్యాప్తంగా ఏదో ఒక రూపంలో మార్క్సిజంపై చర్చ సాగుతూనే ఉన్నది. మార్క్సిజం అంతమైందని ప్రకటించిన వారే నేటికీ దానిపై దాడి చేస్తూనే ఉన్నారు. అది చచ్చిపోలేదని, చచ్చిపోదని వారికి తెలుసు. మార్క్సిజాన్ని కమ్యూనిస్టుల కన్నా వారే బాగా అర్థం చేసుకున్నారు. ఈ దోపిడీ వ్యవస్థకు సమాధి కట్టే సిద్ధాంతమే మార్క్సిజమని వారికి తెలుసు. అందుకే దానిపై దాడి చేస్తున్నారు. ఎక్కడ యువతరం వామపక్ష భావజాలం వైపు మొగ్గుతుందోనని ఆందోళనలో ఉన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నుంచి ఢిల్లీ యూనివర్సిటీ వరకు సాగుతున్న పరిణామాలు దాన్నే సూచిస్తున్నాయి. కార్గిల్ అమరవీరుని కుమార్తె, ఢిల్లీ విశ్వవిద్యాలయం విద్యార్థిని అయిన గుర్‌మెహర్ కౌర్‌పై ఆర్‌ఎస్‌ఎస్ పరివారం సాగిస్తున్న దాడి దీనికి నిదర్శనం. వామపక్ష భావజాలంతో కౌర్ దారి తప్పిందని వారు ఆరోపిస్తున్నారు. వామపక్ష సిద్ధాంతం పట్ల వారిలోని భయాన్ని అది తెలియచేస్తున్నది. మార్క్సిజం విదేశీ సిద్ధాంతమని, అది భారతదేశానికి వర్తించదని మతోన్మాదులు ప్రచారం చేస్తుంటారు. ఈ మాట మన దేశంలోనే కాదు.. ఆఖరికి మార్క్స్ పుట్టిన జర్మనీ సహా అన్ని దేశాల్లోనూ ఇదే ప్రచారం సాగింది... సాగుతోంది. జర్మనీలో కమ్యూనిజానికి పోటీగా జాతీయోన్మాదాన్ని రెచ్చగొట్టి నిరుద్యోగ యువతను కూడగట్టి హిట్లర్ ఫాసిస్టు రాజ్యాన్ని నిర్మించాడు. ఆఖరుకు అతనే కమ్యూనిజం చేతిలో ఓడిపోయి ఆత్మహత్య చేసుకున్నాడు. జాతీయ సాంప్రదాయాలకు అసలు సిసలైన ప్రతినిధిగా చెప్పుకునే సంఘ్‌పరివారం స్వదేశీ జపం చేస్తూ విదేశీ సేవలో మునిగిపోయింది. వారి విదేశీ విభాగం విశ్వ హిందూ పరిషత్ ఇటీవల అమెరికాలో 'అమెరికా హిందూ కొయిలేషన్' పేరుతో కొత్త సంస్థను స్థాపించింది. అమెరికాలో కూడా హిందూ పతాకాన్ని ఎగురవేస్తున్నామని గర్వంగా ప్రకటించింది. కాని వారి ప్రణాళికలో పేర్కొన్న విషయం తెలిస్తే వారి దేశభక్తి నిజ స్వరూపం మనకు అర్థమవుతుంది. "అమెరికా, భారత్ స్నేహం అమెరికా ప్రయోజనాలను కాపాడటానికే"నని స్పష్టంగా ప్రకటించింది. గత ఎన్నికల్లో ట్రంప్‌ను బలపరిచారు. ఈ ట్రంప్ రాజ్యంలోనే నేడు భారతీయులు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. ఇంతవరకు విదేశాల్లో ఉన్న ఏ భారతీయ సంస్థా ఇంత బరితెగించి విదేశీ ప్రయోజనాల కోసం సంఘం స్థాపించామని చెప్పే సాహసం చేయలేదు. ఇటువంటి వారు కమ్యూనిస్టుల దేశభక్తిని ప్రశ్నిస్తుంటారు. ఆఖరికి భౌతిక దాడులకు కూడా పాల్పడుతున్నారు. దొంగే దొంగ అని అరచినట్లుగా కేరళలో మార్క్సిస్టు కార్యకర్తలను దారుణంగా హత్య

చేస్తూ సిపియం పై దేశమంతా విషం కక్కుతుంటారు. వారికి మార్క్స్ అన్నా మార్క్సిజమన్నా గిట్టదు. భారత దేశంలో మార్క్స్ స్థానమేమిటో, ఆయనెంతగా ప్రజల గుండెల్లో సజీవంగా ఉన్నారో సంఘ పరివారం చిత్తం చూస్తేనే తెలుస్తుంది.

మార్క్స్ 1818 మే 5వ తేదీన జర్మనీలోని ట్రయర్ పట్టణంలో జన్మించారు. ఉన్నత మధ్య తరగతి కుటుంబం వారిది. కానీ తన చదువును, మేధస్సును ప్రపంచ మానవాళి విముక్తి కోసం ఉపయోగించాలనుకున్నాడు. పాలకుల ఆగ్రహానికి గురయ్యాడు. భార్య జెన్నీవాన్ వెస్ట్‌ఫాలెన్ సహా దేశ బహిష్కరణకు గురయ్యాడు. బెల్జియం, ఫ్రాన్స్ తదితర దేశాలు తిరిగి అక్కడ నిలువ నీడ కోల్పోయి ఆఖరుకు జీవిత చరమాంకం వరకు లండన్‌లో స్థిరపడ్డారు. నాటి నిరంకుశ దోపిడీ పాలకులపై దండయాత్ర చేసి పేదరికాన్ని కోరి తెచ్చుకున్నాడు మార్క్స్. పిల్లలకు పోషకాహారం లేక తాను అమితంగా ప్రేమించే కొడుకును కోల్పోయాడు. చనిపోయిన కొడుక్కి అంత్యక్రియల నిర్వహణకు కూడా డబ్బు లేక ఇంట్లో సామాను అమ్మేశాడు. ధనిక కుటుంబంలో జన్మించిన జెన్నీ అన్నీ తానై మార్క్స్ వెన్నంటి నిలిచింది. స్నేహితుడు, సహచర సిద్ధాంతవేత్త ఎంగెల్స్ లేకపోయి ఉంటే మార్క్స్ అంత కాలం కూడా బతికి ఉండేవాడు కాదేమో. ప్రపంచాన్ని కుదిపేసిన క్యాపిటల్ గ్రంథాన్ని పూర్తి చేసి ఉండేవారు కాదు. ఎంగెల్స్ తన ఆదాయంతో మార్క్స్ కుటుంబానికి అండగా నిలబడ్డాడు. వారిద్దరి స్నేహం చిరస్మరణీయం. వారి మధ్యనున్న అరమరికలు లేని సైద్ధాంతిక ఐక్యతే దానికి పునాది.

"పిల్లలకు పోషకాహారం లేక తాను అమితంగా ప్రేమించే కొడుకును కోల్పోయాడు. చనిపోయిన కొడుక్కి అంత్యక్రియల నిర్వహణకు కూడా డబ్బు లేక ఇంట్లో సామాను అమ్మేశాడు. ధనిక కుటుంబంలో జన్మించిన జెన్నీ అన్నీ తానై మార్క్స్ వెన్నంటి నిలిచింది. స్నేహితుడు, సహచర సిద్ధాంతవేత్త ఎంగెల్స్ లేకపోయి ఉంటే మార్క్స్ అంత కాలం కూడా బతికి ఉండేవాడు కాదేమో. ప్రపంచాన్ని కుదిపేసిన క్యాపిటల్ గ్రంథాన్ని పూర్తి చేసి ఉండేవారు కాదు."

మార్క్స్ తన 64వ యేట 1883 మార్చి 14న చనిపోయారు. అప్పటివరకు ఆయనకు ఏ దేశ పౌరసత్వమూ లేదు. ఆయన అంత్యక్రియలకు ఎంగెల్స్ సహా పదకొండు మంది మాత్రమే హాజరయ్యారు. లండన్‌లోని శ్మశాన వాటికలో మార్క్స్‌కు నివాళులర్పిస్తూ ఎంగెల్స్ అన్న మాటలు వారి దూరదృష్టికి చిహ్నాంగా నిలుస్తాయి. "ఆయన పేరు, చేసిన కృషి యుగ యుగాలు నిలుస్తుంది" అన్నాడు. చనిపోయేనాటికి ఏ దేశ పౌరసత్వమూ లేని మార్క్స్ తనకు తాను ప్రపంచ పౌరుడినని చెప్పుకున్నాడు. బ్రిటీషు మ్యూజియం గ్రంథాలయంలో కూర్చొని నిరంతరం అధ్యయనం చేశాడు. భారతదేశాన్ని గురించి కూడా నాటికి అందుబాటులో ఉన్న సమాచారాన్ని క్షుణ్ణంగా చదివాడు. తన వ్యాసాలు, గ్రంథాలలో ప్రస్తావించాడు. భారతదేశంపై ఆయన వ్యాసాలు, వ్యాఖ్యానాలు తప్పకుండా అధ్యయనం చేయాలి. భారతదేశం బ్రిటిష్ శృంఖలాలు తెంచుకొని విముక్తి సాధిస్తుందని ఆయన ఘంటాపథంగా చెప్పాడు. భవిష్యత్తు పట్ల ఆయనకున్న విశ్వాసం అలాంటిది. తాను జీవించిన కాలంలో సోషలిజాన్ని చూడలేక పోయారు. 20వ శతాబ్దపు తొలి సంధ్యలో సోవియట్ యూనియన్ అవతరించింది. ఆపై వరుసగా చైనా, వియత్నాం, క్యూబా... ఇలా అనేక దేశాల్లో సోషలిజం ఆవిర్భవించింది.



ప్రథమ భారత స్వాతంత్ర్య పోరాటం

సోషలిజం గురించి మార్క్స్ ముందున్న వాళ్లు కూడా కలలు కన్నారు. పెట్టుబడిదారీ దోపిడీ గురించి కూడా చాలామంది ప్రస్తావించారు. కానీ మార్క్స్ ప్రత్యేకత పెట్టుబడిదారీ అంతర్గత సంబంధాలను విశ్లేషించి దాని మరణ రహస్యాన్ని ఛేదించడంలోనే ఉంది. అదే వర్గపోరాట సిద్ధాంతం. అందుకే పెట్టుబడిదారులకు మార్క్స్ అంటే ద్వేషం. వారి ద్వేషమే మార్క్స్‌ను సజీవంగా నేటికీ నిలబెట్టింది. కోటానుకోట్ల శ్రామికులు మార్క్స్‌ను పూజనీయుడిగా, విముక్తి ప్రదాతగా భావిస్తున్నారు. శ్రామికుల ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, రాజకీయ దోపిడీ వర్గ పోరాటాలతోనే అంతమవుతుందని ఆయన చెప్పాడు. మార్క్సిజం వర్గ పోరాట సిద్ధాంతం మాత్రమే కాదు. అది ఒక అధ్యయన పద్ధతి కూడా. దాన్నే గతితార్కిక పద్ధతి అంటారు. "వాస్తవాల నుంచి సత్యాన్ని గ్రహించడం" దాని సారం. 'మార్క్సిజం పిడివాదం కాదు, ఆచరణకు మార్గదర్శి' అని లెనిన్ అన్నాడు. నిర్దిష్ట పరిస్థితిని నిర్దిష్టంగా విశ్లేషించడమే మార్క్సిజం యొక్క సజీవ సిద్ధాంతమని కూడా లెనిన్ పేర్కొన్నాడు. దాన్ని ఆయన రష్యాలో అమలుచేసి చూపించాడు. వివిధ రకాల జాతులున్న రష్యాలో మార్క్సిజం వర్తించదన్న ప్రచారాన్ని ఆయన పటాపంచలు చేశాడు. అలాగే మావో బాగా వెనుకబడిన చైనాలో నిర్దిష్టంగా అమలు చేశాడు. అక్కడా ఇదే ప్రచారం. ఇప్పటికీ అక్కడ కమ్యూనిస్టు పార్టీ బలంగా ఉంది. అక్కడ ప్రజలు కన్ఫ్యూసియస్ సిద్ధాంతం, బౌద్ధ మతాల ప్రభావం నుంచి బయటపడి చైనాను విముక్తి చేశారు. లాటిన్ అమెరికాది మరో అనుభవం. ఇలా వివిధ దేశాల్లో అనేక రకాల అనుభవాలు. కానీ అన్నింటి సారం ఒక్కటే. మార్క్సిజం ప్రపంచ సిద్ధాంతం. ఆయా దేశాల నిర్దిష్ట పరిస్థితులకు దాన్ని వర్తింపజేసే విధానాన్ని బట్టి దాని విజయం ఆధారపడి ఉంటుంది. భవిష్యత్తులో భారత దేశమూ అదే బాటలో నడుస్తుంది. అదే నడుస్తున్న చరిత్ర సారం.

**కారల్ మార్క్స్ ద్వి శతజయంతి ప్రత్యేకం**

# మతం గురించి మార్క్స్ చెప్పింది సరిగా అర్థం చేసుకుంటున్నామా?



రచయిత సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు

**తమ్మినేని వీరభద్రం**

**సోషలిస్టు మార్పుకోసం విప్లవం సాధించడానికి బదులు మధ్యలో ఈ సామాజిక సంస్కరణలకోసం పోరాటం దేనికీ అనే వాదన చేసేవాళ్ళూ ఉన్నారు. ఇదీ పొరబాటు ధోరణే. అయితే ఈ పంథాలో మాత్రమే పనిచేస్తే పెట్టు బడిదారీ విధానం తీవ్ర సంక్షోభానికి లోనయినప్పుడు కూడా ప్రజారాశులను పోరాటాలకు, సోషలిస్టు లక్ష్యాలకు అనుగుణంగా కదలించలేని దుస్థితి ఎదురవుతుంది. లెనినిస్టు తరహా విప్లవకర పరిస్థితులు నెలకొన్నా చేష్టలుడిగి చూస్తూ ఉండడం తప్ప, కార్యరంగంలోకి దిగే పరిస్థితి ఉండదు. దక్షిణ అమెరికా దేశాలలో గతంలో జరిగింది ఇదే.**

❈ ❈ ❈

"మతపీడన అంతా నిజ జీవితంలోని పీడనే. అదేసమయంలో నిజ జీవితంలోని పీడనకు అది నిరసన. మతం అనేది అణచివేయబడే జీవి యొక్క నిట్టూర్పు. అది హృదయం లేని ప్రపంచంలో హృదయం లాంటిది. స్ఫూర్తి లేని పరిస్థితులలో స్ఫూర్తి నిచ్చేది. కాబట్టే అది ప్రజలపాలిట మత్తుమందు" – కార్ల్ మార్క్స్

హెగెల్ రచన 'ఫిలాసఫీ ఆఫ్ రైట్'ను విమర్శిస్తూ (విశ్లేషిస్తూ) మార్క్స్ 1844లో ఒక రచన చేసారు. దానికి ముందుమాట రాస్తూ ఆయన మతం గురించి పైవిధంగా చెప్పారు.

కానీ దురదృష్టవశాత్తూ పై మొత్తం పేరాలోంచి మిగతా అంతా వదిలేసి, 'మతం ప్రజల పాలిట మత్తుమందు' అని మాత్రమే ప్రచారంలోకి రావటం వల్ల, దాని అర్థమే పూర్తిగా మారిపోతోంది. మత్తుమందు అంటే అది ప్రజల పాలిటి చెడువిషయంగా, ప్రజలకు హానిచేసే విషయంగా చెప్పటం జరుగుతోంది. ఎందువల్ల నంటే సారాయి, మత్తుమందు ఇలాంటివన్నీ ప్రజల శత్రువులుగా మనకు తెలుసు. నిజమే, ఆరోగ్యానికి అవి శత్రువులే. సందేహంలేదు. అయితే మత్తుమందుకొక గుణముంది. తాత్కా లికంగా నైనా వాస్తవాలను మరిచిపోయేట్లు చేస్తుంది. మనిషిని భ్రమలోకి తీసుకు వెళతుంది. కృత్రిమ ఆనందాన్ని సృష్టిస్తుంది. భయాలను దూరం చేస్తుంది. బాధలను మరిపిస్తుంది. వాస్తవంలో మనిషికి అందుబాటులో లేని సుఖాలను అతనికి ఊహల్లో కల్పిస్తుంది. సరిగ్గా మతం కూడా మనిషికి అదే విధంగా ఉపకరిస్తుంది. ఈ అర్థంలో మతం ప్రజలపాలిట మత్తుమందే.

దోపిడీ సమాజం క్రూరమైనది. ఒక వైపు సకల భోగాలతో కొందరు కులుకుతుంటే, అత్యధికులు అంతులేని దారిద్రంతో కుమిలి పోతుంటారు. ఆకలి, అనారోగ్యాలూ, ఆర్తనాదాలూ సర్వసామాన్యం. ఈ కుళ్లు సమాజంలో తానెలా జీవించాలో, ఎందుకు జీవించాలో మనిషికి అర్థంకాదు. నిరుత్సాహపడతాడు. నిర్లిప్తతకు లోనౌతాడు. నిస్సహాయుడౌతాడు. ఓదార్చేవాడుండడు. నీ బ్రతుకుకు అర్థముంది. నీవు సాధించాల్సింది చాలాఉంది అని స్ఫూర్తి నిచ్చే తోటివాడూ ఉండడు. సమాజమూ ఆ స్ఫూర్తినివ్వదు. ఎవరు, ఎవరికీ పట్టరు. ఎవడెలాపోయినా పట్టించుకునే నాధుడుండడు. దీనంతటికీ కారణాలేమిటో కూడా తెలియక నిస్సహాయస్థితిలో, అన్నివిదాలా అణచివేతకు గురయ్యే మనిషియొక్క 'నిట్టూర్పే మతం'. హృదయంలేని ప్రపంచంలో మనిషికి మతం 'ఓదార్పు'నిచ్చి ఆ లోటు తీరుస్తుంది. భవిష్యత్తుపై ఆశలేకుండా నిర్లిప్తతకు గురయ్యే మనిషికి బతుకుపై 'ఆశ' మిగిల్చేది మతం. అయితే మత రీత్యాకూడా పీడన, ఈతిబాధలు ఉంటాయి. అవి వాస్తవంలో ఉన్నవాటి ప్రతిబింబాలేతప్ప వేరుగాదు. ఈ అర్థంలో మతం గురించి మార్క్స్ చెప్పాడు. అంటే మతం యొక్క మానవీయకోణం గురించి చెప్పారు. మనిషికి అది పరోక్షంగా చేసే మేలు గురించి ఆ విధంగా ఆయన వ్యాఖ్యానించారు తప్ప వ్యతిరేకకోణం నుండి కాదనే విషయం మనం గ్రహించాలి.

ఇక్కడోసమస్య ముందుకొస్తుంది. పీడితులకుండే మత నమ్మకాల వల్ల, పీడించేవాళ్లు ఇంకా సులభంగా దోపిడీ సాగించటానికి అవకాశాలు ఏర్పడుతున్నాయి గదా? అవును. మతాన్ని పాలకవర్గాలు, దోపిడీ వర్గాలు తమ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటాయి. మతం ఆ రకంగా వారికి ఉపయోగపడుతుంది. ఇది మతానికున్న మరో కోణం. అందుకే లెనిన్ ఇలా అంటాడు.... "అన్నిరకాలుగా అణచివేత లకూ, వెలికీ గురౌతున్న ప్రజలను మతం అనేది అధ్యాత్మికంగా అణచివేస్తుంది. ప్రకృతిశక్తులకు భయపడి దేవుడికి దాసోహమయినట్లుగానే, సమాజంలోని అణచివేతకు, దోపిడీకి తట్టుకోలేక పరలోకానికి (చనిపోయిన తర్వాత దొరికే సుఖాలకు) దాసోహమవుతాడు. అతనికి ఈ లోకంలో ఎదురయ్యే బాధలన్నింటినీ భరించా లనీ, ఓర్చుకోవాలనీ మతం నేర్పుతుంది. పరలో కంలో దొరికే ఆనందం పరిష్కారంగా ఓదారు స్తుంది. ఇతరుల శ్రమపై ఆధారపడి బతికే దోపిడీగాళ్లందరినీ మతం ధర్మకర్తలుగా చూపుతుంది. వారికి చాలా చౌకగా స్వర్గానికి టికెట్ల నిస్తుంది. (లెనిన్– సోషలిజం, మతం 1905)

కానీ ఇక్కడ మనం అర్థం చేసుకోవాల్సింది మతం అనేది మానవుడికి బయటఉన్న ఒక స్వతంత్ర శక్తి కాదు. మానవు నిలోనే ఉ

న్న చైతన్యం. అది సమాజాన్ని నడిపే చోదకశక్తి కాదు. అంటే మతాన్ని బట్టి సమాజం నడవదు. ఏ సమాజానికయినా చోదకశక్తి ఉత్పత్తి విధానమే. దోపిడీ ఉత్పత్తి విధానం అవకాశం ఉన్న చోటల్లా తన దోపిడీకి (కత్తికి తేనె పూసినట్లు) మతంరంగు వేస్తుంది. అందు వల్ల మన గొంతు నరికేది కత్తే (దోపిడీయే)గాని, తేనె (మతం) కాదు. మతం అనేది ఒక భావన, చైతన్యం మాత్రమే. ఈ మత చైతన్యం సమా జంలోని పరిస్థితులనుండే వచ్చింది.

**❝ సమాజంలో దోపిడీ, పీడన కొన సాగుతున్నాయి. వాటిని నిరాటంకంగా సాగిం చటం దోపిడీ వర్గాల లక్ష్యం. దానికి ఏమార్గం ఉప యోగంగా కనపడితే దానిని ఉపయోగించుకుంటారు. మతం ప్రజలపై పెద్దప్రభావం వేయ గల అవకాశం కనపడింది కాబట్టి ఆవర్గాలు దానిని ఉపయోగించు కున్నాయి. చదువుకు ఆ లక్షణం లేదుగాబట్టి దానిని ఉపయోగించుకోలేదు. (చదువును పాలక వర్గాలు ఉపయోగించుకున్న తీరు వేరే ఉంది) అందువల్ల మతం వల్ల దోపిడీ రాలేదు. ❞**

"మానవుల చైతన్యం వారి ఉనికిని నిర్ణ యించదు. దానికి భిన్నంగా మానవుల సామాజిక ఉనికే వారి చైతన్యాన్ని నిర్ణయిస్తుంది"

– కార్ల్‌మార్క్స్

సమాజంలో దోపిడీ, పీడన కొన సాగు తున్నాయి. వాటిని నిరాటంకంగా సాగిం చటం దోపిడీ వర్గాల లక్ష్యం. దానికి ఏమార్గం ఉప యోగంగా కనపడితే దానిని ఉపయోగించు కుంటారు. మతం ప్రజలపై పెద్దప్రభావం వేయ గల అవకాశం కనపడింది కాబట్టి ఆవర్గాలు దానిని ఉపయోగించు కున్నాయి. చదువుకు ఆ లక్షణం లేదుగాబట్టి దానిని ఉపయోగించు కోలేదు. (చదువును పాలకవర్గాలు ఉపయో గించుకున్న తీరు వేరే ఉంది) అందువల్ల మతం వల్ల దోపిడీ రాలేదు. దోపిడీ ఉండటంవల్లే, దానిని కాపాడుకునే భౌతిక అవసరంలోంచే, మతంలోకి ఆ అంశాలు (దోపిడీని కాపాడే పాలకవర్గ భావాలు) జొప్పించబడ్డాయి. భౌతిక పరిస్థితిలోంచే భావాలు ఉద్భవించాయి తప్ప, భావాలు భౌతిక పరిస్థితిని సృష్టించలేదు.

అందువల్ల మతాన్ని తొలగించాలంటే, మతాన్ని సృష్టించిన పరిస్థితులను తొలగించాలి. సమాజంలోని దోపిడీని వ్యతిరేకించి పోరాడ కుండా, దాని ప్రతిబింబమైన, మతంపై పోరా టం సరికాదు. మన ముఖం మురికిగా ఉంటే అద్దాన్ని సరిజేయ బూనుకోవటం అవివేకం. (అద్దంలోని లోపాలు కూడా మన మురికిని మరికాస్త ఎక్కువో,తక్కువోగా చూపించవచ్చు). మన ముఖం కడుక్కోవటమే దానికి సరైన పరిష్కారం. అందుకే మార్క్సిజం మతంపై సూటిగా దాడిచేయదు. చేస్తే ఉపయోగం కంటే వ్యతిరేక ఫలితాలే ఎక్కువగా వస్తాయి. అలా దాడిచేసిన 'డూరింగ్'ను విమర్శిస్తూ ఎంగెల్స్ ఇలా అంటాడు.. "ఈ డూరింగ్ మతం తనంతట తాను చనిపోయే వరకు వేచి ఉండడు. ఆయన మతం పై సూటిగా దాడిచేయటం ద్వారా దానికి అమరత్వం కల్పించదలిచాడు. తద్వారా దానికింక ఎక్కువకాలం జీవితాన్ని ఇవ్వదలిచాడు"

(– ఫ్రెడరిక్ ఎంగెల్స్, యాంటీ డూరింగ్)

మతాన్ని రద్దు చేయాలంటే ఏం చేయాలో మార్క్స తన మాటల్లో ఇంకా సుభోదకంగా ఇలా చెప్పారు.... "భ్రమాత్మక ఆనందంగా ఉన్న మతం రద్దుచేయబడాలంటే, నిజమైన ఆనందం సాధించబడాలి. పరిస్థితులపై భ్రమలు తొలగాలంటే, భ్రమలు తొలగే పరిస్థితులు రావాలి. మతంపై విమర్శ అంటే అర్థం దీనావస్థలో ఉన్న మానవుని చుట్టూ ఆవరించి ఉన్న ఒక ఆశాకిరణంపై విమర్శ మాత్రమే"

– కారల్ మార్క్స

అందువల్ల దేవుడు, మతం, ప్రార్థనలు, నమ్మకాలు వగైరా అంశాలను సూటిగా, కఠినంగా విమర్శించటం చాలా గొప్ప మార్క్సిస్టు లక్షణమనుకోవటం ఎంత పొరపాటో మనం అర్థం చేసుకోవాలి. అవి ఏర్పడటానికి దారితీసిన పరిస్థితులపై పోరాడాలి. ఇప్పటికీ మతభావనలు బలంగా కొనసాగటానికి భౌతిక పునాది ఏమిటో మనం అర్థం చేసుకోవాలి.

ఆదిమసమాజ కాలంలో ప్రకృతి శక్తుల చర్యలు, ఘటనలు నాటి మానవునికి అర్థం కాలేదు. అర్థం కాని ప్రతివిషయాన్నీ 'అతీత శక్తి'కి ఆపాదించాడు. దేవుడికి, మతానికి మూలం అక్కడ ఏర్పడింది. మరి ఈ రోజున అర్థం కాని విషయాలు లేవా? తప్పకుండా ఉన్నాయి. ఆనాటితో పోలిస్తే, చాలా ప్రకృతి విషయాలు మానవులకు అర్థమయ్యాయి. (ప్రకృతిలో ఇంకా అర్థం కానిది చాలాఉంది). అయితే సామాజిక విషయాలు ఆనాటికంటే ఎంతో సంక్లిష్టంగా మారాయి. ప్రకృతి కంటే కూడా ఈనాడు మానవులను సామాజిక విషయాలే శాసిస్తున్నాయి. వారి జీవితాలను అదుపు చేస్తున్నాయి.

తమను అదుపు చేస్తున్న ఆ 'శక్తులేమిటో', ఏ 'పరిస్థితి' కి ఏది కారణమో అత్యధిక ప్రజా


**'మార్క్సిస్టు'కు మీ సందేహాలు రాయండి!**

'మార్క్సిస్టు' సైద్ధాంతిక మాసపత్రికలో సిపిఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు ప్రతినెలా పాఠకుల సందేహాలకు సమాధానాలిస్తున్న సంగతి మీకు తెలుసు. ప్రస్తుత అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర రాజకీయ పరిణామాలపై మీ సందేహాలను నివృత్తి చేసుకు నేందుకు ప్రశ్నలను రాసి పంపండి! ప్రతినెలా 20వ తేదీలోపు మీ ప్రశ్నలు మాకు చేరితే తదుపరి సంచికలో రాఘవులు సమాధానాలు లభిస్తాయి. మీ ప్రశ్నలు అందాల్సిన చిరునామా!

**ఎడిటర్, మార్క్సిస్టు (సైద్ధాంతిక మాసపత్రిక), ఎం.బి. విజ్ఞానకేంద్రం,**

**డోర్ నెం. 27-30-3, ఆకులవారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ-520 002**

**“ఫిజిక్సులో మహాపండితుడైన ఒక సైంటిస్టుకు సమాజంలో నిరుద్యోగానికి మూలకారణ మేమిటో తెలియాలనే రూలేం లేదు. ఈ విషయాలు అర్థం కావాలంటే, ఈ విషయాలు అర్థమయ్యే సైన్సులో పండితుడై ఉండాలి. అంటే సామాజిక శాస్త్రాలు తెలిసి ఉండాలి. తత్వశాస్త్రం తెలిసి ఉండాలి. ఇవి తెలియక, లేక సంపూర్ణంగా తెలియక మాత్రమే 'విద్యా వంతులు' కూడా తిరుపతి గుండ్లతో దర్శనమిస్తుంటారు.”**



దళితులపై దాడులు చేస్తున్న ఆర్ఎస్ఎస్ మతోన్మాదులు

సామాన్యానికి అంతుబట్టకుండా ఉంది. ఎప్పుడు పని దొరుకుందో, ఎప్పుడు దొరకదో, ఎందుకు దొరకదో, కారణమేమిటో పని వారికి తెలియదు. ధరలు ఎప్పుడు పెరుగుతాయో, ఎందుకు పెరుగుతాయో వినియోగదారులకు తెలియదు. ఉన్నట్లుండి ఉద్యోగాలు ఊడిపోవటానికి కారణ మేమిటో తాజా నిరుద్యోగికి తెలియదు. కొందరు అమాంతంగా ఆస్థిపరులు ఎలా అవుతారో, ఆ అదృష్టం తమనెందుకు వరించదో కలల జీవుల తలంపుకురాదు. అంతగా ప్రేమించిన యువ కుడు, ఒక్కసారిగా కిరోసిన్‌తో తగలేసే కఠినాత్ము డెలా అవుతాడో ఒక కన్యామణికి అసలే అర్థం కాదు. షేర్‌మార్కెట్ ఎప్పుడు కుప్పకూలుతుందో, ఆస్తులెంతగా తిరగబడ తాయో ఎవరికీ అర్థం కాదు. పెట్టుబడిదారీ వ్యవస్థ సృష్టించే భీభత్సం అంతాఇంతా కాదు. బండ్లు ఓడలవుతాయి. ఓడలు బండ్లవుతాయి. అన్నీ లాటరీ బతు కులుగా మారతాయి. ఈ పరిస్థితులకు కారణాలేమిటో అత్యధికులకు అంతుబట్టవు. వీటన్నింటినీ 'అదృష్టం' అనో, అతీతశక్తులు, దేవుడు అనో అనుకోవటం మినహా ఎక్కువ మందికి మార్గాంతరం కనిపించదు. ఈ పరిస్థితులను అర్థం చేసుకో వటానికి, చదువుకు కూడా సంబంధంలేదు. లెక్కల్లో మహాపండితుడయ్యేవాడికి, షేర్ మార్కెట్ ఒడిదుడుకులు తెలుసుకునే అవకాశం ఉందా? ఫిజిక్సులో మహాపండితుడైన ఒక సైంటిస్టుకు సమాజంలో నిరుద్యోగానికి మూలకారణ మేమిటో తెలియాలనే రూలేం లేదు. ఈ విష యాలు అర్థం కావాలంటే, ఈ విషయాలు అర్థమయ్యే సైన్సులో పండితుడై ఉండాలి. అంటే సామాజిక శాస్త్రాలు తెలిసి ఉండాలి. తత్వ శాస్త్రం తెలిసి ఉండాలి. ఇవి తెలియక, లేక సంపూర్ణంగా తెలియక మాత్రమే 'విద్యా వంతు లు' కూడా తిరుపతి గుండ్లతో దర్శనమిస్తుంటారు.

కాబట్టి ఈనాడు పెట్టుబడిదారీ మాయను, అర్థం చేసుకోలేకపోవటమే నేటి మతానికి పునాదిగా ఉంది. ఈ దోపిడీ సమాజ పొరలు వలిచి దాని బండారం బయటపెట్టటం, మానవు లెదుర్కొంటున్న సకల సమస్యల పరిష్కార సాధనకోసం, నిరంతర వర్గపోరా టాలు నిర్వహించటం చేయాలి. అంతిమంగా వర్గరహిత సమాజాన్ని నిర్మించాలి. సకల సౌఖ్యాలను మానవ జాతికి అందుబాటులోకి తేవాలి. అప్పుడు మాత్రమే మానవజాతికి మతం యొక్క అవసరం ఉండదు (దోపిడీకి సాధనంగా వాడుకునే అవసరం పాలక వర్గాలకుగానీ, భ్రమలో ఆనందం పొందాల్సిన అవసరం ప్రజలకుగానీ ఉండదు). అపుడు దానంతటదే అంతర్థాన మవుతుంది.

మతం వేరు. మతోన్మాదం వేరు. మతోన్మాదం మతం నుండి పుట్టింది కాదు. ఎందుకంటే ఉన్మాదమతం అనేదేదీ లేదు. మతోన్మాదం నేటి కుళ్లురాజకీయాలనుండి పుట్టింది. మత నమ్మకాలను తమ వర్గపాలనకు సాధనంగా వాడుకున్న పాలకులే, వివిధ మతాల మధ్య ఉన్మాదాన్ని, రక్తపాతాన్ని సృష్టించి తమ దోపిడీని సుస్థిరం చేసుకో జూస్తున్నారు.

పాలకవర్గాలు మతాన్ని ఎందు కోసమైతే వాడుకుంటున్నాయో, అందుకోసమే మతోన్మాదాన్ని సృష్టిస్తున్నాయి. దోపిడీకి కారణం తనఖర్మ అని అనుకునేట్లుగా మతం చేస్తే, దానిపై తిరగబడే 'ఐక్యత' లేకుండా చేస్తుంది మతోన్మాదం. సర్వమతాలవారూ, అన్నికులాల వారూ దోపిడీకి గురవుతున్నారు. వారిలో ఐక్యత లేకుండా చేస్తుంది మతోన్మాదం. అలా ఐక్యత లేకుండా చేయటమే పాలకవర్గాలకు అవసరం. బ్రిటిష్‌పాలకులు చేసింది అదే. నేటి పాలకులు చేస్తున్నది అదే.

ఈనాడు దేశంలో ఉదారవాద ఆర్థిక విధానాల ఫలితంగా ధరలు పెరుగుతున్నాయి. ఉపాధి తగ్గుతోంది. అమెరికన్ ఆర్థిక సంక్షోభం అన్ని దేశాలలో తీవ్రప్రభావం చూపుతోంది. మనదేశంపైకూడా దాని ప్రభావం ఇపుడిపుడే ఎక్కువవుతోంది. వేలమంది ఉద్యోగాలు కోల్పో తున్నారు. కానీ ఈ సంక్షోభ భారాలను కూడా పాలకవర్గాలు ప్రజలపైనే నెట్టజూస్తు న్నాయి. అయినా ప్రజలకదేమీ పట్టకుండా పథకాలు పన్నుతున్నాయి. ముంబై దాడులతో సహా, ఇటీవల దేశంలోని మహానగరాల్లోనూ, అనేక ప్రాంతాల్లోనూ సంభవించిన బాంబు పేలుళ్లు, టెర్రరిస్టుదాడులు, మతోన్మాద చర్యలు ప్రజల దృష్టిని మళ్లిస్తున్నాయి. అనైక్యతను సృష్టిస్తున్నాయి. కొందరు కొన్ని మతాలపైన, కొన్ని సెక్షన్ల ప్రజలపైన ద్వేషాన్ని రగిలించటంకోసం ఈ ఘటనలు వాడుకో జూస్తున్నారు.

మతం నుండి విడదీసి మతోన్మాదం, టెర్రరిజాలకు వ్యతిరేకంగా పోరాడాలి. వాటికి ప్రాతిపదికగా ఉన్న దోపిడీని, సామ్రాజ్యవాదాన్ని ప్రజల ముందు ఎండగట్టాలి. ఈనాడు లౌకిక శక్తుల, దేశభక్తుల తక్షణ కర్తవ్యం అదే. ❄

**కారల్ మార్క్స్ ద్వి శతజయంతి ప్రత్యేకం**

# మార్క్సిజంతో పనిలేదా!?

**ప్రభాత్ పట్నాయక్**



రచయిత ప్రముఖ మార్క్సిస్టు ఆర్థికవేత్త

**సోవియట్ యూనియన్ అదృశ్యమైంది. పెట్టుబడిదారీ విధానపు ఆధిపత్యానికి కమ్యూనిజం విసిరిన సవాలు బలహీనపడింది. ఆ స్థానంలో ఇస్లామిక్ ఉద్యమాల రూపంలో నూతన సవాలు ముందుకొచ్చింది. కమ్యూనిజాన్నీ, దానికి ప్రాతిపదిక అయిన మార్క్సిజం అనే శాస్త్రీయ సిద్ధాంతాన్నీ దాటి చరిత్ర ముందుకు నడిచినట్లనిపిస్తోంది. మరింక మార్క్సిజాన్ని పట్టించుకోవాల్సిన అవసరం ఏముంది?**

'మార్క్సిస్టు సిద్ధాంతం సర్వ శక్తివంతమైనది. ఎందుకంటే అది సత్యం కాబట్టి" అని లెనిన్ చెప్పాడు. ఒక సిద్ధాంతపు పటుత్వం దానికి రాజ్యాధికారపు మద్దతు ఉందా లేదా అనే దాని పై ఆధారపడి ఉండదని వివరించే సందర్భంలో చెప్పిన మాట ఇది. మార్క్సిజం అంటే ఏమిటి? సత్యం అంటే ఏమిటి? మార్క్సిజం సత్యమని ఎలా తేలింది? ఈ ప్రశ్నల్లోకి నేనిప్పుడు వెళ్లడం లేదు. మార్క్సిజం మనకందించిన దృశ్యంలోని ఒక ప్రత్యేక భాగాన్ని మాత్రం స్పర్శించి అందులోని సత్యాన్ని చర్చిస్తాను. ఆ భాగం చాలా ముఖ్యమైనది. 'పెట్టుబడిదారీ విధానం అందులోని పాత్ర ధారుల ఇష్టాయిష్టాలతో నిమిత్తం లేకుండా నడిచే స్వయంచాలక వ్యవస్థ' అన్న భావన అది.

ఈ భావనకు సంబంధించి కొంత వివరణ అవసరం. స్వయంచాలక స్వభావం అంటే వ్యవస్థ నడకలో ఎటువంటి ఉద్దేశ్యపూర్వక జోక్యమూ లేకపోవడమని అర్థం చేసుకోకూడదు. పెట్టుబడిదారీ వ్యవస్థ నిర్వహణలో రాజ్యం ప్రధాన పాత్ర నిర్వహించే విషయం మనకు తెలుసు. ఇది కొత్త విషయమేమీ కాదు. పెట్టుబడిదారీ విధానం పుట్టినప్పటి నుంచీ వున్నదే. రెండో ప్రపంచ యుద్ధానంతర పరిస్థితులలో 'గిరాకీ నిర్వహణ' (డిమాండ్ మేనేజ్‌మెంట్) దిశలో నడిచేలా రాజ్యం జోక్యం చేసుకుంది. అంతకుముందు అలా జరగలేదు. రాజ్యం విభిన్న రూపాల్లో కలగజేసుకోవడం ద్వారా వ్యవస్థను నిలబెడుతూ వచ్చింది. కాబట్టి వ్యవస్థ స్వయం చాలకత్వం అంటే రాజ్యం యొక్క జోక్యం లేక పోవడం కాదు. పైగా రాజ్యపు చొరవ ద్వారా వ్యవస్థ తన స్వయం చాలక స్వభావాన్ని వ్యక్తీకరిస్తుంది. వ్యవస్థ నడకలో అంతర్భాగంగా వున్న ధోరణులను రాజ్యం కొన్ని సందర్భాలలో ప్రోత్సహించి వెన్నుచరుస్తూ వుంటుంది. మరికొన్ని సందర్భాలలో వాటి వేగాన్ని కొంత వరకు అదుపు చేస్తూ వుంటుంది. అది తాత్కాలికమే. ఎట్టి పరిస్థితులల్లోనూ వాటిని అడ్డుకోవడమూ, వెనక్కి మళ్లించడమూ మాత్రం చేయదు. మరో రకంగా చెప్పాలంటే... అసలు పెట్టుబడిదారీ విధానమే రాజ్యపు జోక్యం ఎంత వుండాలి, ఎలా వుండాలి అనేది నిర్ణయిస్తుందని గమనించవచ్చు. వ్యవస్థను దాని ఆర్థిక తర్కం నడిపిస్తూ వుంటుంది. దాని నడక ఇలా వుంటుందని ఇదమిద్ధంగా ఊహించి చెప్పలేం. పెట్టుబడిదారీ వ్యవస్థ గమనంఒక నిర్ణయించిన పద్ధతి ప్రకారం సాగడమనేది జరిగే పనికాదు. ప్రణాళి కాబద్ధంగా వ్యవహరించడం దాని స్వభావం కాదు.

## స్వయంచాలక వ్యవస్థ

పెట్టుబడిదారీ విధానపు స్వయం చాలక స్వభావాన్ని గురించి మార్క్స్ కంటే ముందు చెప్పిన వాళ్లున్నారు. వీళ్లలో ఫ్రాన్స్‌లో 'ఫిజియోక్రాట్స్'గా వ్యవహరించిన ఆర్థికవేత్తలు (18వ శతాబ్దం) మొట్టమొదటి వారు. అనంతరం ఆడం స్మిత్ వారి అవగాహనను మరికొంత ముందుకు తీసుకెళ్లాడు. ఆడం స్మిత్ పెట్టుబడిదారీ విధానంలో స్వతంత్రంగా పనిచేసే, తనంతట తాను నడిచే ఆర్థికవ్యవస్థను దర్శించాడు. ఒక ఆర్థికవ్యవస్థలో అనేకమంది వ్యక్తులు వారి వారి వ్యక్తిగత ఉద్దేశ్యాలు, ఆకాంక్ష లకను గుణంగా అనేక ఆర్థిక కార్యకలాపాలు సాగిస్తుంటారు. వీరి కార్యకలాపాలు మొత్తంగా సాధించే ఫలితాలు, వీరు ఉద్దేశించిన ఫలితాలను మించి వుంటాయన్న హెగెల్ ప్రవచించిన విషయాన్నే ఆడం స్మిత్ చెప్పాడు. స్వేచ్ఛా మార్కెట్‌లో స్వార్థ ప్రయోజనాలు గల అనేక మంది వ్యక్తుల మధ్య లావాదేవీలు జరుగుతుంటాయనీ, అయితే స్వేచ్ఛా మార్కెట్ గొప్పతనం కేవలం వ్యక్తుల స్వార్థ ప్రయోజనాలు తీర్చడానికి పరిమితం కాకుండా మరొక కొత్త ఫలితాన్ని సాధించడమేనని స్మిత్ సిద్ధాంతం. జాతీయ సంపద వృద్ధి చెందడం ద్వారా సామాజిక పురోగతి జరగడమే ఆ కొత్త ఫలితమని చెప్పాడు.

పెట్టుబడిదారీ విధానానికి స్వయం చాలక స్వభావం ఉందన్న భావనను మార్క్స్ తన పూర్వీకుల నుండి స్వీకరించాడు. అయితే ఆ భావనకు ఆయన తనదైన ముద్రవేశాడు. మార్క్స్ అవగాహనలోని ప్రత్యేకతలివి:

మొదటిది, ఆర్థికరంగంలో కనిపించే 'వ్యక్తి' యొక్క అస్తిత్వం చరిత్రకు అతీతం కాదు. అది చారిత్రకంగా రూపుదిద్దుకుంటుంది. వ్యక్తి ఉద్దేశ్యాలను చరిత్రే రూపకల్పన చేస్తుంది. అందువల్లనే మార్క్స్ "పెట్టుబడిదారుడంటే 'మూర్తీభవించిన పెట్టుబడి" అని పేర్కొన్నాడు. 'వ్యక్తి'ని చారిత్రకంగా రూపొందిన ప్రేరణలతో, వ్యవస్థ విధించిన నియమాలకు లోబడి వ్యవస్థలోని ధోరణులను వ్యక్తీకరించే సాధనంగా మార్క్స్ వర్ణించాడు. పెట్టుబడిదారీ వ్యవస్థలో 'వ్యక్తి' చూడ్డానికి స్వేచ్ఛా జీవిగా కనిపించినా వాస్తవానికి పూర్తిగా

**"నిష్ట దారిద్ర్యం ఒకవైపూ, అంతులేని సంపదలు మరోవైపు పోగుపడడమే బూర్జువా విధానపు ముఖ్య లక్షణం. ఈ లక్షణం 'సహజ క్రమం' కాదు, 'ప్రకృతి సూత్రాల కనుగుణ మైనది' అంతకంటే కాదు. కనుక సంపూర్ణ మానవస్వేచ్ఛ సాధించాలంటే ఈ వ్యవస్థను కూలదోయాలని మార్క్స్ చెప్పాడు. బూర్జువా ఆస్తి సంబంధాలను కాపాడే రాజ్య వ్యవస్థ తనంత తానుగా పెట్టుబడిదారీ విధానపు ధోరణులను మార్చడంగాని, శాశ్వతంగా అడ్డుకోవడం గాని చేయదు."**

స్వేచ్ఛా రహితుడు.

రెండోది, పెట్టుబడిదారీ వ్యవస్థ స్వయం చాలకంగా వ్యవహరిస్తూ పురోగతినీ, జాతీయ సంపదనూ సృష్టిస్తుందని ఆడంస్మిత్ వర్ణించగా మార్క్స్ అందుకు భిన్నంగా పెట్టుబడిదారీ వ్యవస్థ లోని దయారాహిత్యాన్నీ, ప్రజాహితం పట్టించు కోని లక్షణాన్నీ వీక్షించాడు. ఈ ఆర్థిక విధానం దోపిడీ స్వభావంతో కూడిం దనీ, తన దోపిడీకి దోహదపడేలా నిరుద్యోగ శ్రామిక రిజర్వు సైన్యాన్ని ఏర్పాటు చేసుకుం టుందనీ, పెట్టుబడి పునరుత్పత్తి విస్తరణ తోపాటు రిజర్వు సైన్యం విస్తరణ కూడా జరుగుతుందనీ మార్క్స్ చెప్పాడు. ఆ విధంగా 'జాతీయ సంపద' వృద్ధిని కాదు చూడాల్సింది– ఒకవైపు సంపద పోగుపడడం, మరోవైపున పేదరికం పెచ్చరిల్లడాన్ని గమనిం చాలని మార్క్స్ సూచించాడు. దీనికితోడు పెట్టుబడి కేంద్రీకరణ జరగడం, పెట్టుబడేతర తరహా ఉత్పత్తిదారులు దివాళా తీయడం, వారి ఉత్పత్తి సాధనాలను పెట్టుబడిదారులు గుంజు కోవడం.... ఈ పరిణామాలు 'ఒక పెట్టుబడి దారుడు అనేక మందిని మింగుతాడు' అనే సూత్రాన్ని నిరూపిస్తున్నాయని మార్క్స్ చెప్పాడు. ఈ విధంగా అనేకమంది చిన్న ఉత్పత్తిదారులు, చిన్న పెట్టుబడిదారులు బలి పశువులవుతారు. ఈ కేంద్రీకరణ సాధించిన ఫలితాలు ఇలా ఉ ంటాయని మార్క్స్ వివరించాడు: మొదటిది, ఉ ద్యోగ శ్రామికులతో పోల్చితే నిరుద్యోగ శ్రామిక సైన్యం పెరుగుతుంది. రెండు, ఆర్థిక తారత మ్యాలు విపరీతస్థాయికి చేరుతాయి. పైపెచ్చు, అధికో త్పత్తి, సంక్షోభాలవల్ల నిరాధారుల, నిరు ద్యోగుల, పేదవాళ్ల సంఖ్య మరింత పెరుగుతుంది.

మూడోది, వ్యవస్థ స్వయం చాలకత్వంపై రాజ్యం యొక్క జోక్య ప్రభావం గురించి మార్క్స్ అవగాహనకూ, ఇతర ఆర్థికవేత్తల అవగాహనకూ మౌలికమైన తేడా వుంది. రాజ్య జోక్యం, ఆర్థిక వ్యవస్థ స్వయంచల నానికి అడ్డం పడుతుందనీ, వాణిజ్య పెట్టుబడిదారీ వ్యవస్థ కాస్తా, పారిశ్రా మిక పెట్టుబడిదారీ వ్యవస్థగా అభివృద్ధి చెంద కుండా ఆటంక పరుస్తుందనీ సంప్రదాయ అర్థశాస్త్రం భావి స్తుంది. అయితే మార్క్స్ వాదన దీనికి భిన్నమైనది. ఆయన బూర్జువా వ్యవస్థను, బూర్జువా రాజ్యంతో కలిసి ఉన్న ఒకే వ్యవస్థగా చూశాడు. రాజ్య జోక్యం కూడా బూర్జువా ఆర్థిక విధానపు స్వయం చాలకత్వంలో భాగమని చెప్ప డంలోనే మార్క్స్ విశిష్టత వుంది.

నిష్ట దారిద్ర్యం ఒకవైపూ, అంతులేని సంపదలు మరోవైపూ పోగుపడడమే బూర్జువా విధానపు ముఖ్య లక్షణం. ఈ లక్షణం 'సహజ క్రమం' కాదు, 'ప్రకృతి సూత్రాల కనుగుణమైనది' అంతకంటే కాదు. కనుక సంపూర్ణ మానవస్వేచ్ఛ సాధించాలంటే ఈ వ్యవస్థను కూలదోయాలని మార్క్స్ చెప్పాడు. బూర్జువా ఆస్తి సంబంధాలను కాపాడే రాజ్య వ్యవస్థ తనంత తానుగా పెట్టు బడిదారీ విధానపు ధోరణులను మార్చడంగాని, శాశ్వతంగా అడ్డుకోవడం గాని చేయదు. కనుక ఆస్తి సంబంధాలను సమూలంగా మార్చాలంటే ఉత్ప త్తి సాధనాలను సమాజపరం చేయడం తప్ప వేరే పరిష్కారం లేదని మార్క్స్ చెప్పాడు. బూర్జువా ఉత్పత్తి విధానాన్ని దాటి చరిత్ర ముందుకు నడవదని సంప్రదాయ ఆర్థికవేత్తలు అభిప్రాయ పడుతున్నారు. కాని వారి అభి ప్రా యం కేవలం భ్రమ అని మార్క్స్ నిరూ పించాడు.

ఇక్కడ ఒక విషయం స్పష్టం చేయాలి. 'చలనంలో ఉండడాన్నీ' (మూవ్‌మెంట్), 'ఒక అంతంవైపు పయనిస్తుండడాన్నీ' (టెలియోలజీ) ఒకటిగానే పరిగణించడం అనేది మార్క్సిస్టు తత్వ శాస్త్రంలో ఆదినుండీ వస్తున్న ధోరణి. పెట్టుబడి దారీ వ్యవస్థ అంతర్గత చలనం దాన్ని అని వార్యంగా సోషలిజం వైపు తీసుకు పోతుందని సంప్రదాయ మార్క్సిస్టు సిద్ధాంతం చెబుతుంది. అంటే వారు వ్యవస్థలోని అంతర్గత చలనాన్నీ, అది అంతిమ స్థితివైపు పయనించడాన్నీ ఒకటి గానే చూస్తారు. కాని దీనికి భిన్నంగా ఆల్థుస్సర్ (2003) మార్క్సిస్టులు పెట్టుబడిదారీ వ్యవస్థ చలనాన్ని చూసేటప్పుడు అంతిమ స్థితికి తక్కువ ప్రాధాన్యత ఇస్తారని, "మొదటి నుండి చివరి వరకు... చివర అనేది ఒంటరిగా ఎప్పుడూ ఉ ండదు" అని చెబుతాడు. ఈ రెండు సందర్భాల్లో కూడా 'చలనంలో ఉండడం', అంతిమం వైపు పయనించడం' రెండూ విడదీయలేని అంశాలు గానే ఉంటాయి. అయితే, సోషలిజాన్ని అని వార్యంగా కాకుండా అవసరంగా చూసినంత మాత్రాన బూర్జువా వ్యవస్థలోని 'స్వయం చలనం' యొక్క అంతిమ ఆర్థిక ప్రాతిపదికను నిరాకరించినట్లు కాదు. మనం చెప్పుకున్న ఈ 'స్వయంచలనాన్ని' గుర్తించడమే మార్క్స్ ప్రత్యేకత.

### గిరాకీ నిర్వహణ–ఉత్థాన పతనాలు

బూర్జువా ఉత్పత్తి విధానం అమల్లో ఉ న్నంత వరకు రాజ్యం ఎలాంటి జోక్యాలు చేసుకున్నప్పటికీ విధానపు మౌలిక స్వభావంలో మార్పు వుండదనేది మార్క్సిస్టు అవగాహన. 'కీనీసియన్ గిరాకీ నిర్వహణ (డిమాండ్ మానేజ్‌మెంట్) చరిత్ర ఈ అవగాహనను రూఢి చేసింది. రెండో ప్రపంచ యుద్ధానంతరం పెట్టు బడిదారీ వ్యవస్థ చిక్కుల్లో పడింది. నూతనంగా విస్తరించిన సోషలిస్టు శిబిరం నుండి వస్తున్న సవాళ్ళొకవైపూ, ఫాసిజంపై పోరులో బ్రహ్మాండ మైన త్యాగాలు చేసిన కార్మికవర్గం మరొకవైపూ పెట్టుబడిదారీ వ్యవస్థను అడకత్తెరలో నొక్కాయి. చైతన్యవంతమైన కార్మికులు ఆర్థికమాంద్యాన్నీ, నిరుద్యోగ పరిస్థితులనూ ఏమాత్రమూ సహించేలా లేరు. ప్రపంచవ్యాప్తంగా వెల్లువెత్తిన జాతీయ విముక్తి పోరాటాలు సామ్రాజ్యవాద పునాదుల్ని కదిలించాయి. ఈ పరిస్థితుల్లో పెట్టుబడిదారీ వ్యవస్థ తన ఉనికిని కాపాడు కోవడానికి కొన్ని రాయితీలనేర్పాటు చేసింది. వలసల ఉపసంహరణ, పేద దేశాల సహజ వనరులపై అదుపును త్యాగం చేయడం, కొద్దిపాటి పరిమాణంలో సంక్షేమానికి ఏర్పాట్లు, ఉపాధి కల్పన విస్తరించే దిశలో గిరాకీ నిర్వహణ విధానాల అమలు ....మొదలైనవన్నీ ఈ నేపథ్యంలో జరిగాయి.

ఉద్దేశ్యాలేమైనా, గిరాకీ నిర్వహణ విధా నాలు మంచి ఫలితాలను తెచ్చాయి. నిరుద్యోగం రేటు బాగా పడిపోయింది. 60వ దశకంలో నిరుద్యోగం రేటు ఇంగ్లండులో 2 శాతానికి, అమెరికాలో 4 శాతానికి తగ్గింది. నిరుద్యోగం ఇంత తక్కువస్థాయికి చేరడం పెట్టుబడిదారీ విధానపు చరిత్రలో అపూర్వం. గిరాకీ పెరగడం వల్ల పెట్టుబడులు, దానితో పాటు అభివృద్ధి రేట్లు పెరిగాయి. 1950ల నుండి 1960ల వరకు రెండు దశాబ్దాల కాలంలో పెట్టుబడిదారీ వ్యవస్థ మరే కాలంలోనూ లేనంత ఆర్థికాభివృద్ధిని చూపింది.

రెండు ప్రపంచ యుద్ధాల మధ్య కాలంలో

జరిగిన అనేక శాస్త్రీయ ఆవిష్కరణలు, ఆర్థిక మాంద్యం వల్ల ఉపయోగానికి నోచుకోలేదు. వాటిని నూతన పరిస్థితుల్లో బయటికి తీశారు. యుద్ధావసరాలు తీర్చడానికి జరిగిన శాస్త్ర, సాంకేతిక ప్రగతి కూడా నూతన పరిస్థితుల్లో ఉత్పాదక సామర్థ్యం పెంపుదలకు ఉపయోగ పడింది. నిరుద్యోగం తగ్గిన వాతావరణంలో కార్మికుల బలం పెరిగింది. నిజ వేతనాల పెరుగుదలను సాధించగలిగారు. ఆర్థికాభివృద్ధీ, తక్కువస్థాయి నిరుద్యోగమూ, ఉన్నతమైన ఉత్పాదక సామర్థ్యమూ... ఇవన్నీ ముందెన్నడూ లేనంత స్థాయిలో సంభవించాయి. ఈ కాలంలోనే వలసలు విచ్ఛిన్నం కావడం కూడా జరిగింది. అందువల్ల ఈ కాలాన్ని 'పెట్టుబడిదారీ విధానపు స్వర్ణ యుగం'గా కొందరు మేధావులు అభి వర్ణించారు.

❝ ఇటీవలికాలంలో పెట్టుబడిదారీ దేశాలలో ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చినా ఆర్థికాభివృద్ధి ఊపందుకో లేదు. దీనికి కారణం రంగంలోకి ప్రవేశించిన అంతర్జాతీయ ఫైనాన్స్ పెట్టుబడే. దాని లక్షణం విశ్వవ్యాప్తంగా విస్తరించడం, ఒకచోట స్థిరంగా ఉండకుండా లాభాలవేటలో ఎటుబడితే అటు పయనిస్తూ ఉండటం. దానికి ఉత్పాదక పరిశ్రమతో నమ్మకమైన సంబంధాలు వుండవు. ❞



చిన్న ఉద్యోగాల కోసం వేలాదిమంది ఎదురుచూపులు

'మంచిరోజులు వచ్చాయి. పెట్టు బడిదారీ వ్యవస్థ ఈరోజు ఒక మంచి దశకు చేరుకుంది. ఇకముందు ఇలాగే నడుస్తుంది' ఇలా అనేకమంది భావించసాగారు. 'పెట్టుబడిదారీ వ్యవస్థ స్వభావం మార్చుకుందా?' అనే పేరుతో ఒక సింపోజియం జరిగింది. గాల్‌బ్రెయిత్ లాంటి మహా రచయితలూ, మేధావులూ పాల్గొన్నారు. వ్యవస్థ స్వభావం మారిందనే అభిప్రాయాన్నే వారు బలపర్చారు. జాన్ స్ట్రాచీ (బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టీకి ఒకప్పుడు సిద్ధాంతకర్త) కీన్స్ తరహా ఆర్థిక విధానాల వల్ల సామ్రాజ్యవాదానికి కాలం చెల్లిందనీ, ఇక లెనిన్ సూత్రీకరణలతో కూడా పనిలేదని చెప్పాడు. బూర్జువా రాజ్యాన్ని పరిపాలించే సోషల్ డెమొక్రటిక్ ప్రభుత్వం, కార్మికవర్గ మద్దతుతో పెట్టుబడిదారీ విధానపు స్వభావంలో మార్పు తేగలదనీ, తద్వారా పూర్తి ఉపాధి కల్పన, ఆదాయ వ్యత్యాసాల అదుపు సాధించి పెట్టుబడిదారీ వ్యవస్థను ఒక సంక్షేమ రాజ్యంగా తయారు చేయగలదనీ కొందరు నమ్మారు. అయితే అనేకమంది మార్క్సిస్టు మేధావులు, ఈ ఆర్థిక వికాసాన్ని నిలబెట్టడంలో భారీ సైనిక వ్యయం ప్రముఖపాత్ర వహించిన విషయాన్ని గమనించాలని చెప్పారు. (బరన్, స్వీజీ 1966)

అయితే స్వర్ణయుగం క్రమేణా పతనమయ్యింది. అనంతర పరిణామాలు ప్రజలకు బాధాకరంగా తయారయ్యాయి. దాదాపు పూర్తి ఉపాధి కల్పన, నిరుద్యోగ రిజర్వు శ్రామికుల సంఖ్య తగ్గడం, వలసల ఉపసం హరణ నేపథ్యంలో ద్రవ్యోల్బణం పెరిగింది. పెట్టుబడిదారీ విధానంలో అంతర్గతంగా ఉండే వైరుధ్యాలు ముదరడానికి కొంత సమయం పట్టింది. వియత్నాం యుద్ధంతో ద్రవ్యోల్బణం మరింత ఉధృతమైంది. దాంతో స్వర్ణయుగ పతనం మొదలైంది. అభివృద్ధిచెందిన పెట్టుబడిదారీ దేశాలలో జీతాలు విస్ఫోటన స్థాయిలో పెరగడం, డాలరు పరిస్థితి సందే హంలో పడడంతో ధరలు మిన్నుముట్టాయి. అనంతరం ఈ ధోరణులను తగ్గించడం వల్ల మాంద్యం ఏర్పడింది. నిరుద్యోగం పెరిగింది. పెట్టుబడిదారీ ప్రపంచం ఇప్పటికీ ఈ పరిస్థితిలోనే ఇరుక్కుపోయి ఉంది.

ఇక్కడ మరో అంశాన్ని గమనించాలి. ఇటీవలికాలంలో పెట్టుబడిదారీ దేశాలలో ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చినా ఆర్థికాభివృద్ధి ఊపందుకో లేదు. దీనికి కారణం రంగంలోకి ప్రవేశించిన అంతర్జాతీయ ఫైనాన్స్ పెట్టుబడే. దాని లక్షణం విశ్వవ్యాప్తంగా విస్తరించడం, ఒకచోట స్థిరంగా ఉండకుండా లాభాలవేటలో ఎటుబడితే అటు పయనిస్తూ ఉండటం. దానికి ఉత్పాదక పరిశ్రమతో నమ్మకమైన సంబంధాలు వుండవు. ఈ కాలంలోనే సామ్రాజ్యవాద దేశాల మధ్య తగాదాలు సద్దుమణిగి పోవడం అనేది ఫైనాన్స్ పెట్టుబడి అవసరాలరీత్యానే జరిగింది.

ఉద్యోగ కల్పన విషయంలో ప్రభుత్వ జోక్యాన్ని ఫైనాన్స్ పెట్టుబడి సహించదు. ప్రభుత్వ జోక్యం సర్వదా తన ప్రయోజ నాలకనుగుణంగా వుండాలనేది దాని కోరిక. ఫైనాన్స్ పెట్టుబడి అంతర్జాతీయ స్వభావం గలది. ప్రభుత్వం జాతీయ స్వభావంతో ఫైనాన్స్ పెట్టుబడి ఆకాంక్షలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే అది ఊరుకోదు. పెట్టుబడి పలాయనం రూపంలో కసి తీర్చుకుంటుంది. పెట్టుబడి పలాయనంలో విదేశీ పెట్టుబడుల తోపాటు స్వదేశీ పెట్టుబడులు కూడా పాల్గొంటాయి. పెట్టుబడి పలాయనాన్ని నిరోధించా లంటే, ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించుకోవాలి, పెట్టుబడిపై పన్నులలో రాయితీలివ్వాలి.

ఈ పరిస్థితులలో కీన్స్ తరహా 'గిరాకీ నిర్వహణ' ఆర్థిక విధానాలనవలంభి ంచడం అసాధ్యం. ప్రభుత్వ వ్యయం తగ్గిం పువల్ల ఆర్థిక కార్యకలాపాల స్థాయి తగ్గడం, ఉద్యోగాలు తగ్గడం ప్రపంచవ్యాప్తంగా జరుగు తుంది.

మొదటి ప్రపంచ యుద్ధానికి ముందే, పెట్టుబడి కేంద్రీకరణ ద్వారా ఫైనాన్స్ పెట్టుబడి ఆవిర్భవించి యుద్ధాలకూ, సంక్షోభాలకూ కారణమైందని లెనిన్ అభిప్రా యపడ్డాడు. పెట్టుబడికేంద్రీకరణ రాను రాను మరింత ముదిరి ఈ రోజున్న అంతర్జాతీయ ఫైనాన్స్ పెట్టుబడి రూపాన్ని సంతరించుకుంది. దీని స్వరూపం లెనిన్ గమనించిన నాటి రూపానికి భిన్నమైనది. అయినా ఇది కూడా అవే ఫలితాలనందిస్తోంది. ఇది అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాల్లో మాంద్యాన్నీ, నిరుద్యోగాన్నీ తెచ్చిపెట్టింది. నూతన తరహా యుద్ధ ప్రమాదాలను ముందుకు

> **"ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించడం ఉదారవాద విధానాల ముఖ్య లక్షణం. దీనివల్ల ఆర్థికవ్యవస్థ మొత్తంగా కుదింపుకు లోనవుతుంది. దీని ప్రభావం గ్రామీణ ఆర్థికరంగంపై మరింతగా పడుతుంది. ప్రభుత్వ వ్యయం గ్రామీణ రంగంలో మరింత కోతకు గురవుతుంది. తద్వారా గ్రామీణ ఉపాధి కల్పన తీవ్రంగా దెబ్బతింటుంది. గ్రామీణ ప్రాథమిక సౌకర్యాలు, సామాజిక సదుపాయాలపై ఖర్చు తగ్గడం వల్ల సంక్షేమం బలవుతుంది."**

తెస్తున్నది. (ఇవి గతంలో మాదిరి సామ్రాజ్యవాద దేశాల మధ్య జరిగే యుద్ధాల లాంటివి కావు)

ఈ పరిణామాలనుగమనిస్తే పెట్టుబడిదారీ విధానంలో 'స్వర్ణయుగం' కొన్ని ప్రత్యేక పరిస్థితులలో ఏర్పడ్డ తాత్కాలిక పరిణామమనీ, పెట్టుబడిదారీ విధానపు మౌలిక లక్షణాలను మార్చడం జరిగేపని కాదనీ రుజువవుతున్నది.

విచిత్రమైన విషయం ఏమంటే సోవియట్ యూనియన్ పతనానంతర పరిణామాలు మార్క్సిజం సరైనదే ననే అభిప్రాయాన్ని బలపరుస్తున్నాయి. సోవియట్ పతనంలో అంతర్జాతీయ ఫైనాన్స్ పెట్టుబడి పాత్ర వుంది. ఒకానొక దశలో మాజీ సోషలిస్టు పారిశ్రామిక సంస్థలు తమకు కొత్తగా దొరికిన స్వేచ్ఛను ఉపయోగించుకొని తమ నిధుల్ని బయటకు మళ్లించాయి. ఇది దేశ ఆర్థిక దుస్థితిని మరింత పెంచింది. నూతన పరిస్థితుల్లో ఆర్థిక వికాసం, ఉన్నతమైన ప్రజాస్వామ్యం వస్తాయనే ఆశలు వమ్మయ్యాయి. మరి జరిగిందేమి? ప్రాథమికస్థాయి పెట్టుబడి సమీకరణ జరిగింది. మాఫియా రాజ్యం ఏర్పడింది. ఉత్పత్తి ఘోరంగా పడిపోయింది. వ్యక్తుల ఉద్దేశ్యాలను బట్టి ఫలితాలుండవని మార్క్స్ చెప్పిన సూత్రానికి ఇంతకంటే బలమెక్కన ఉదాహరణ దొరుకుతుందా?

సోవియట్ పతనంలో గమనించాల్సిన విషయం ఒకటుంది. బోల్షివిక్ విప్లవ చిహ్నాలను వేటినీ మిగల్చకుండా నాశనం చేయడం (లెనిన్ మాసోలియం ఒక్కటే మినహాయించబడింది) బాధాకరం అయినప్పటికీఈ సంఘటనలు కూడా మార్క్సిస్టు అవగాహనను బలపరుస్తున్నాయి. ఏమి అవగాహన? 'అటు పెట్టుబడిదారీ విధానికీ, ఇటు సోషలిస్టు ఉత్పత్తి విధానానికీ మధ్య తీవ్రమైన వైరం ఉంటుందేగాని రాజీ ఉండదు. మధ్యేమార్గ వ్యవస్థలకు అవకాశం లేదు'.

**నయా-ఉదారవాదం : మూడవ ప్రపంచం**

అంతర్జాతీయ ఫైనాన్స్ పెట్టుబడి నాయకత్వం కింద పని చేస్తున్న శక్తుల కూటమి రుద్దిన నయా-ఉదారవాద ఆర్థిక విధానాలు, అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాల్లో తెచ్చిన ఫలితాలను చర్చించాము. ప్రధానంగా నిరుద్యోగం ముమ్మరం కావడం, ఆర్థికమాంద్యం రూపంలో ఆ ఫలితాలున్నాయి. వర్ధమాన దేశాలపై ఉదారవాద విధానాల ప్రభావాన్ని ఇప్పుడు పరిశీలిద్దాము.

**ఈ సందర్భంగా మూడు అంశాల్ని గమనించాలి**

ఒకటి, ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించడం ఉదారవాద విధానాల ముఖ్య లక్షణం. దీనివల్ల ఆర్థికవ్యవస్థ మొత్తంగా కుదింపుకు లోనవుతుంది. దీని ప్రభావం గ్రామీణ ఆర్థికరంగంపై మరింతగా పడుతుంది. ప్రభుత్వ వ్యయం గ్రామీణ రంగంలో మరింత కోతకు గురవుతుంది. తద్వారా గ్రామీణ ఉపాధి కల్పన తీవ్రంగా దెబ్బతింటుంది. గ్రామీణ ప్రాథమిక సౌకర్యాలు, సామాజిక సదుపాయాలపై ఖర్చు తగ్గడం వల్ల సంక్షేమం బలవుతుంది. ఉదాహరణకు భారత దేశంలో గత దశాబ్దకాలంలో గ్రామీణ పేదరికం, గ్రామీణ నిరుద్యోగం విపరీతంగా పెరగడానికీ, ఇదేకాలంలో ప్రభుత్వ వ్యయం గణనీయంగా తగ్గించడానికీ మధ్య ప్రత్యక్ష సంబంధం వుంది. ప్రభుత్వ వ్యయం కోతవల్ల పారిశ్రామిక సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకో లేకపోవడం, ప్రజలు కొనలేకపోవడం వల్ల గోదాముల్లో భారీగా ఆహారధాన్యాల నిల్వలు పేరుకుపోవడం చూస్తున్నాము. ఆహారధాన్యాల్ని అంతర్జాతీయ మార్కెట్‌లో తెగనమ్మడంగానీ, రైతుల నుంచి కొనకుండా తాత్సారం చేయడం గానీ ఈ విధానాల పర్యవసానాలే.

ఆఫ్రికాలోనూ, లాటిన్ అమెరికాలోనూ ఏర్పడ్డ ఆర్థికమాంద్యానికి కారణం ఈ విధంగా ప్రభుత్వ వ్యయాన్ని కుదించడమే. నయా-ఉదారవాద విధానాలు అమల్లో ఉన్నప్పుడు ఆర్థికాభివృద్ధికి ప్రేరణ రావలసింది కేవలం విదేశీ మార్కెట్ నుంచే. సర్వత్రా ప్రభుత్వ వ్యయాల తగ్గింపు వల్ల మొత్తంమీద ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కుంటినడక నడుస్తున్న పరిస్థితిలో మూడవ ప్రపంచదేశాల వృద్ధి రేటు కూడా సహజంగా తగ్గక తప్పదు. అలా జరగకుండా వుండాలంటే ధనికదేశాల మార్కెట్లలో తమ సరుకులమ్ముకునే అవకాశం దొరకాలి. ఈ ప్రక్రియ పరిమితంగానే జరిగింది. అందువల్ల మూడవ ప్రపంచ దేశాల్లో సగటు వృద్ధిరేటు పడిపోవడం అనివార్యమ్కెంది. గమనించాల్సిన విషయం ఏమంటే ఆర్థికాభివృద్ధి విషయంలో విజయాలు సాధించిన కొన్ని దేశాల్లో కూడా నిరుద్యోగం, పేదరికం ఎక్కువయ్యాయి. ఇలా చైనాలో జరిగినట్లు లేదు. కాని భారత్‌లో మాత్రం ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. భారత దేశంలో ఉదారవాద విధానాల నవలంభించడానికి ముందు అంటే ఆర్థికరంగంపై ప్రభుత్వ కంట్రోళ్లు అమలు జరిగిన కాలంలో అభివృద్ధి రేటు 3.5-4 శాతం మాత్రమే వున్నప్పటికీ ఉపాధి కల్పన విషయంలో ఇప్పటికంటే మెరుగ్గా వుండేది. ప్రస్తుతం అభివృద్ధి రేటు 6 శాతం దాటింది. అయినా నిరుద్యోగం గతంలో కంటే హెచ్చుగా వుంది. మొత్తంమీద వర్ధమాన

## 'మార్క్సిస్టు' పై మీ అభిప్రాయాలు తెలపండి!

'మార్క్సిస్టు' సైద్ధాంతిక మాసపత్రిక పైనా, పత్రికలోని నిర్దిష్ట వ్యాసాలపైనా మీ అభిప్రాయాలనూ, సూచనలనూ ఆహ్వానిస్తున్నాం. ఆయా వ్యాసాలపై మీరు చర్చించాల్సిన అంశాలున్నా, అదనపు సమాచారమున్నా క్లుప్తంగా రాసి పంపండి.

మీ లేఖలు అందాల్సిన చిరునామా!

**ఎడిటర్, మార్క్సిస్టు (సైద్ధాంతిక మాసపత్రిక), ఎం.బి. విజ్ఞానకేంద్రం,**
**డోర్ నెం. 27-30-3, ఆకులవారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ-520 002**

దేశాల్లో ఆర్థికాభివృద్ధి తగ్గిన దేశాల్లోనూ, వేగవంతమ్మైన దేశాల్లోనూ నిరుద్యోగం మాత్రం వేగంగా పెరుగుతున్నది.

ఇక రెండో అంశానికొద్దాం. నయా-ఉదారవాద ఆర్థికవ్యవస్థలో వృద్ధిరేటు, ప్రపంచ మార్కెట్టుకు చేసే ఎగుమతులపై ఆధారపడి వుంటుంది. తదనుగుణంగా అభివృద్ధిచెందిన పెట్టుబడిదారీ దేశాల్లో వస్తున్న సాంకేతిక మార్పులను అనుకరించాల్సి వస్తుంది. ఈ మార్పులన్నీ శ్రామికుల తగ్గింపునకు దారితీస్తాయి. స్థానిక ధనవంతులు పాశ్చాత్యదేశాల జీవన సరళికోసం ఆరాటపడుతుంటారు. వారి ఆకాంక్షల మేరకు వ్యవస్థాగతం గానూ, సాంకేతికం గానూ నూతన పద్ధతులు వచ్చిపడుతుంటాయి. ఎగుమతులతో సంబంధంలేని రంగాలలోకూడా మార్పులు మొదలవుతాయి. (ఉదాహరణకు రిటైల్ వ్యాపారంగం). అందువల్ల స్థూల జాతీయోత్పత్తి వృద్ధిరేటు బాగా వున్న భారత్ లాంటిచోట్ల కూడా నిరుద్యోగం పెచ్చరిల్లుతుంది.

> ❝దీని ప్రభావం చాలా తీవ్రంగా వుంటుంది. మూడవ ప్రపంచ దేశాల్లో శ్రామికుల రిజర్వు సైన్యం పెద్దస్థాయిలో వుండడం వల్ల జీతాలు కనీసస్థాయిలో కొనసాగుతాయి. శ్రమకున్న డిమాండు కంటే శ్రామికుల సంఖ్య పెరిగినప్పుడు శ్రామికుల పరిస్థితి దయనీయంగా తయారవుతుంది. స్థూల జాతీయోత్పత్తి రేటుకూ, దీనికీ ఏమాత్రం సంబంధం లేదు. స్థూల జాతీయోత్పత్తిలో అదనపు విలువ విపరీతంగా పెరుగుతుంది.❞



తీవ్రమౌతున్న వ్యవసాయ సంక్షోభం

దీని ప్రభావం చాలా తీవ్రంగా వుంటుంది. మూడవ ప్రపంచ దేశాల్లో శ్రామికుల రిజర్వు సైన్యం పెద్దస్థాయిలో వుండడం వల్ల జీతాలు కనీసస్థాయిలో కొనసాగుతాయి. శ్రమకున్న డిమాండు కంటే శ్రామికుల సంఖ్య పెరిగినప్పుడు శ్రామికుల పరిస్థితి దయనీయంగా తయారవుతుంది. స్థూల జాతీయోత్పత్తి రేటుకూ, దీనికీ ఏమాత్రం సంబంధం లేదు. స్థూల జాతీయోత్పత్తిలో అదనపు విలువ విపరీతంగా పెరుగుతుంది. బహుళజాతి కంపెనీలు, అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడులు సంపాదించే లాభాలూ పెరుగుతాయి. వీళ్ల లాభాలను కూడా కలుపుకుని స్థూల జాతీయోత్పత్తి వృద్ధిని చూపిస్తున్నారు.

ఇక మూడవ అంశం, నయా-ఉదారవాద విధానాలు తెచ్చిపెట్టిన మరో ముప్పు... వ్యవసాయ సంక్షోభం. మూడవ ప్రపంచ దేశాల్లోని ఆర్థికరంగాల్లో రక్షణ విధానాలు అమల్లో వున్నంత కాలం వ్యవసాయ ఉత్పత్తి దారులు ప్రపంచ వాణిజ్య ధరల ఆటుపోట్ల నుంచి రక్షణ పొందారు. ఇప్పుడు రక్షణ విధానాలకు స్వస్తి చెప్పి స్వేచ్ఛా వాణిజ్యం, స్వేచ్ఛా మార్కెట్ విధానాలు స్వీకరించాక వారి పరిస్థితి గాలిలో పెట్టిన దీపంలా తయారైంది. ప్రభుత్వ వ్యయం తగ్గింపులో భాగంగా సబ్సిడీలను తెగ్గోశారు. భయంకరమ్మైన వాణిజ్య వాతావరణం, ఉత్పత్తి ఖర్చుల పెరుగుదల వ్యవసాయ దారులను అడకత్తెరలో నొక్కి వేస్తున్నాయి. ఫలితంగా వ్యవసాయరంగం తీవ్ర సంక్షోభంలో చిక్కుకుపోయింది. గోరుచుట్టుపై రోకటి పోటులాగా ప్రజాసేవల తగ్గింపు, గ్రామీణ మౌలిక సౌకర్యాల కుదింపు, పరిస్థితిని మరింత దుర్భరం చేస్తున్నాయి.

ఈరోజు మనం తీవ్రస్థాయిలో చూస్తున్న వ్యవసాయ సంక్షోభం ఇటీవల కాలంలో ఏర్పడ్డ నూతన పరిణామంగా కనిపించినప్పికీ, వాస్తవానికి రెండో ప్రపంచ యుద్ధానికి ముందే ప్రారంభమైన ధోరణికి ఇది సహజమైన కొనసాగింపు మాత్రమే. నిజానికి చిన్న ఉత్పత్తి దారులను నిర్వీర్యం చేసి కొల్లగొట్టడం పెట్టుబడిదారీ విధానపు స్వభావం. కాకపోతే పరిస్థితుల ప్రభావంతో కొంతకాలం పాటు (స్వర్ణయుగంగా పిలవబడ్డకాలం) ఈ ధోరణిని అదుపులో పెట్టుకోవడం జరిగింది. సమయం రాగానే అసలు విషయం పూర్తిస్థాయిలో బయటపడింది.

సామ్రాజ్యవాదం – యుద్ధం

ఆర్థికరంగంలో ప్రభుత్వ కంట్రోళ్లు, రక్షణ విధానాలను ఎత్తివేయడం, అంతర్జాతీయ ఫైనాన్స్ ప్రవాహాల బలంతో వర్ధమానదేశాలను బలహీనపర్చడం, యుద్ధానంతర కాలంలో తాత్కాలికంగా విధించుకున్న పరిమితులు, అదుపులను తొలగించుకొని విశృంఖలమైన స్వేచ్ఛతో పెట్టుబడిదారీ విధానం తన నిజ స్వభావాన్ని వ్యక్తీకరించడం, వర్ధమానదేశాల్లో బహుళజాతి పెట్టుబడులు చొరబడడం, ఆ దేశాల వ్యవహారాలపై బ్రెట్టన్ వుడ్ సంస్థల (ప్రపంచబ్యాంకు, ఐఎంఎఫ్, డబ్ల్యుటిఓ) అజమాయిషీ, 'స్వేచ్ఛా వాణిజ్యం' లాంటి భావాలకు అపారమైన గౌరవం లభించడం ....ఇవన్నీ ఒక నూతన దశకు చేరిన దౌర్జన్య పూరిత సామ్రాజ్యవాదాన్ని సూచిస్తున్నాయి.

ఈ క్రమంలో సామ్రాజ్యవాదం యుద్ధ దశలోకి ప్రవేశించింది. ఈ యుద్ధాలు ఒక ప్రత్యేకమైన వైరుధ్యాన్ని ప్రతిబింబిస్తున్నాయి. పెట్టుబడిదారీ ప్రపంచం తనను కాపాడుకోవడానికి మూడవ ప్రపంచాన్ని సుదీర్ఘకాలం పిండుతూ వచ్చింది. మారిన పరిస్థితులలో పద్ధతులను మార్చుకోవాల్సి వచ్చింది. మొత్తం ఉత్పత్తుల విలువలో ప్రాథమిక (వ్యవసాయ) ఉత్పత్తుల వాటా గణనీయంగా తగ్గిపోయింది. ప్రాథమిక ఉత్పత్తిదారులను పిండటం ద్వారా ద్రవ్యోల్బణాన్ని అదుపు చేసుకునే అవకాశాలు తగ్గిపోయాయి. అయితే మొత్తం పెట్టుబడిదారీ ప్రపంచమంతా ధరల వ్యవస్థను ప్రభావితం చేయగలిగిన సరుకు ఒకటుంది. దానిపేరు 'చమురు'. ప్రపంచంలో నాయకత్వ స్థానంలో వున్న కరెన్సీ (డాలర్) ఇప్పుడిక బంగారంతో అనుసంధానమై లేదు. దాని నాయకత్వస్థానం నిలబడాలంటే అది చమురుతో ముడిపడి వుండాలి. అంటే చమురు ధరలు డాలర్ రూపంలో పెరగవనే హామీ వున్నప్పుడే

❝డాలర్ మీద ధనికులకు విశ్వాసం పోవడం అంటే పెద్ద ఎత్తున ఆర్థిక సంక్షోభం ఏర్పడ్డమే. అందువల్ల, అమెరికాలో కరెంట్ఎకౌంట్ లోటు విపరీతంగా ఉన్న స్థితిలో డాలర్ స్థిరత్వాన్ని కాపాడుకోవాలంటే ప్రపంచంలోని చమురు వనరులపై అదుపు సాధించడ మొక్కటే మార్గం అన్న దృఢ నిశ్చయంలో అమెరికా పడింది. అందుకోసం ఆయిల్ దేశాలను నయానా, భయానా లొంగదీసుకోవడానికి ప్రయత్నిస్తున్నది. అవసరమ్మైతే యుద్ధానికి కూడా దిగుతున్నది.❞



ప్రపంచ మార్కెట్లో తగ్గుతున్న డాలర్ ఆధిపత్యం

ధనవంతులందరికీ డాలర్‌మీద విశ్వాసం నిలబడుతుంది. ఒక్కమాటలో చెప్పాలంటే బ్రెట్టన్ వుడ్స్ తరువాత ప్రపంచంలో కరెన్సీలన్నీ 'స్వేచ్ఛామారకం'వైపు పోతున్నాయిని ఒకవైపు చెబుతూ పెట్టుబడిదారీ ప్రపంచం మాత్రం 'చమురు–డాలర్ స్థిరత్వం'వైపు పయనిస్తోంది.

డాలర్ మీద ధనికులకు విశ్వాసం పోవడం అంటే పెద్ద ఎత్తున ఆర్థిక సంక్షోభం ఏర్పడ్డమే. అందువల్ల, అమెరికాలో కరెంట్ఎకౌంట్ లోటు విపరీతంగా ఉన్న స్థితిలో డాలర్ స్థిరత్వాన్ని కాపాడుకోవాలంటే ప్రపంచంలోని చమురు వనరులపై అదుపు సాధించడ మొక్కటే మార్గం అన్న దృఢ నిశ్చయంలో అమెరికా పడింది. అందుకోసం ఆయిల్ దేశాలను నయానా, భయానా లొంగదీసుకోవడానికి ప్రయత్నిస్తున్నది. అవసరమ్మైతే యుద్ధానికి కూడా దిగుతున్నది. కాబట్టి ప్రమాదంలో పడ్డ పెట్టుబడిదారీ ప్రపంచ ఆర్థిక సుస్థిరతను నిలబెట్టడానికి యుద్ధం అవసరమైంది. ఇక్కడే ఒక వైరుధ్యం ఏర్పడింది. చమురు వనరుల అదుపుకోసం అమెరికా ఇరాక్‌పై దాడి చేసింది. కాని జరిగిందేమి? ఇరాక్‌లో అమెరికా ఎదుర్కొంటున్న ప్రతిఘటన సృష్టించిన పరిస్థితులలో చమురు ధరలు మరింత పెరిగాయి. తద్వారా ఆర్థిక సుస్థిరత మరింత ప్రమాదంలో పడింది. ఇక, ఇతర చమురు దేశాలపై యుద్ధానికి దిగడ మొక్కటే మిగిలింది. అందుకే ఇరాన్‌పై కాలు దువ్వడం. ఇరాన్‌పై కూడా యుద్ధం మొదలైతే ఇదే వైరుధ్యంలో మరింతగా కూరుకుపోకతప్పదు.

ప్రతిఘటన, విముక్తి,దురాక్రమణద్వారాపెట్టుబడి పోగుబడటం పెట్టుబడిదారీ విధానపు స్వభావం. యుద్ధం అనేది ఈ ప్రక్రియను నగ్నంగా చూపే ఒక రూపం మాత్రమే. చిన్న ఉత్ప త్తిదారులను కొల్లగొట్టడం, ఉమ్మడి ఆస్తులను కాజేయడం, చిన్న పెట్టుబడిదారులను దివాళా తీయించడం, ప్రభుత్వ ఆస్తులను స్వంతం చేసుకోవడం (కారుచౌకగా), ప్రైవేటీకరించడం లాంటివన్నీ దురాక్రమణ ప్రక్రియలోభాగాలే. పెట్టుబడిదారీ విధానంలో అంతర్గతంగా పెట్టుబడి కేంద్రీకరణ జరగడం అనేది ఈ ప్రక్రియలో ఒక భాగం మాత్రమే. మరో భాగం పెట్టుబడిదారీ యేతర రంగాలనుండి ఉత్పత్తి సాధనాలను బలవంతం గా గుంజుకోవడం. ఈ రెండు భాగాలనూ కలిపి మార్క్స్ 'ప్రాథమిక పెట్టుబడి సమీకరణ'గా పేర్కొన్నాడు. అందువల్ల దురాక్రమణ ద్వారా పెట్టుబడి పోగుచేసు కోవడంలో పెట్టుబడి కేంద్రీ కరణ, ప్రాథమిక సమీకరణ అనే రెండు రూపా లుంటాయి. ఈ రెండూ పెట్టుబడిదారీ విధానపు అంతర్గత లక్షణాలు. దురాక్రమణద్వారా పెట్టుబడి పోగుచేసుకోడానికి ఇతర తరహా ఒత్తిడు లతో పని జరగకపోతే చివరిగా ఉపయోగించే సాధనమే యుద్ధం. నయా–ఉదారవాద విధానంలో దురాక్రమ ణద్వారా పెట్టుబడిని పోగుబెట్టడం ముమ్మరం కావడంతో వర్ధమాన దేశాల్లో నిరుద్యోగం, పేదరికం, గ్రామీణ సంక్షోభం మరింత పెరిగి పోతాయి. యుద్ధం లేకుండానే దుర్భర పరిస్థితు లేర్పడతాయి. ఇక దీనికి యుద్ధం తోడయితే పరిస్థితులు మరింత దారుణంగా తయారవుతాయి. గ్రామీణ దుస్థితి కీ, ప్రజల రాజకీయ సాధికారతకూ పొసగదు. అందువల్ల నయా–ఉదారవాదం తప్పనిసరిగా ప్రజల ప్రజాతంత్ర హక్కులను హరించే కార్యక్రమం చేపడుతుంది. అభివృద్ధికి దోహదపడే పేరుతో ఈ పని జరుగుతుంది. ఉదాహరణకు 'అభివృద్ధి' పేరుతో కార్మికుల సమ్మెలను నిషేధించడం జరుగుతుంది. ప్రజలను వారి నివాసాలనుంచి వెళ్లగొట్టి వారి భూములను స్వాధీనం చేసుకో వడం 'అభివృద్ధి' పేరుతో జరుగుతుంది. ప్రభు త్వ వ్యయం తగ్గించడం, తద్వారా నిరుద్యోగానికి కారణం కావడం, ప్రజాసేవలను మాయం చేయ డం ఇవన్నీ 'అభివృద్ధి' పేరుతోనే జరుగుతాయి. ఒకవైపు 'ప్రజాస్వామ్యాన్ని' కాపాడే పేరుతో యుద్ధాలు చేస్తారు. మరోవైపు 'అభివృద్ధి' పేరుతో ప్రజాస్వామ్యాన్ని ఛిద్రం చేస్తారు.

ప్రస్తుతం అంతర్జాతీయ ఫైనాన్స్ పెట్టుబడి హయాంలోని పెట్టుబడిదారీ విధానపు క్రూరత్వా నికి సమాధానంగా ఉగ్రవాద ధోరణులు తలెత్తుతున్నాయి. ఈ రకమైన ప్రతిఘటనలు సత్ఫలితాలనివ్వవు. పైగా పరంపరగా సాగే హింసాకాండ రూపంలో ప్రజల కడగండ్లను మరింతగా పెంచుతాయి. ఇలాంటి విషాదకర పరిస్థితుల్లో ఈరోజు మనమున్నాము.

ఈ విషాదానికి ముగింపు చెప్పాలన్నా, మార్పుకోసం సరైన ప్రతిఘటనను తేవాలన్నా ప్రస్తుత పరిస్థితుల పట్ల సైద్ధాంతిక అవగాహన అవసరం. ఒక్క మార్క్సిజం మాత్రమే ఇలాంటి అవగాహనను అందించగలదు. ఇతర ఏ తరహా బూర్జువా సిద్ధాంతంగానీ, లేదా మతతత్వ ఉగ్రవాదంగానీ పరిష్కారాన్ని చెప్పే అవకాశం లేదు. ఎందుకంటే వారెవరూ పెట్టుబడిదారీ విధానపు స్వయంచాలక స్వభావాన్ని పట్టించు కోరు. వారు సహజంగానే వ్యవస్థలో బందీలుగా ఇరుక్కుపోయి వున్నారు.ప్రస్తుత పరిస్థితులలోంచి బయట పడా లంటే ప్రత్యామ్నాయ ఆస్తి సంబంధాల వ్యవస్థ– అంటే సోషలిజం ఒక్కటే మార్గం. అది అని వార్యంగా వస్తుందనుకోవడం సరికాదు. దాని కోసం కృషిచేయాలి. ఈనాటి దుస్థితిలోంచి ఎలా విముక్తి పొందాలి అనే ప్రశ్నకు సైద్ధాం తికంగా వెలుగు చూపేది ఒక్క మార్క్సిజం మాత్రమే. ❋

**కారల్ మార్క్స్ ద్వి శతజయంతి ప్రత్యేకం**

# మార్క్సిజం - కార్మికవర్గ అంతర్జాతీయత



రచయిత
ప్రముఖ మార్క్సిస్టు విశ్లేషకులు

**జాన్ బెల్లమీ ఫాస్టర్**

**మార్క్స్ విశ్లేషణ సూచించినట్లు, పెట్టుబడి దారీ ప్రపంచీకరణ చరిత్రకు ముగింపు కాదు. అదొక పరిణామం. అది తన అంతాన్ని తానే తెచ్చుకుంటుంది. తనను ఓడించే కార్మికవర్గ అంతర్జాతీయత సృష్టికి అదే కారణమవుతుంది.**

ప్రపంచీకరణను మొట్టమొదట విశ్లేషించిన వారిలో కారల్ మార్క్స్ ఒకరని సామాజిక శాస్త్రవేత్తలు అనేకమంది అంగీకరిస్తారు. అయితే పెట్టుబడిదారీ ప్రపంచీకరణకు సమాధానంగా కార్మికవర్గ అంతర్జాతీయతా వ్యూహాన్ని ప్రతిపాదించిన తొలివారిలో మార్క్స్ ఒకరన్న విషయం మరుగునపడింది. కార్మిక వర్గ అంతర్జాతీయతను నియంత్రించే రెండు కీలకాంశాలను మార్క్స్ పేర్కొన్నారు. ఒకటి అంతర్జాతీయ దోపిడీని గురించిన విశ్లేషణ. రెండు– జాతీయ, అంతర్జాతీయ స్వభావం గలకార్మికవర్గ ఉద్యమాభివృద్ధి. మొదటి కార్మిక వర్గ అంతర్జాతీయ సంస్థ రోజుల్లో మార్క్స్ వెల్లడించిన అభిప్రాయాలను పరిశీలిస్తే, ప్రస్తుత కాలంలో ఒక నూతన అంతర్జాతీయత నిర్మించడానికి ఉపయోగపడే సూచనలు దొరుకుతాయి.

**అంతర్జాతీయతకు మొదటి షరతు**

పెట్టుబడిదారీ విధానం వలసల ద్వారా ఆయా దేశాల ఆర్థిక, సాంఘిక అభివృద్ధికి తోడ్పడగలదని, ఆ విధంగా పెట్టుబడిదారీ వలస విధానం పురోగామి శక్తిగా వ్యవహరిస్తుందని మార్క్స్ భావించినట్లు కొందరి అభిప్రాయం. ఇది వాస్తవానికి వక్రీకరణ. ప్రపంచంలోని కొన్ని ప్రాంతాలలో సామాజిక వ్యవస్థలు ఏమాత్రం పురోగమనం లేకుండా ఘనీభవించిపోయాయని మార్క్స్ తీర్మానించాడనడంలో ఏమాత్రం సందేహం లేదు. ఈ పరిస్థితినే ఆయన ఆసియా తరహా ఉత్పత్తివిధానంగా పేర్కొన్నాడు. కాబట్టిఅలాంటి దేశాలలో బయటి నుండి చొరబడ్డ పెట్టుబడిదారీ విధానం అక్కడి స్తబ్ధతను భగ్నం చేసి విస్తారమైన అభివృద్ధి కవసరమైన పరిస్థితులు కల్పించడానికి దోహదపడింది. ఈ అంశాన్ని మార్క్స్ అనేకమార్లు ప్రస్తావించినప్పటికీ, ఆయా సమాజాలు భయంకరమైన పెట్టుబడిదారీ దోపిడీకి గురైన చరిత్రనూ, స్థానిక ప్రజాసమూహాల సామాజిక తిరుగుబాట్ల ఆవశ్యకతనూ తక్కువ చేయలేదు. అంతే కాదు, మార్క్స్ బాధితుల పక్షం వహించి వలస విధానాన్ని ఖండించడమేగాక పెట్టుబడిదారీ చొరబాటుకు స్థానిక విప్లవాలు తోడైనప్పుడు చారిత్రక పురోగతికి బాటలు వేస్తాయని– హెగెల్ 'చమత్కారతర్కాన్ని' ఉపయోగించి– ఆయన వాదించాడు. ఈ చారిత్రక పురోగతి యూరపుతో పోల్చితే మరింత సంక్లిష్టమైన, వైవిధ్యమైన రూపాలలో వుంటుందని కూడా సూచించాడు.

అయితే తన జీవితపు మలి రోజుల్లో అంటే 1860లలో పెట్టుబడి రచన తర్వాత ఆయన తన అభిప్రాయం మార్చుకున్నాడు. హెగెల్ 'చమత్కారతర్కం' వలస దేశాలకు వర్తించే విషయంలో ఆయన తీవ్ర సందేహాలు వ్యక్తం చేశాడు. వలస విధానం నుండి ఉత్పన్నమయ్యే శక్తులు వలస దేశాల అభివృద్ధికి భౌతిక పరిస్థితులను కల్పిస్తాయనే సూత్రాన్ని తిరస్కరించాలనే అభిప్రాయానికి వచ్చాడు. అంతేగాక, అంతర్జాతీయ దోపిడీ వల్ల పేద దేశాలు ధనిక దేశాలపై శాశ్వతంగా ఆధారపడే పరిస్థితులేర్పడటం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. దాని ప్రభావం కార్మికవర్గ అంతర్జాతీయత మీదపడుతుందని కూడా ఊహించాడు. ఐర్లాండులో వ్యవసాయ ఉత్పత్తి లోని మిగులు ఇంగ్లాండుకు తరలిస్తే ఇంగ్లాండులో పారిశ్రామిక ఉత్పత్తికి దాన్ని వినియోగించడాన్ని మార్క్స్ ప్రస్తావించాడు.

1881 నాటికి భారతదేశానికి సంబంధించి ఆయన ఇలా తీర్మానించాడు: "ఇంగ్లీషువాళ్లు రౌడీ యిజంతో సమిష్టి భూయాజమాన్యాన్ని బద్దలు కొట్టడం ద్వారా స్థానిక ప్రజలను ముందుకు తీసుకురావడానికి బదులు వెనక్కు నెట్టారు."

భారతదేశంలో బ్రిటిషు సామ్రాజ్యస్థాపన పాత సామాజిక సంబంధాల్ని బలహీనపర్చి, చారిత్రక ప్రగతి త్వరితంగావడానికి అవకాశం కల్పించింది. అదే సమయంలోసామ్రాజ్యవాదం భారత ప్రజలను అత్యంత నికృష్టమైన దోపిడీ పరిస్థితులలోకి నెట్టింది. బ్రిటీష్ వలసల్లో కల్లా పెద్దదైన భారతదేశంలో నాటి పరిస్థితుల గురించి 1881లో తాను వ్రాసిన లేఖలో మార్క్స్ ఇలా వివరించాడు.

"భారతదేశంలో బ్రిటిష్ ప్రభుత్వానికి తీవ్రమైన చిక్కులు రాబోతున్నాయి. ఇంగ్లీషువాళ్లు భారతీయుల నుండి అద్దెల రూపేణా గాని,స్వదేశీయులకంతగా ఉపయో గపడని రైల్వేల నుండి ఆదాయం రూపంలోగాని, ఆఫ్ఘన్ యుద్ధం, ఇతర యుద్ధాల ఖర్చుల రూపంలోగాని ఏటేటా గుంజుతున్న మొత్తం ఎంతంటే, భారతదేశంలోని మొత్తం 6 కోట్ల మంది వ్యవసాయ, పారిశ్రామిక కార్మికుల ఆదాయానికంటే ఎక్కువ! ఇదొక రక్తపిపాసతో జరుగుతున్న కార్యక్రమం. ఏటేటా కరువు తాండవిస్తోంది. ఇంత భయంకరమైన కరువునుయూరప్‌లో ఊహించను కూడా లేము".

పెట్టుబడిదారీ అంతర్జాతీయ విధానంలో ఇంత తీవ్రమైన దోపిడీ అంతర్భాగంగా వుంటుందన్న విషయాన్ని గుర్తించడమే నిజమైన అంతర్జాతీయతకు మొదటి షరతుగా వుంటుందని మార్క్స్ తాను అభివృద్ధిపరచిన విశ్లేషణలో చెప్పాడు. ఈ వాదనను ఆయన ప్రత్యేకించి ఐర్లాండుకు వర్తింపచేశాడు. 1870 జనవరిలో ఇంటర్నేషనల్ సాధారణ కౌన్సిల్ నుండి విడుదల చేసిన సర్క్యులర్‌లో మార్క్స్ ఇలా అన్నాడు. "పురాతన

**“జాతీయ, అంతర్జాతీయ పోరాటాలను పరస్పరా ధారంగా ఐక్యం చేయాల్సిన ఆవశ్యకత రెండవ షరతు. మార్క్స్ నాయకత్వ పాత్ర వహించిన మొదటి ఇంటర్నేషనల్ (అంత ర్జాతీయ కార్మిక సంస్థ)కు చారిత్రక మూలాలు 1859లో లండన్ కార్మికుల జనరల్ సమ్మెలో ఏర్పడ్డాయి. 1857-58 నాటి ఆర్థిక సంక్షో భానికి ప్రతిస్పందనగా ఈ సమ్మె జరిగింది. అదే సమ యంలో విప్లవాత్మకమైన ట్రేడ్ యూనియన్‌తత్వం ఆవిర్భవిం చడం కూడా సమ్మెకు దోహదపడింది.”**



మొదటి ఇంటర్నేషనల్ సమావేశం

రోమ్‌లో ఒకనాడు పెద్దఎత్తున జరిగిన క్రమమే ఈనాడు ఇంగ్లాండులో పునరావృతం అవుతున్నది. మరొక జాతిని బానిసబంధాల్లో ఇరికించే జాతి తన సంకెళ్లను తనే తయారు చేసుకుంటుంది”. నిజానికి 1870లోనే ఏప్రిల్ నెలలో ఆయన ఇంగ్లాండ్ కార్మికులనుద్దేశించి రాసిన లేఖలోఇలా అన్నాడు. “ఐర్లాండ్ జాతీయ విముక్తి, ఏదో న్యాయానికి సంబంధించిన సమస్యో, మానవతావాదానికి సంబంధించిన సమస్యో కాదు. మీ స్వీయ సామాజిక విముక్తి కది అత్యంత అవసరం.”

**అంతర్జాతీయతకు రెండవ షరతు**

జాతీయ, అంతర్జాతీయ పోరాటాలను పరస్పరాధారంగా ఐక్యం చేయాల్సిన ఆవశ్యకత రెండవ షరతు. మార్క్స్ నాయకత్వ పాత్ర వహించిన మొదటి ఇంటర్నేషనల్ (అంత ర్జాతీయ కార్మిక సంస్థ)కు చారిత్రక మూలాలు 1859లో లండన్ కార్మికుల జనరల్ సమ్మెలో ఏర్పడ్డాయి. 1857-58 నాటి ఆర్థిక సంక్షో భానికి ప్రతిస్పందనగా ఈ సమ్మె జరిగింది. అదే సమయంలో విప్లవాత్మకమైన ట్రేడ్ యూని యన్‌తత్వం ఆవిర్భవించడం కూడా సమ్మెకు దోహదపడింది. అయితే అమెరికన్ అంతర్యుద్ధ కాలంలో వచ్చిన పత్తి కొరత, దానివల్ల బ్రిటిష్ వస్త్ర పరిశ్రమలు దెబ్బతినడం మరింత ప్రాధాన్యం గల విషయం. బ్రిటిష్ పరిశ్రమల్లో వస్త్ర పరిశ్రమలది కీలకస్థానం. దీర్ఘకాలం ముడి సరుకు అందకపోవడం వల్ల ఏర్పడ్డ కష్టనష్టాలు కార్మికుల నెత్తిపైపడ్డాయి. ఆ కాలంలో బ్రిటన్ దిగుమతి చేసుకొనే పత్తిలో 80 శాతం అమెరికా నుండే వచ్చేది. అమెరికా లో ఉత్తరాదిన కాన్ఫెడర్ట్ నౌకలను దిగ్బంధిం చడంతో బ్రిటిష్ వస్త్ర పరిశ్రమకు ముడి సరుకు కొరత ఏర్పడింది. బడా పారిశ్రా మిక వేత్తల గోదాములలో పత్తి నిల్వలుండటం వల్ల వారు పెద్దగా ఇబ్బంది పడకపోయినా, చిన్న ఉత్పత్తి దారులు దెబ్బతిన్నారు. ఒక్కసారిగా ముడిసరుకు ఆగిపోవడంతో పరిశ్రమ సంక్షోభంలో పడి పోయింది. లాంక్‌షైర్ పత్తి పరిశ్రమలో పూర్తికాలపు కార్మికులు 1861 నవంబరులో 5,33,950 మంది వుంటే 1862 నవంబరు నాటికి 1,03,200కు తగ్గిపోయారు.

మొదటి ఇంటర్నేషనల్ స్థాపనకు కీలకమైన ఈ చారిత్రక నేపథ్యాన్ని గమనంలో ఉంచుకొని మార్క్స్ పెట్టుబడి మొదటి వాల్యూం ముందు మాటలో ఇలా అన్నాడు. ”18వ శతాబ్దంలో అమెరికా స్వాతంత్ర్య పోరాటం యూరప్ మధ్య తరగతికి ప్రమాద ఘంటికలు మోగించినట్లే 19వ శతాబ్దంలో అమెరికన్ అంతర్యుద్ధం యూరపు కార్మిక వర్గానికి ప్రమాద హెచ్చరిక చేసింది.”

శ్రామికవర్గ నిర్మాణానికి జాతీయ దృక్పథం తోపాటు అంతర్జాతీయ దృక్పథం కూడా వుండా లని 1860లలో యూరపు కార్మికవర్గం గుర్తిం చింది. 1862-63 సంవత్సరాలలో మాంచెస్టర్ నుండి లండన్ వరకు కార్మికులు అనేక సమా వేశాలు జరిపి బ్రిటిష్ ప్రభుత్వం అమెరికా దక్షిణ భాగంలోని బానిస విధానానికి మద్దతుని వ్వడాన్ని నిరసించారు. ఆవిధంగా అమెరికన్ అంతర్యుద్ధంలో సైనిక జోక్యం చేసుకోవాలన్న ప్రధాని లార్డ్ పామెర్‌స్టన్ ప్రయత్నాలను అడ్డుకో గలిగారు. కార్మికులు తీసుకున్న ఈ వైఖరి వల్ల వారి తక్షణ ఆర్థిక ప్రయోజనాలు దెబ్బ తిన్న ప్పటికీ వెనుకాడలేదు. ఈ సందర్భంలో బ్రిటిష్ కార్మికుల అంతర్జాతీయ స్ఫూర్తికి మార్క్స్ ముగ్ధుడై నాడు. ఈ సంఘటన గురించి మార్క్స్ 1863లో ఏంగెల్స్‌కు రాసిన ఉత్త రంలో ఇలా అన్నాడు. “కార్మికవర్గ చరిత్రలో ఇది ముందెన్నడూ జరగని సంఘటన”. లండన్ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ 1863 మార్చిలో జరిపిన బహిరంగ సభలో మార్క్స్ స్వయంగా పాల్గొన్నాడు. ఆ సభలో లండన్ నైపుణ్య కార్మికులు అమెరికాలో బానిస త్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న యుద్ధానికి మద్ద తును ప్రకటించడంతోపాటు కాన్ఫెడరసీకి మద్దతుగా బ్రిటన్ జోక్యం చేసుకోవడాన్ని ప్రతిఘటిస్తామని కూడా తీర్మానించారు. ఆ సమావేశం మొదటి ఇంటర్నేషనల్ స్థాపనకు పునాది అయింది. ఆ విధంగా మొదటి ఇంటర్నే షనల్ ఒక జాతీయ సంక్షోభం నుండి గాక, అంతర్జాతీయ కార్మిక సంఘీభావంతో కూడిన ఒక చారిత్రాత్మక చర్య నుండి ఉద్భవించింది. అమెరికా ఉత్తరభాగంలోని ప్రజలు వారి వంతుగా, ఇంగ్లీషు కార్మికవర్గ సంఘీ భావానికి కృతజ్ఞతగా, ఇబ్బందులకు గురవుతున్న బ్రిటిష్ కార్మికులకు ఓడలనిండా నిత్యావసరాలను సహాయంగా పంపారు.

తరవాత జరిగిన కొన్ని సంఘటనలు ఇంటర్నేషనల్ స్థాపనకు తక్షణ కారణ మన్న మాట వాస్తవమే. యూరపు కార్మికులు ఇటలీ, పోలండ్ విముక్తి ఉద్యమాలకు మద్దతు ప్రకటిం చడం ఈ ఘటనల్లో ఒకటి. అన్నింటికీ మించి బ్రిటిష్ ట్రేడ్ యూనియనిజంపై జరిపే పోరాటం లో పెట్టుబడిదారులు ఫ్రాన్స్, బెల్జియం, జర్మనీల నుండి సమ్మె విచ్ఛిన్నకులను దిగుమతి చేసుకో డానికి చేసిన ప్రయత్నం ఇంటర్నేషనల్ ఏర్పాటు కు తక్షణ కారణమైంది. ఇవన్నీ ఉన్నప్పటికీ బ్రిటిష్ కార్మికవర్గం అమెరికన్ అంతర్యుద్ధంపై తీసుకున్న వైఖరి, అంతర్జాతీయ స్ఫూర్తి... ఇవీ ఇంటర్నేషనల్ ఏర్పాటుకు దారితీసిన అతి

ముఖ్యమైన చారిత్రక పరిణామాలుగా మార్క్స్ భావించాడు.

1864 అక్టోబరులో మొదటి ఇంటర్నేషనల్ లో ప్రారంభోపన్యాసం చేస్తూ మార్క్స్, "పెట్టుబడి విశ్వవ్యాప్త దోపిడీని ఎదిరిస్తూ ఒక స్వతంత్ర, కార్మికవర్గ విదేశాంగ విధానం ఏర్పడాల్సిన ఆవశ్యకత" గురించి చెప్పాడు. దీనికి ఇంగ్లీష్ కార్మికుల చర్యలను ఉదాహరణగా చూపాడు. ఇంగ్లీషు కార్మికుల అంతర్జాతీయ స్ఫూర్తి మనమీ ఆవశ్యకతను గుర్తించేలా చేసింది. ప్రపంచ వ్యాప్తంగా కార్మికుల విముక్తి జరగాలంటే సంకుచిత జాతీయ దురభిమానాల ఉచ్చులో వారు పడ కూడదు. ప్రజల ప్రాణాలను, ఆస్తుల ను హరించే దుర్మార్గ యుద్ధాలకు దారితీసే విదేశీ విధానానికి లొంగకూడదు. అమెరికాలో బానిసత్వాన్ని కొనసాగించే ప్రయత్నానికి మద్ధతుగా పశ్చిమ యూరప్ యుద్ధంలోకి దిగిఉ ంటే ఎంతో నష్టం జరిగేది. అలా ఊబిలో దిగ కుండా యూరపును కాపాడింది. పాలక వర్గాలు కాదు. వీరి కుతంత్రాలను, ధీరోదాత్తంగా ఎదిరించిన కార్మికవర్గం! దానివల్ల మన కర్థమవుతున్నదేమిటి?

అంతర్జాతీయ రాజకీయాలను కూలంకషం గా అర్థం చేసుకొని వాటిపై అదుపు సాధించా లని చరిత్ర కార్మికవర్గానికి బోధిస్తోంది. అంతే కాదు వారి వారి దేశాల ప్రభుత్వాల దౌత్య చర్యలను జాగ్రత్తగా గమనించాలని, అవసర మైన సందర్భాల్లో ఆ చర్యలను నిలువరిం చాలని, సాధారణ నైతిక, న్యాయ సూత్రాలు అంతర్జాతీయ సంబంధాల విషయంలో అమ లు జరిగేలా పోరాడాలని, ప్రభుత్వాల చర్యలను అడ్డుకోవడం సాధ్యం కాని సందర్భాలలో కనీసం నిరసననైనా వ్యక్తం చేయాలనీ చరిత్ర బోధిస్తోం ది. ఆ విధంగా ఒక సక్రమమైన విదేశాంగ విధానం కోసం పోరాటం, కార్మికవర్గ విముక్తికై జరిగే సార్వత్రిక పోరాటంలో భాగంగాఉండాలి.

**ప్రపంచకార్మికులారా ఏకంకండు!**

అమెరికన్ అంతర్యుద్ధ కాలంలో యూరపు కార్మికులు తీసుకున్న ధీరోదాత్త వైఖరిని ప్రశంసిస్తూ 1864 నవంబరులో అబ్రహాం లింకన్‌కు ఇంటర్నేషనల్ తరపున ఒక ఉత్తరం రాస్తూ మార్క్స్ ఇలా అన్నాడు. "ఆర్కిటిక్ సముద్రానికవతల (అమెరికాలో) జరుగుతున్న (బానిసత్వానికి వ్యతిరేకంగా) పోరాట ఫలితంపై తమ గత విజయాలు, భవిష్యత్ ఆశలు ఆధార పడి ఉన్నాయని కార్మికులు గ్రహించారు. పత్తి సంక్షోభం వల్ల వచ్చిన కష్టాలను ఎంతో సహనం తో భరించారు. ఇంగ్లండులోనే కాకుండా యూరపులోని అనేక ప్రాంతాల కార్మికులు ఒక మంచి ఆశయం కోసం తమవంతు పాత్ర నిర్వహించారు. యూరపు కార్మికులు తమ మద్ధతును అమెరికా దక్షిణ ప్రాంతాలలోని బానిసలకే కాదు, ఉత్తర భాగంలోని కార్మికు లకు (తెల్లజాతికి) కూడా అందించారు. నల్ల జాతీయుల బానిసత్వాన్ని వ్యతిరేకించకుండా కార్మికులకు నిజమైన విముక్తి సాధించే బాటలో ముందుకు సాగలేమని అమెరికా తెల్లజాతి కార్మికులు అప్పటికే గ్రహించారు. బానిస వ్యవస్థ తో కలగలిసిన పెట్టుబడిదారీ సమాజంలో తెల్ల జాతి పెట్టుబడిదారుల మాటల్లోని బూటకాన్ని అర్థం చేసుకున్నారు. అమెరికా ఉత్తర భాగం లోని శ్రామిక ప్రజానీకమే అభివృద్ధి నిరోధక బానిస విధానాన్ని సముద్రంలోకి తోసేయా లని గట్టిగా పట్టుపట్టింది"

"సమ్మెలు, లాకౌట్ల సందర్భాలలో ఆందోళన చేస్తున్న కార్మికులకు వ్యతిరేకంగా విదేశీ కార్మికులను ఒక సాధనంగా వాడుకోవడానికి పెట్టుబడిదారులెప్పుడూ సిద్ధంగా ఉంటారు. వారి కుట్ర నెదుర్కోవడమనేది ఇంటర్నే షనల్ ప్రధానఉద్దేశ్యాలలో ఒకటి కావాలి". జాతీయ హద్దు లకు పరిమితమైతే కార్మికవర్గ పోరాటాన్ని ముందుకు తీసు కెళ్లడం కష్టమని మార్క్స్ అన్నాడు."

ప్రపంచ కార్మిక ఐక్యత అంటే ఒకదేశంలోని కార్మికవర్గం మరొక దేశంలోని విప్లవ కార్యక్ర మాలకు అండదండలీయడమొక్కటే కాదు, బూర్జువావర్గం తన ఆర్థిక ప్రయోజనాల కోసం ఒక ప్రాంతపు కార్మి కులపై మరొక ప్రాంతపు కార్మికులను పోటీగా నిలిపి విభేదాలు సృష్టించే పరిస్థితిని కూడా ఎదుర్కోవాలి. కార్మికుల పోరాలను నిర్వీర్యం చేయడం కోసం విదేశీ కార్మికులను దిగుమతి చేసే విధానాన్ని మొదటి ఇంటర్నేషనల్‌లో ఒక ముఖ్యమైన చర్చనీయాం శంగా తీసుకున్నారు. ఇంటర్నేషనల్ ప్రతినిధుల నుద్దేశించి తాను తయారు చేసిన పత్రంలో మార్క్స్ ఇలా అన్నాడు. "సమ్మెలు, లాకౌట్ల సందర్భాలలో ఆందోళన చేస్తున్న కార్మికులకు వ్యతిరేకంగా విదేశీ కార్మికులను ఒక సాధనంగా వాడుకోవడానికి పెట్టుబడిదారులెప్పుడూ సిద్ధంగా ఉంటారు. వారి కుట్ర నెదుర్కోవడ మనేది ఇంటర్నేషనల్ ప్రధానఉద్దేశ్యాలలో ఒకటి కావాలి". జాతీయ హద్దులకు పరిమితమైతే కార్మికవర్గ పోరాన్ని ముందుకు తీసుకెళ్లడం కష్టమని మార్క్స్ అన్నాడు. కార్మికవర్గం జాతీయ సరిహద్దుల్లో కుదించుకుపోతే విశ్వవ్యాప్తంగా విస్తరించిన పెట్టుబడిదారీ విధానాన్ని ఎలా ఎదిరించగలదని ఆయన ప్రశ్నించాడు. పెట్టు బడి, తన అదనపు విలువను (కొన్ని సందర్భాల్లో పిల్లల రక్తాన్ని కూడా పెట్టుబడిగా మార్చి) విదేశాలకు ఎగుమతి చేసి, అక్కడ పెట్టు బడులు పెట్టి దోపిడీ ప్రక్రియను కొనసాగిస్తూ వుంటుంది. ఇంకా హీనమైన పరిస్థితులలో కూడా దోపిడీ సాగుతూ వుంటుంది. (పెట్టు బడి, మొదటి భాగం, 31వ అధ్యాయం) ఈ పరిస్థితులలో కార్మికులు, ప్రపంచవ్యాప్త పోరాల్లో చేరటం తప్పనిసరి అవుతుంది. అయితే మార్క్స్ అంతర్జాతీయ సౌభ్రాతృత్వానికివ్వాల్సిన ప్రాధా న్యం ఇస్తూనే ఈ సౌహార్ధత జాతీయ స్థాయిలో, జాతీయ పరిస్థితుల్లో, ఆయా ప్రాంతా లలో దోపిడీకి సంబంధించిన భౌతిక పరిస్థితు లపై ఆధారపడి మాత్రమే నిర్మితమవు తుందని చెప్పాడు. ఆయా దేశాల రాజ్యవ్యవస్థ లపై గురి పెట్టిన జాతీయ కార్మికోద్యమం, అంతర్జాతీ యతకు పునాదిగా వుండాలని మార్క్స్ చెప్పాడు.

1875లో రాసిన "గోథా కార్య క్రమంపై విమర్శ"లో మార్క్స్ ఇలా అన్నాడు. "పోరాట పటిమ సాధించాలంటే కార్మికవర్గం మొదట తానొక వర్గంగా నిర్మాణం కావాలి. తన దేశమే తక్షణ పోరాటరంగంగా ఎంచుకోవాలి." 'కమ్యూ నిస్టు మ్యానిఫెస్టో'లో పేర్కొన్నట్లు, ఇంతవరకు పోరాటం యొక్క జాతీయత 'రూపం'లోనే వ్యక్తమయింది కాని 'సారం'లో వ్యక్తం కాలేదని మార్క్స్ చెప్పాడు. ఈనాడు ఒక దేశపు రాజ్యవ్యవస్థ ఎలా వుంది? జర్మన్ సామ్రాజ్యాన్ని ఉ దాహరణగా తీసుకుంటే అది ఆర్థిక రంగంలో ప్రపంచ మార్కెట్ చట్రంలో ఇమిడి ఉంది. కాని రాజకీయంగా రాజ్యాల వ్యవస్థ అనే చట్రంలో ఇమిడి ఉంది. జర్మన్ వ్యాపారమంటే అందులో విదేశీ వ్యాపారం ఇమిడి ఉందని ప్రతి జర్మన్ వ్యాపారస్తుడికీ తెలుసు. ఈ అంతర్జాతీయ విధానంలోనే బిస్మార్క్ యొక్క ఖ్యాతి ఇమిడి ఉంది.

ఒక కార్మికోద్యమాన్ని నిర్మించాలంటే, అది మొదట జాతీయ రూపంలో ప్రారంభం కావాలి.

**"ఈ సిద్ధాంతం కార్మికవర్గ అంతర్జాతీయతకు స్పష్టమైన రూపం ఇవ్వలేదు. జాతీయ పోరాటా లను, అంతర్జాతీయతతో మిళితం చేయాలనే అంశాన్ని విస్మరించింది. కార్మికోద్యమం తొలుత స్థానిక భౌతిక పరిస్థితుల నుండి ఆవిర్భవించి, క్రమేణా ప్రపంచవ్యాప్త స్థాయినందుకోవాలి. పెట్టుబడిదారీ విధానం ప్రపం చీకరణ జరుగుతున్నట్లే కార్మిక ఉద్యమం కూడా ప్రపంచీకరణ రూపం తీసుకోవాలి."**

స్వదేశంలోని రాజ్యవ్యవస్థ నెదుర్కోవాలి. తన తక్షణ పోరాట రంగంలో ప్రారంభం కావాలి. అయితే ఆయా జాతీయ పోరాటాలు ఒక అంతర్జాతీయ ఉద్యమాన్ని నిర్మించాలి. ప్రపంచ బూర్జువాలంతా కూటమిగా తయారై స్వేచ్ఛా వాణిజ్య ప్రయత్నాలు చేస్తున్నట్లే, ప్రపంచ కార్మిక వర్గం అంతర్జాతీయ కార్యక్రమాలు చేపట్టాలి. గోథా కార్యక్రమంలో జర్మన్ కార్మిక వర్గపు అంతర్జాతీయ కర్తవ్యాలను గురించి ఒక్కటంటే ఒక్కమాట కూడా లేదని మార్క్స్ విమర్శించాడు.



విప్లవంలో విజయం సాధించిన అనంతరం బీజింగ్‌లోకి ప్రవేశిస్తున్న ఎర్ర సైనికులు

కార్మికులు తమ అంతర్జాతీయ కర్తవ్యాలలో భాగంగా తమ పెట్టుబడిదారీ వ్యవస్థ వెలుపల వున్న ప్రాంతాల ప్రజల పోరాటాలను గమనం లోకి తీసుకోవాలని మార్క్స్, ఎంగెల్స్‌లు భావిం చారు. పెట్టుబడిదారీ సంబంధాలు ప్రపంచం లోని కొన్ని వెనుకబడ్డ ప్రాంతాల్లో ప్రవేశించడంతోజాతీయప్రతిఘటనలు మొదలయ్యాయి. 1856లో మొదలైన చైనీయుల ప్రతిఘటన గురించి ఎంగెల్స్ ఇలా అన్నాడు. "అది ఒకప్రజా మద్దతు గల యుద్ధం. జాతీయ దురభిమానం, మూర్ఖత్వం, అజ్ఞానం, అనాగరికతలతో కూడిన చైనీస్ జాతీయతను కాపాడుకోవడానికి చేసిన యుద్ధమయితే కావచ్చు. కాని అది నిస్సందేహంగా ప్రజాబలం గల పోరాటం". ఫ్రెంచి సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా ఆల్జీరియన్ జాతీయ విముక్తి పోరాటాన్ని నడిపిన అబ్ద్-ఎల్-కాదర్ ధైర్య సాహసాలను ఎంగెల్స్‌ఎంతో మెచ్చుకున్నాడు. మార్క్స్, ఎంగెల్స్‌లు సాంఘిక, ఆర్థికాభివృద్ధికి ఎంతో ప్రాధాన్యతనిచ్చినా, నాగరికంగా వెనుకబడి ఉన్న సమా జాలను విమర్శించినా, ఆయా ప్రాంతాలలో జరిగిన జాతీయ ప్రతిఘటనా పోరాటాల చారిత్రక, సాంస్కృతిక ప్రాముఖ్యాన్ని ప్రశంసించారు. జాతుల అణచివేత, వలస విధానాలకు వ్యతిరేకంగా తిరుగుబాట్లు మరింత ముమ్మరం కానున్నాయని వారు స్పష్టంగా చెప్పారు. ఈ తిరుగుబాట్లు ప్రపంచ వ్యాప్తంగా జాతీయ స్థాయిలోనూ, అంతర్జాతీయంగానూ కార్మికోద్యమాలు అభివృద్ధి చెందడానికి సహాయపడతాయని కూడా వారు చెప్పారు. శ్రామికుల విముక్తికి తెల్లతోలా, నల్లతోలా అనే తేడాలుండవని మార్క్స్ 'పెట్టుబడి' గ్రంథంలో చెప్పారు. ఈ విషయం అమెరికన్ అంతర్యుద్ధం స్పష్టం చేసిందన్నారు.

మార్క్స్ దృష్టిలో కార్మికవర్గ జాతీయ నిర్మాణం, అంతర్జాతీయ నిర్మాణం ఒక విధమైన గతితార్కిక సంబంధంలో వుంటాయి. ఈ రెండింటిలో దేన్ని నిర్లక్ష్యం చేసినా మొత్తం కార్మికోద్యమానికి విఘాతం కలుగుతుంది. ఒక స్పష్టమైన రూపం లేని (గోథా కార్యక్రమంలో చెప్పినట్లు) 'సర్వమానవ సౌభ్రాతృత్వం' అనే సిద్ధాంతాన్ని ఆయన తీవ్రంగా ఖండించాడు. ఈ సిద్ధాంతం కార్మికవర్గ అంతర్జాతీయతకు స్పష్టమైన రూపం ఇవ్వలేదు. జాతీయ పోరాటాలను, అంతర్జాతీయతతో మిళితం చేయాలనే అంశాన్ని విస్మరించింది. కార్మికోద్యమం తొలుత స్థానిక భౌతిక పరిస్థితుల నుండి ఆవిర్భవించి, క్రమేణా ప్రపంచవ్యాప్త స్థాయినందుకోవాలి. పెట్టుబడిదారీ విధానం ప్రపంచీకరణ జరుగుతున్నట్లే కార్మిక ఉద్యమం కూడా ప్రపంచీకరణ రూపం తీసుకోవాలి. అయితే ప్రాపంచిక రాజకీయ దృక్పథం పేరుతో జాతీయ, స్థానిక పోరాటాలను విస్మరించి, విశ్వమానవుల కోసం ముందుకు దూకాలనేవాదనను మార్క్స్ తిరస్కరించాడు.

జాతుల గురించి మార్క్స్ రచనలను విశ్లేషిస్తూ సాలమన్ ఫ్రాంక్ బ్లూమ్ రాసిన గ్రంథం(ది వరల్డ్ ఆఫ్ నేషన్స్: ఎ స్టడీ ఆఫ్ ది నేషనల్ ఇంప్లికేషన్స్ ఇన్ వర్క్స్ ఆఫ్ కార్ల్ మార్క్స్-1941)లో ఇలా అన్నారు.

" అంతర్జాతీయత అనేక రూపాల్లో వుంది. మార్క్స్ ఆమోదించిన అంతర్జాతీయత ప్రకారం అనేక వైవిధ్యభరిత సమాజాల ఉనికిని పరిగణనలోకి తీసుకోవాలి. ప్రత్యేక సమాజాల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలి. మార్క్స్ తాను దర్శించిన ప్రపంచంలో తననొక విశ్వమానవుడిగా భావించలేదు. కాని ఆయన ఆలోచనలో విశ్వమానవతత్వానికి సంబంధించిన లక్షణాలుంటాయి. ఆయన ఒక అంతర్జాతీయవాది. పరస్పరం సహకరించుకునే అంతర్జాతీయ సంబంధాలు గల వ్యవస్థ రావాలని ఆయన వాదిస్తాడు. ప్రత్యేకించి ఆ వ్యవస్థ అగ్రరాజ్యాల మిత్రత్వం, ఆయా రాజ్యాలలో అంతర్గతంగా పొందికైన సామాజిక నిర్మాణాల ద్వారా ఏర్పడాలని కూడా ఆయన భావన"

మార్క్స్ చిన్న సంకుచిత సమాజాన్ని తిరస్కరించడంతో పాటు అస్పష్టమైన, నైరూప్యమైన విశ్వ సమాజాన్ని కూడా తిరస్కరించాడు. ఒకే ఉత్పత్తి విధానంలో రకరకాలైన స్థానిక భేదాలుండటాన్ని ఆయన గమనించాడు. ఆయన ఊహించిన సోషలిస్టు ప్రపంచంలో కొద్ది సంఖ్యలో అభివృద్ధి చెందిన దేశాలూఉంటాయి.

మార్క్స్ ప్రతిపాదించిన సోషలిస్టు అంతర్జాతీయత ఒక విధమైన విశ్వసమాన త్వం ప్రాతిపదికగా వుంటుంది. ఇది జాతీయ పోరాటాల సమన్వయం ద్వారాను, ఎక్కువ తక్కువ తేడాల్లేని బహు జాతుల సమాజాల నిర్మాణం ద్వారాను ప్రభవిస్తుంది. 'అస్పష్టమైన నైరూప్యమైన విశ్వసమాజం' మాత్రం పెట్టుబడిదారీ విధానపు ఆశయమే. ఐజాజ్ అహ్మద్ మాటల్లో చెప్పాలంటే ఈ రకమైన సమాజానికి జాతుల సమానత్వం పట్టదు. దానికి కావలసిందల్లా దోపిడీ పరిధి విస్తరించడమే. స్వేచ్ఛా వ్యాపారం

గురించి 1848లోనే మార్క్స్ ఒక ప్రసంగంలో ఇలా అన్నాడు: "విశ్వవ్యాప్త దోపిడీకి విశ్వ మానవ సౌభ్రాతృత్వం అని పేరు పెట్టారంటే అది బూర్జువా వర్గం బుర్రలోంచి వచ్చిన ఆలోచనకాక మరేమిటి? విశృంఖలమైన పెట్టుబడి దారీ పోటి ఒక దేశంలో సృష్టించే భీభత్సం, వినాశనం, మరింత పెద్దఎత్తున ప్రపంచ మార్కెట్‌లో దర్శనమిస్తుంది''

ఈ విశృంఖలతను వ్యతిరేకించే సోషలిస్టు అంతర్జాతీయత, తన మొదటి కర్తవ్యంగా పెట్టుబడిదారీ ప్రపంచీకరణను తిరస్కరించాలని మార్క్స్ చెప్పాడు. పెట్టుబడి ప్రధాన కేంద్రం (నాటి బ్రిటన్) ప్రధానంగా ధనిక దేశాల్లో ఉంటుంది. అక్కడ అది వ్యవస్థకు కేంద్రంగా ఉంటూ కింది స్థాయిలో పేద, వ్యవసాయ దేశాల్లోని ప్రజలు సృష్టించిన అదనపు విలువను కూడా రంగంలోకి తీసుకువచ్చి సంపదను సృష్టించే అనుబంధ కేంద్రాలు ఏర్పాటు చేస్తుందని మార్క్స్ వివరించాడు. అందువల్ల సామ్రాజ్య వాదాన్ని వ్యతిరేకించకుండా నిజమైన అంతర్జాతీయ వాదం వుండదని చెప్పాడు.

**పెట్టుబడిదారీ ప్రపంచీకరణకు వ్యతిరేకంగా నేడు నడుస్తున్న పోరాటం**

1852లో మార్క్స్ ఒక మిత్రుడికి లేఖ రాస్తూ ''రానున్న కాలంలో దేశాల మధ్య ప్రయాణకాలాలు తగ్గిపోతాయి. ప్రపంచం ఇంత చిన్నదా అని ముందు తరాల వారు భావిస్తారు" అన్నాడు.

పెట్టుబడి విశ్వవ్యాప్తమయ్యే ధోరణి గురించి 19 శతాబ్దంలోనే చెప్పిన మార్క్స్ ఆ ప్రక్రియను నడిపించే నిబంధనలను గుర్తించటమేగాక దాన్ని నిలువరించగల సోషలిస్టు అంతర్జాతీయతను నడిపించే నియమాలను కూడా ప్రతిపాదించాడు. నేటి ప్రపంచంలో మరింతగా అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ ప్రపంచీకరణను మనం అర్థం చేసుకోవడానికి ఆనాడే మార్క్స్ ప్రతిపాదించిన నియమాలు కీలకంగా వుంటాయి.

ప్రస్తుత ప్రపంచంలో – అభివృద్ధి చెందిన సామ్రాజ్యవాద విధానంలో – పెట్టుబడి కేంద్రీకరణ, గుట్టలుగా పేరుకుపోవడం జరుగుతున్న సందర్భంలో బ్రిటిష్ పాలనా కాలంలో భారత దేశంలో జరిగిన భయంకర దోపిడీ, కరువు కాటకాలు అదృశ్యం కాకపోగా మరింత తీవ్రమైన, విస్తృతమైన, విశ్వవ్యాప్త రూపాలు తీసుకుంటున్నాయి. వెనుకబడ్డ దేశాల నుండి చమురు కాక ఇతర ప్రాథమిక సరుకుల ఎగుమతులకు సంబంధించిన షరతులు వాటికి నష్టదాయకంగా వుంటున్నాయి. 1980–91 మధ్య వెనుకబడ్డ దేశాలు 29,000 కోట్ల డాలర్లు నష్టపోయాయి. 1991లో 6000 కోట్ల డాలర్ల నష్టం వచ్చింది. ప్రపంచబ్యాంకు ఆర్థికవేత్తల లెక్కల్లో 1986లో ఏర్పడ్డ సంక్షోభం 1932 లోని డిప్రెషన్‌ను మించి పోయింది.

**"అయితే రాజ్యవ్యవస్థ నడవాలంటే ప్రపంచ పెట్టుబడి దారీ వ్యవస్థ అవసరం మాత్రం లేదు. అంటే రాజ్యాల వ్యవస్థ ప్రపంచ మార్కెట్‌లోని దోపిడీని నిర్మూలించగలదు. ఎప్పుడు? కింది స్థాయిలో జరిగే వర్గపోరాటాలు రాజ్యాల వ్యవస్థలనే మార్చివేసినప్పుడు ఈ పని జరుగుతుంది. అంటే ప్రపంచ మార్కెట్ వ్యవస్థను నాశనం చేయాలంటే కిందిస్థాయిలో రాజ్యాల వ్యవస్థను మార్చేయాలన్నమాట."**

ఈ పరిస్థితులే పేదరికం పెచ్చరిల్ల డానికి, మూడవ ప్రపంచదేశాలు రుణగ్రస్తం కావడానికి గల కారణాలను వివరిస్తాయి. ప్రపంచంలో 83 కోట్ల మంది అర్థాకలితో మాడుతున్నారని ఐక్యరాజ్యసమితికి చెందిన ఆహార, వ్యవసాయ సంస్థ తెలిపింది (ఎకానమిస్ట్, మార్చి 25, 2000). అదే సమయంలో ప్రపంచ ఆహార ధాన్యాల నిల్వలు ప్రపంచ ప్రజల అవసరాలకు మించి ప్రతి ఏటా వుంటున్నాయి. ఇంత విచిత్రమైన పరిస్థితి సామ్రాజ్యవాద పెత్తనం వల్లనే సాధ్యం. లాభం కోసం కోట్లాది మందిని ఆకలితో మాడ్చడమే సామ్రాజ్యవాద న్యాయం!

మనలో ఈ మధ్య కొంతమంది చెబుతున్నారు "ఈ పరిస్థితులు దురదృష్టకరమే, కాని వికసిస్తున్న ప్రపంచీకరణలో వీటినొక భాగంగా తీసుకోవాలి. దీన్ని ఒక దేశం మరొకదేశాన్ని దోచుకునే అంతర్జాతీయ దోపిడీతో పోల్చకూడదు". అంతేకాదు ఈ మేధావులింకా ఇలా చెబుతున్నారు. "ఈ విషాదకరమైన పరిస్థితికి అభివృద్ధిలో వెనుక బడటం, అధిక జనాభా, సమర్థమైన పాశ్చాత్య తరహా ప్రభుత్వాలు లేకపోవడం కారణాలు". దీన్ని ఆర్థిక సమస్యగా పరిగణించి పెట్టుబడి చలనాన్ని నియంత్రించ డానికి ప్రయత్నించే దేశాలకు వీరేం చెబుతున్నారు? "మీరు పెట్టుబడి రూపంలో వస్తున్న బహుమతిని కాలదన్నుకుంటున్నారు". అంతే కాదు ఏమాత్ర మైనా మార్కెట్‌లో జోక్యం చేసుకోవడానికి కొన్ని దేశాలు చేసే ప్రయత్నాలు కూడా నిరుపయోగమని ఆక్షేపిస్తున్నారు. ప్రపంచీకరణ సిద్ధాంతంలో ఒక ముఖ్య భాగం ఏమంటే "ఆర్థిక సంబంధాల వ్యవహారంలో ప్రపంచరాజ్యాల పాత్రకిక ప్రాముఖ్యం వుండదు. ప్రపంచమార్కెట్‌లో ఆయా దేశాల ప్రభుత్వాలు జోక్యం చేసుకుంటే, పరిస్థితులు దిగజారతాయి గాని మెరుగవ్వవు" ఈ వాదన చాలా ముచ్చటగా వుంది. కాని ఇలా వాదించే వారు రాజ్యాలు పెట్టుబడికి అనుకూలంగా ఎందుకు తరచూ జోక్యం చేసుకుంటాయో ఆ విషయం గురించి మాత్రం నోరు విప్పరు.

రాజ్యాలు ప్రపంచమార్కెట్ చట్రంలో ఇమిడి వున్నట్లే, అవి 'రాజ్యాల వ్యవస్థ' అనే చట్రంలో కూడా ఇమిడి వుంటాయని మార్క్స్ బోధించాడు. ఈ రాజ్యాల వ్యవస్థ పెట్టుబడిదారీ ప్రపంచ మార్కెట్‌ను నిర్మించడానికి, నిర్వహించడానికి తప్పనిసరి అవసరం. కనుక ప్రపంచమార్కెట్ సజావుగా నడవాలంటే రాజ్యవ్యవస్థను వదిలించుకోవడం సాధ్యం కాదు. అయితే రాజ్యవ్యవస్థ నడవాలంటే ప్రపంచ పెట్టుబడి దారీ వ్యవస్థ అవసరం మాత్రం లేదు. అంటే రాజ్యాల వ్యవస్థ ప్రపంచ మార్కెట్‌లోని దోపిడీని నిర్మూలించ గలదు. ఎప్పుడు? కింది స్థాయిలో జరిగే వర్గ పోరాటాలు రాజ్యాల వ్యవస్థలనే మార్చివేసినప్పుడు ఈ పని జరుగుతుంది. అంటే ప్రపంచ మార్కెట్ వ్యవస్థను నాశనం చేయాలంటే కింది స్థాయిలో రాజ్యాల వ్యవస్థను మార్చే యాలన్న మాట. అందుకనే సామ్రాజ్యవాద ప్రపంచ రాజకీయ–ఆర్థిక వాస్తవిక పరిస్థితుల్లో రాజ్యంపై పోరాటం ఒక్కక్షణం కూడా విడనాడకూడదు. మార్క్స్ విశ్లేషణ సూచించినట్లు, పెట్టుబడి దారీ ప్రపంచీకరణ చరిత్రకు ముగింపు కాదు. ఇదొక పరిణామం. అది దాని అంతాన్ని అదే తెచ్చుకుంటుంది. తనను ఓడించే కార్మికవర్గ అంతర్జాతీయత సృష్టికి అదే కారణమవుతుంది. 20వ శతాబ్దం చివరి భాగంలో పెట్టుబడిదారీ విధానం విజయోత్సాహపు రోజుల్లో పై ఆలోచనలను కొట్టిపారేశారు. విజయోత్సాహం ఎక్కువ రోజులు నిలవలేదు. నూతన సహస్రాబ్ది తొలి రోజుల్లోనే పెట్టుబడిదారీ ప్రపంచీకరణకు పీడకలలు రావడం మొదలైంది. ఒక నూతన అంతర్జాతీయవాదం నీ అంతం చూస్తానంటూ పెట్టుబడి దారీ ప్రపంచీకరణకు హెచ్చరికలు చేస్తోంది.

❋

# మార్క్సిజం - వ్యక్తి - సమాజం

**జి. సిమిర్‌నోవ్**

**మా**ర్క్స్ మానవ స్వభావాన్ని శాస్త్రీయంగానూ, విప్లవాత్మకంగానూ, లోతుగానూ అధ్యయనం చేసి వ్యక్తిని గురించి తన సిద్ధాంతాన్ని అభివృద్ధి చేశాడు. ఆయన కృషిని అర్థం చేసుకోవాలంటే మానవుడి పరాయీకరణ, స్వేచ్ఛ, సంపూర్ణ అభివృద్ధి అనే మూడు అంశాలను పరిశీలించాలి.

వ్యక్తిని గురించిన అధ్యయనం మార్క్సిజం –లెనినిజంలో చాలా ప్రాధాన్యం ఉన్న అంశం. మార్క్సిస్టులు వ్యక్తి సమస్యల గురించి, అతని స్వేచ్ఛ, సృజనాత్మక సామర్థ్యాల గురించి అంతగా పట్టించుకోరనే విమర్శ ఇవాళ కొత్తేం కాదు. కమ్యూనిస్టు వ్యతిరేకులెప్పుడూ పాడే పాట ఇది. వాస్తవానికి వ్యక్తిని గురించి ఒక లోతైన శాస్త్రీయ అవగాహనను మార్క్సిస్టు సిద్ధాంతకర్తలు అభివృద్ధిచేశారు.

వ్యక్తి స్వభావం, స్వేచ్ఛ, వికాసాలు సమాజంతో పెనవేసుకుని ఉంటాయని మార్క్స్ అభిప్రాయం. మార్క్స్ తన విశ్లేషణ ప్రారంభానికి ఎన్నుకున్నది వ్యక్తిని కాదు, సమాజాన్ని. వివిధ వర్గాలకు చెందిన మానవుల కార్యాచరణను నిర్దేశించేది వారి వారి ఆర్థిక ప్రయోజనాలేనని మార్క్సిజం చెప్తుంది. వ్యక్తి యొక్క ఆర్థిక ప్రయోజనాలూ, ఆ వ్యక్తి ఒక వర్గానికి చెంది ఉండడమూ అనే ఈ రెండు అంశాలు మానవుల లక్షణాలనూ, ప్రవర్తననూ నిర్దేశిస్తాయి. వారిలో విభిన్న సామాజిక నమూనాలను రూపు దిద్దుతాయి. ఆ విధంగా ఏర్పడ్డ సంబంధాల నుండి మాన వుల ప్రవర్తనను నిర్ణయించే విభిన్న సైద్ధాంతిక ఆలోచనలు కూడా ఆవిర్భవిస్తాయి. ఈ ఆలోచనా విధానాన్ననుసరించి మార్క్స్ వ్యక్తి స్వభావం గురించి అత్యంత ప్రాముఖ్యతగల నిర్ధారణలు చేశాడు.

“మానవ స్వభావం నైరూప్యం కాదు. అది వాస్తవ లక్షణం. ఒక వ్యక్తి మానసిక ఔన్నత్యం అతని వాస్తవ సంబంధాల స్థాయిపై ఆధారపడి ఉంటుంది” అని మార్క్స్ చెప్పాడు. ఈ అవగాహన నుండే విప్లవాత్మక సమాజ పునర్నిర్మాణం అనే ఆలోచన వచ్చింది.

వ్యక్తి భవితవ్యం, స్వేచ్ఛ, అభివృద్ధి మొదలైన వాటికి మానవాళి భవితవ్యంతోనూ, వివిధ వర్గాల ఆర్థిక, సామాజిక, రాజకీయ, మానసిక అభివృద్ధితోనూ గల దగ్గర సంబంధాన్ని మార్క్సిజం నొక్కిచెపుతుంది. ‘నైరూప్య మానవుడు’ (అబ్‌స్ట్రాక్ట్ హ్యూమన్) అనే భావనను మార్క్స్ తుడిచివేశాడు. ఆ స్థానంలో వాస్తవ మానవుని అధ్యయనం చేసే శాస్త్రాలను ఆవిష్కరించాడు. మార్క్స్ మానవ స్వభావాన్ని శాస్త్రీయంగానూ, విప్లవాత్మకంగానూ, లోతు గానూ అధ్యయనం చేసి వ్యక్తిని గురించి తన సిద్ధాంతాన్ని అభివృద్ధి చేశాడు. ఆయన కృషిని అర్థం చేసుకోవాలంటే మానవుడి పరాయీ కరణ, స్వేచ్ఛ, సంపూర్ణ అభివృద్ధిఅనే మూడు అంశాలను పరిశీలించాలి.

### పరాయీకరణ

శ్రమ పరాయీకరణకు గురవడం చరిత్రలో ఏర్పడ్డ తాత్కాలిక పరిస్థితి. శ్రమ పరాయీకరణకు గురవడం అంటే దోపిడీ వర్గాలు అదనపు ఉత్పత్తిని సొంతం చేసుకోవడమే. ఎవరీ దోపిడీ వర్గాలు? చరిత్రలో చూశాం. బానిస యజమానులు, భూస్వామ్య ప్రభువులు, పెట్టుబడిదారులు. ప్రైవేటు ఆస్తి ఆవిర్భావంతోనే దోపిడీ ప్రారంభమైంది. ఆస్తి అనేది ఏర్పడిన తర్వాత మానవుడి శ్రమ నుండి పోగుపడ్డ సంపదే అతడిని దోచుకునే సాధనంగా తయారైంది. అంతేకాదు, ఈ అదనపు సంపదే మరోవైపు మానవుని మానసికంగా మంచి చేసుకోవడానికీ, రాజకీయంగా జేబులో వేసుకోవడానికీ, ఆర్థికంగా లొంగదీసుకోవడానికీ దోపిడీదారుడికి సహకరిస్తుంది. అదనపు సంపద మానవుని మోసానికి గురిచేస్తుంది. ఇలాంటి పరిస్థితులలో శ్రామికుడు తన శ్రమద్వారా వచ్చిన ఉత్పత్తి తనదనుకుంటాడా? అనుకోడు. దానితో నాకేమీ సంబంధం లేదనుకుంటాడు. శ్రమ సృష్టించిన ఉత్పత్తి పరాయీకరణకు గురవడమే కాదు అసలు ఉత్పత్తే మానవుని పరాయీకరణ గావించింది.

శ్రామికుడి శ్రమ అతడి స్వంతం కాకుండా పోయింది. ఉత్పత్తి విధానం మానవుని అతని ఉత్పత్తినుంచి దూరం చేసింది. ఈ విధానంలో శ్రామికుడు తన శ్రమ ఫలితాన్ని ద్వేషిస్తున్నాడు. నేను సంతోషంగా ఉత్పత్తి చేశాననుకోవడం లేదనుకుంటున్నాడు. ఈ విధానంలో అలసిపోతున్నాడు. ఈ పరిస్థితిలో శ్రామికుడు మానసికంగా అభివృద్ధి చెందే అవకాశం కనిపించడం లేదు. ఈ వాతావరణంలో శ్రామికుడు శ్రమకాలంలో తనను తాను నిరాకరిస్తాడు. పని గంటలు పూర్తయిన తర్వాత మాత్రమే తన ఉనికి తాను గుర్తిస్తాడు. కాబట్టి శ్రామికుడు తన శ్రమద్వారా తనను తాను పోగొట్టుకుంటున్నట్లు భావిస్తాడు.

ఉత్పత్తి, శ్రమ పరాయీకరణకు గురికావడం వల్ల మానవుడు మానవుడి నుండి పరాయీకరణ చెందుతాడు. బూర్జువా సమాజంలో శ్రామికుడి శ్రమ, ఉత్పత్తి శ్రామికుడికి చెందవు. పెట్టుబడిదారుడి స్వంతమవుతాయి. అందువల్ల వారి మధ్య సంబంధాల్లో అసమానత ఉంటుంది. అణచివేత ఉంటుంది. పరస్పర అపనమ్మకం ఉంటుంది. స్నేహరాహిత్యం ఉంటుంది. శత్రుభావం ఉంటుంది. సహజంగానే వర్గ వైరుధ్యం ఉంటుంది. పెట్టుబడిదారీ విధానంలో శ్రామికుడి పరిస్థితిని శ్రమ పరాయీకరణ ఉత్పత్తి పరాయీకరణ, శ్రామికుడి

పరాయీకరణ అనే మూడు లక్షణాలు వెల్లడిస్తా యని మార్క్స్ భావించాడు. మార్క్స్ అనంతరం కాలగమనంలో అనేక పరిణామాలు చోటు చేసుకున్నాయి. కాని దోపిడీ మూల స్వభావం మాత్రం మారలేదు. బూర్జువా సమాజంలో పరాయీకరణ అనేది కొనసాగు తూనే ఉంది. నిపుణుల అంచనాల ప్రకారం అమెరికన్ కార్మి కుడి శ్రమకాలంలో పెట్టుబడిదారుడి లాభం కోసం పనిచేసే భాగం 40 శాతం నుండి 66 శాతానికి పెరిగింది. ఇప్పుడు దోపిడీకి గురవు తున్నది శారీరక శ్రమ మాత్రమే కాదు, మానసిక శ్రమ కూడా.

**❝మనిషిని మనిషి దోపిడీచేసే విధానాన్ని అంతం చేయాలని కమ్యూనిస్టులు వారి మొదటి కార్యక్రమ పత్రంలో ప్రకటించారు. వర్గాలు, వర్గ వైరుధ్యాలతో నిండిన పాత సమాజం స్థానంలో శ్రామి కుల సంఘటనగా రూపుదిద్దుకున్న కొత్త సమాజం అవతరిస్తుందనీ, ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా అభివృద్ధి చెందే అవకాశం ఆ నూతన సమాజంలో ఉంటుందనీ కమ్యూ నిస్టు కార్యక్రమం చెపుతుంది.❞**

పరాయీకరణను అంతం చేయాలంటే ఉత్పత్తి సాధనాలపై ప్రైవేటు యజమాన్యాన్ని రద్దుచేసి, సమాజపరం చేయాలనీ, అది విప్లవం ద్వారా సాధ్యమనీ మార్క్స్ చెప్పాడు. అయితే ఉత్పత్తి సాధనాలను సమాజపరం చేసినంత మాత్రాన ఉత్పత్తిలోనూ ప్రజా చైతన్యంలోనూ విప్లవం దానంటదే వస్తుందనీ, ప్రజల్లో సమిష్టి మనస్తత్వం దానంతటదే నెలకొంటుందనీ భావించడం పొరపాటు. సంక్లిష్టమైన, వైరుధ్య భరితమైన సమాజ పునర్నిర్మాణ క్రమంలో ఈ మార్పులు నిదానంగా రావలసిందే గాని ఒక్కసారిగా రావు. అదే సమయంలో సామాజిక ఆస్తి కున్న పాటవమూ, ప్రజల సమైక్యశక్తీ ఆర్థిక విజయాలు సాధించడానికే కాకుండా సోషలిస్టు సంస్కృతి అభివృద్ధి చెందడానికీ, ప్రజల్లో ఉన్నతమై న చైతన్యం వ్యాపించడానికి కూడా పునాదులవుతాయి.

ఆస్తి సమాజపరం కావడంతో సమాజం స్వేచ్ఛపొందిన శ్రామికుల సంఘంగా రూపుదిద్దు కుంటుది. సామాజిక సంపదలన్నీ శ్రామికుల అవసరాలను తీర్చడానికి, వారి శక్తి సామర్థ్యా లను పెంపొందించడానికి ఉపయోగ పడటం మొదలవుతుంది. సోషలిస్టు సమాజం లో శ్రమ శ్రామికుడికి కేవలం జీవనాధారం, వ్యక్తిగత సంక్షేమ సాధనం మాత్రమే కాదు, సమాజానికి మేలు చేయడానికి, ప్రజలకు సేవ చేయడానికి పనికి వచ్చే ఉపకరణం కూడా. దోపిడీ సమాజంలో శ్రమ మానవుడి పరాయీకరణకు కారణమవుతుంది. సోషలిస్టు సమాజంలో శ్రమ శ్రామికుడిని గౌరవప్రదమైన స్థానంలో నిలబెడు తుంది.

మార్క్సిజాన్ని, సోషలిజాన్ని వ్యతిరేకించే వారు చేసే వాదనొకటుంది. సోషలిజంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో శ్రామికుడి ఉత్పత్తిలోంచి ఒక భాగాన్ని గుంజుకోవడం జరుగుతుందని వారంటారు. వారి అభిప్రాయం ప్రకారం ఉమ్మడి అవసరాల (విద్య, రక్షణ, కార్యనిర్వ హణ లాంటివి) కోసం ఉత్పత్తి లోంచి కొంత భాగాన్ని వినియోగించడాన్ని కూడా 'పరాయీకరణ' గానే చూడాలంటారు. ఇలాంటి వాదనల ఉద్దేశ్యం పెట్టుబడిదారీ విధానానికి, సోషలిజానికి తేడా అర్థం కాకుండా అయోమయాన్ని స ృష్టించడమే. 'పరాయీకరణ' అనేది ఉత్పత్తి సాధనాల ప్రైవేటు యాజమాన్యంతో పాటు ఏర్పడిన చారిత్రక పరిణామం అనే విషయాన్ని గ్రహించాలి.

### స్వేచ్ఛ

పెట్టుబడిదారీ దోపిడీ, ఉత్పత్తి సాధనాలపై ప్రైవేటు యాజమాన్యం అంతమయినప్పుడే శ్రామికుడికి నిజమైన స్వేచ్ఛ లభిస్తుందని మార్క్సిజం–లెనినిజం చెప్తుంది. కమ్యూనిస్టులు ఆస్తిహక్కును రద్దు చేయడం ద్వారా వ్యక్తి స్వేచ్ఛను ధ్వంసం చేస్తారని వ్యతిరేకులు నిందిస్తుటారు. వీరికి కావలసింది శ్రమను దోపిడీ చేసే స్వేచ్ఛ అనీ, మెజారిటి ప్రజలను కొద్దిమంది అణచి ఉంచే స్వేచ్ఛ అనీ, అందు కోసం వ్యక్తి సాధారణ స్వేచ్ఛ అనే భావనను ముసుగులాగా వాడుతుంటారనీ మార్క్స్, ఎంగెల్సులు నిరూపించారు. మనిషిని మనిషి దోపిడీచేసే విధానాన్ని అంతం చేయాలని కమ్యూనిస్టులు వారి మొదటి కార్యక్రమ పత్రంలో ప్రకటించారు. వర్గాలు, వర్గ వైరుధ్యాలతో నిండిన పాత సమాజం స్థానంలో శ్రామికుల సంఘట నగా రూపుదిద్దుకున్న కొత్త సమాజం అవతరి స్తుందనీ, ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా అభివృద్ధి చెందే అవకాశం ఆ నూతన సమాజంలో ఉంటుందనీ కమ్యూనిస్టు కార్యక్రమం చెపుతుంది.

ఇక్కడ రెండు అంశాలను జాగ్రత్తగా గమనించాలి. మొదటి విషయం : సమాజంలోని ప్రతి వ్యక్తికీ అవధుల్లేని స్వేచ్ఛ లభించినప్పుడే దాన్ని స్వేచ్ఛా సమాజంగా గుర్తించాలని కొంద రంటారు. వారు కోరే పరిస్థితి అరాచకానికి దారితీస్తుంది. ప్రతి సమాజంలోనూ కొన్ని ఆంక్షలూ, నియమనిబంధనలూ, నిషేధాలూ వుంటాయి. ఇవన్నీ స్వేచ్ఛకు పరిమితులు విధిస్తాయి. మార్క్స్, ఎంగెల్సులు స్వేచ్ఛ అంటే దోపిడీ నుండి, వర్గ అణచివేత నుండి, వర్గ వైరుధ్యాల నుండి విముక్తి అని చెప్పారు. ఈ విషయం కమ్యూనిస్టు ప్రణాళిక చదివితే అర్థమవుతుంది. కాబట్టి పెట్టుబడిదారీ దోపిడీని రద్దు చేయని సమాజాన్ని స్వేచ్ఛా సమాజంగా గుర్తించడానికి వీలులేదు.

రెండవ అంశం – పెట్టుబడిదారుడి స్వేచ్ఛా, సంక్షేమం అతడి సంపదల్లోనూ, శ్రమ దోపిడీ సాగించడంలోనూ ఉంటే శ్రామికుడి స్వేచ్ఛా, సంక్షేమాలు దోపిడీ నుండి విముక్తి పొందడంలోనూ, ఉత్పత్తి స్థానాలపై ఉమ్మడి యాజమాన్యం సాధించడంలోనూ, స ృజనాత్మక వ్యక్తి వికాసంలోనూ, వ్యక్తిగత శక్తి సామర్థ్యాల అభివ ృద్ధిలోనూ వుంటాయి. అందువల్ల శ్రామికుడికి బూర్జువా స్వేచ్ఛ ఆమోదం కాదు. అలాగే బూర్జువా వర్గానికి 'కమ్యూనిస్టు ప్రణాళిక' నిర్వచించిన స్వేచ్ఛ ఆమోదం కాదు. ఎందుకంటే ఆస్తిహక్కుల రద్దునూ, ఆధిపత్యపు రద్దునూ బూర్జువాలు ఒప్పుకోరు.

ప్రతి వ్యక్తీ తన ప్రాథమిక హక్కుల కోసం, స్వేచ్ఛకోసం ప్రయత్నించడమనే ఆలోచననే బూర్జువావర్గాలు భరించలేవు. తమ సంపదలు, ఉన్నతస్థితి ఎక్కడ చేయి జారిపోతాయోనని భయపడతారు. అందుకని వారి ప్రయోజనాలను కాపాడుకోవడానికి మిగిలిన వారికి స్వేచ్ఛా యుత పరిస్థితులను నిరాకరిస్తారు. అందువల్ల, పెట్టుబడిదారీ దోపిడీ నుండి విముక్తి అనేది శ్రామికుడి స్వేచ్ఛలో అత్యంత ప్రధానమైన భాగం. అయితే అది ఒక భాగం మాత్రమేననే విషయాన్ని గుర్తించాలి. స్వేచ్ఛ అంటే కేవలం విముక్తి పొందడంతో ఆగిపోయేది కాదు. స్వేచ్ఛ అంటే వ్యక్తి వికాసం కూడా. ప్రజల మధ్య సమానత్వం ఉన్నప్పుడే, ఉత్పత్తి సాధనాలపై సమానహక్కు ఉన్నప్పుడే, ప్రజలంతా ఉమ్మడి లక్ష్యాలు, ఆలోచనలతో సమ్మైక్యమైనప్పుడే, ప్రజల మధ్య సామాజిక, రాజకీయ, సైద్ధాంతిక ఐక్యత నెలకొన్నప్పుడే మానవుడి స్వేచ్ఛను హరించే వర్గ విభేదాలు అదృశ్యమవుతాయి. అప్పుడు మాత్రమే

**❝మార్క్సిస్టు సిద్ధాంతమూ, కమ్యూనిస్టు విద్యా విధానమూ వ్యక్తిస్వేచ్ఛను హరించి వేస్తాయనీ, ఫలితంగావ్యక్తి ప్రత్యేకతను పోగొట్టుకొని మందలో భాగంగా మిగులుతాడనీ కమ్యూనిస్టు వ్యతిరేకులు ప్రచారం చేస్తుంటారు. కాని వీరి వాదన తప్పు. శ్రామికుడి సృజనాత్మక కార్యకలాపాల అభివృద్ధికి, కోట్లాది ప్రజల చొరవకు, వారి శక్తి సామర్థ్యాల వినియోగానికి సోషలిజమే నిజమైన అవకాశాలను కల్పిస్తుంది.❞**

మానవుడిప్రయత్నాల స్వేచ్ఛాయుత వ్యక్తీకరణకూ, అందరూ కలిసికట్టుగా సామాజిక కృషిలో పాల్గొనడానికీ సానుకూల పరిస్థితులే ర్పడతాయి. ఇంతకాలం ప్రజలను అణచివేసిన వర్గాలు ఇక మీదట ప్రజల చెప్పుచేతల్లోకి వస్తాయి. ఎంగెల్సు చెప్పినట్లు ఈ విధంగా మానవాళి ఆవశ్యకత (నెసెసిటీ) అనే పరిస్థితి నుండి స్వేచ్ఛ (ఫ్రీడం) అనే పరిస్థితిని అధిరోహిస్తుంది.

నిస్సందేహంగా ఇలాంటి స్వేచ్ఛ పెట్టుబడి దారుడికి ఏమాత్రం గిట్టదు. సహజంగానే ఈ స్వేచ్ఛకు వ్యతిరేకంగా వారు పోరాడుతారు. యజమానుల స్వేచ్ఛకోసం, దోపిడీ స్వేచ్ఛకోసం, వారి ఆర్థిక, రాజకీయ పెత్తనాన్ని నిలబెట్టు కోవ డం కోసం పోరాడుతారు. అయితే వారి పోరా టం సమాజంలోని ప్రజలందరి తరఫునా చేస్తున్నామని చెబుతారు.

మార్క్సిస్టు సిద్ధాంతమూ, కమ్యూనిస్టు విద్యా విధానమూ వ్యక్తిస్వేచ్ఛను హరించి వేస్తాయనీ, ఫలితంగావ్యక్తి ప్రత్యేకతను పోగొట్టుకొని మందలో భాగంగా మిగులుతాడనీ కమ్యూనిస్టు వ్యతిరేకులు ప్రచారం చేస్తుంటారు. కాని వీరి వాదన తప్పు. శ్రామికుడి సృజనాత్మక కార్యకలాపాల అభివృద్ధికి, కోట్లాది ప్రజల చొరవకు, వారి శక్తి సామర్థ్యాల వినియోగానికి సోషలిజమే నిజమైన అవకాశా లను కల్పిస్తుంది.

కొందరు సోషలిజానికి ప్రత్యామ్నాయంగా 'సోషల్ డెమొక్రసీ'ని ప్రతిపాదిస్తుంటారు. సైద్ధాంతిక, రాజకీయ బహుళత్వానికి అవకాశ మిచ్చేదే సోషల్ డెమొక్రసీ. బూర్జువా సమాజంలో రూపొందిన బహుళత్వం క్లిష్టమైనది, వైరుధ్య భరితమైనది. యధాలాపంగా చూస్తే అది వివిధ రాజకీయ శక్తుల మధ్య న్యాయంగా జరిగే పోరుగానూ, అందులో ఎవరు సమర్థులో వారే గెలుస్తారనీ అనిపిస్తుంది. అయితే మొత్తం ఆర్థికబలం, రాజ్యం, సైన్యం, సమాచార వ్యవస్థ అన్నీ పెట్టుబడిదారుల గుప్పెట్లో వున్న విషయాన్ని కాదనగలరా? అయితే ఈ వాస్తవాన్ని బూర్జువా బహుళత్వ సిద్ధాంత ప్రచారకులు దాటేస్తుంటారు. శ్రామికవర్గంలో రాజకీయ కార్యాచరణ పెరగ డం, వివిధ రాజకీయ పార్టీలు ప్రజల నుండి ఒత్తిడులెదుర్కొనడం ఇదంతా రాజకీయ బహుళ త్వానికి నిదర్శనంగా గుత్తాధిపత్య వర్గాలు చూపుతాయి. ఆ తరహా ప్రజాస్వామ్యంలో రాజ కీయ అధికారం ఒక బూర్జువా పార్టీ నుండి మరొక బూర్జువా పార్టీకి మారుతూ వుంటుంది. మొత్తంమీద అధికారం పెట్టుబడి దారీ వర్గం చేయి దాటిపోదు.

శ్రామికవర్గం తన రాజకీయ పార్టీల ద్వారా పార్లమెంటరీ పద్ధతులు, ఇతర పద్ధతుల ద్వారా కొన్ని హక్కులు, రాయితీలు సాధించిన మాట నిజమే. ఈ అంశానికున్న ప్రాధాన్యాన్ని తక్కువ చేయకూడదు, ఎక్కువా చేయకూడదు. ఎందుకు తక్కువ చేయకూడదంటే, శ్రామికవర్గం తీవ్ర రాజకీయ పోరాటాల ద్వారా హక్కులను సాధించు కుంది, ఈ అనుభవాలు భవిష్యత్ పోరాటాలకు మార్గం చూపుతాయి గనుక. ఈ అంశానికి మితిమీరిన ప్రాధాన్యమి స్తే వాస్తవాలను విస్మరిం చే ప్రమాదం ఉంది. బూర్జువా వర్గం తనకున్న ఆర్థిక, రాజకీయ అధికారాన్ని, సైద్ధాంతిక యంత్రాంగాన్ని వినియోగించి కార్మికవర్గ ప్రయోజనాలు, హక్కులపై నిరంతరం దాడులు చేస్తూనే వుంటుంది.

చరిత్ర మరొక అనుభవాన్ని సంపాదిం చింది. అదే సోషలిస్టు దేశాల అనుభవం. శ్రామికులలోని వివిధ శ్రేణులకు ప్రాతినిధ్యం వహించే వివిధ రాజకీయ పార్టీల సంఘటన కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో పనిచేయడాన్ని పలు సోషలిస్టు దేశాలలో గమనిస్తాము. శ్రామికుల విభిన్న ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహించే విభిన్న రాజకీయ పార్టీలిక్కడ వున్నాయి. ఇది రాజకీయ బహుళత్వమే. కాని ఇది సంస్కరణ వాదులు కోరే బహుళత్వం మాత్రం కాదు. వారి కోరేది బూర్జువా ప్రజాస్వా మ్యం. కమ్యూనిస్టు పార్టీ ఒక్కటే సమాజానికి చోదకశక్తిగా ఉండే రాజకీయ వ్యవస్థలో కూడా విభిన్నమైన ప్రయోజనాలు, దృక్కోణాలు, శ్రామికుల వైవిధ్యభరితమైన అభిప్రాయాలకు ప్రాతినిధ్యం లభించడం, విమర్శ, ఆత్మవిమర్శ లకు ప్రోత్స హం ఉంటాయి. మరోమాటలో చెప్పాలంటే ఒక సోషలిస్టు సమాజంలో విభిన్నమైన కార్య కలాపాలు, ప్రయోజనాలు, ప్రయత్నాలు ఉంటా యి. అయితే ఇది విమర్శకులు చెప్పే బహుళ త్వం మాత్రం కాదు. వారు కోరే బహుళ త్వం బూర్జువా వ్యవస్థను నిలబెట్టేది. అలాంటి బహుళత్వానికి లక్ష్యం శ్రామికుల ప్రయోజ నాలను దెబ్బతీయడమే. పెట్టుబడి దోపిడీ నుండి శ్రామికులకు విముక్తి కల్పించని స్వేచ్ఛ, స్వేచ్ఛ కాదు, మోసం అని లెనిన్ చెప్పాడు.

**మానవుడి సంపూర్ణ వికాసం**

మానవుడి సామర్థ్యాల సర్వతోముఖాభివృద్ధి ఒక వాస్తవమైన సామాజిక అవసరం అని మార్క్సిజం శాస్త్రీయంగా నిరూపిస్తున్నది. మార్క్స్, పెట్టుబడి మొదటి సంపుటిలో భారీ పరిశ్రమలో యంత్రాల ప్రవేశం వల్ల ఉత్పన్నమ్కెన పరిస్థితిని గురించి ఇలా చెప్పాడు. "పరిశ్రమ అభివృద్ధి చెందడంతో కొత్త అవసరాలు ముందుకు వచ్చా యి. పాక్షికమైన సాధారణ శ్రామికుడి స్థానంలో అన్ని రకాలుగా అభివ అద్ధి చెందిన కార్మికుడి అవసరం ఏర్పడింది. ఉత్పత్తి అభివృద్ధి చెందడం తో, ప్రత్యేక విభాగాలలో విడివిడిగా పనిచేసే పాక్షిక శ్రామికుడి బదులు అనేక విభాగాలలో పనిచేసే బహుముఖ సామర్థ్యం గల శ్రామికుడు అవసరమయ్యాడు. పాక్షిక శ్రామికుడు ఉత్పత్తిలో పాల్గొనడం కేవలం పొట్టగడిచే మార్గంగా చూస్తే అభివృద్ధి చెందిన శ్రామికుడు ఉత్పత్తిలో పాల్గనడాన్ని ఒక సజీవ కార్యకలాపంగా చూస్తాడు, తనలోని శక్తిని తెలుసుకుంటాడు. ఇది చారిత్రకంగా ఏర్పడిన లక్షణం.

ఈ లక్షణం సంపూర్ణ స్వరూపాన్ని సంతరించు కునేది శ్రామిక వర్గ విప్లవానంతరం, ఉత్పత్తి సాధనాలపై సామాజిక యాజమాన్యం ఏర్పడి ప్రణాళికా బద్ధ ఆర్థిక వ్యవస్థ, విస్తృత విద్య అభివృద్ధి చెందినప్పుడే. కాబట్టి సమస్య వ్యక్తులు విడివిడిగా అభివృద్ధి చెందడం కాదు. శ్రామికు లందరి అభివృద్ధి ప్రధానం. వ్యక్తి బహు విధాలా అభివృద్ధి చెందడమనేది కేవలం ఒక మానవతా వాదానికి సంబంధిం చిన ఆలోచన కాదు, ఒక వాస్తవమైన, చారిత్రకమైన సామాజిక అవసరం.

కారల్‌మార్క్స్ పెట్టుబడిదారీ విధా నపు లక్షణాలను అధ్యయనం చేసి మానవుడి అభివృద్ధితో పాటు సమాజ పురోగతి గురించి శాస్త్రీయంగా చేసిన సూత్రీకరణలు సరైనవని జీవితానుభవం రుజువు చేస్తున్నది.

**(అనువాదం: డా పి. విజయకుమార్)**

# అశాస్త్రీయ సిద్ధాంతాలతో మార్క్స్ పోరాటం

ఎం శివరామకృష్ణన్

**1842**లో మార్క్స్ "రైనిష్ జీటుంగ్" అనే తీవ్రవాద పత్రికకు సంపాదకుడిగా పనిచేసాడు. మార్క్స్ సంపాదకత్వంలో ఆ పత్రిక విప్లవధోరణి అంతకంతకూ తీవ్రమైంది. జర్మన్ ప్రభుత్వం పత్రిక మీద కఠినమైన నిబంధనలు విధించింది. దానికి నిరసనగా మార్క్స్ పత్రిక సంపాదకత్వానికి రాజీనామా చేశాడు. రైనిష్ జీటుంగ్ పత్రిక సంపాదకత్వ బాధ్యతను విడిచిపెట్టిన తరువాత మార్క్స్ రైన్ ప్రావిన్స్ లోని ఒక చిన్న పట్టణమైన క్రూజ్‌నాచ్‌కి తిరిగి వచ్చాడు. మార్క్స్‌కి కాబోయే భార్య జెన్నీ తన తల్లితో కలిసి ఇక్కడే నివసిస్తున్నది. 1843 జూన్ 19న మార్క్స్-జెన్నీలు రిజిష్టర్డ్ వివాహం చేసుకున్నారు. వివాహానంతరం మార్క్స్ 1843 అక్టోబరు వరకు క్రూజ్‌నాచ్‌లోనే ఉన్నాడు. దేశం బయటి నుంచి ఒక తీవ్రవాద పత్రికను నడపాలని మార్క్స్ భావించాడు. తన స్నేహితుడైనఆర్నాల్డ్ రూగ్ అనే హెగెలియన్‌తో కలిసి పారిస్ నగరంలో పత్రిక ప్రారంభించాడు. మార్క్స్ వెంటనే పత్రిక కోసం వ్యాసాలు రాయడం ప్రారంభించారు.

ప్రష్యన్ ప్రభుత్వం పత్రికా స్వేచ్ఛపై విధించిన ఆంక్షలను మార్క్స్ వ్యతిరేకించాడు. రాజనీతి శాస్త్రం - తత్వశాస్త్రంపై మార్క్స్ తన అభిప్రాయాలను వ్యాసాల రూపంలో ప్రచురించ డానికి సరైన ప్రదేశంగా పారిస్‌ని ఎంచుకున్నాడు. రాజ్యం - చట్టంపై హెగెల్ చెప్పిన సిద్ధాంతాన్ని విమర్శిస్తూ కథనాలు రాయాలని మార్క్స్ భావించాడు. దీనికోసం మార్క్స్ ఇంగ్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ, యునైటెడ్ స్టేట్స్, ఇటలీ, స్వీడన్ దేశాల చరిత్రను అధ్యయనం చేశాడు. 1789 నాటి ఫ్రెంచ్ విప్లవం గొప్పతనం గురించి లోతైన పరిశీలనతో అధ్యయనం చేసాడు. ప్రముఖ ఇటలీ తత్వవేత్త మాకియవెల్లీ రచనలతో పాటు మోంటెస్క్యూ, రూసో ఇతర ఫ్రెంచ్ తత్వవేత్తల రచనలను కూడా మార్క్స్ అధ్యయనం చేశాడు. మార్క్స్ తన పత్రిక కోసం వారు రాసిన కథనాలను పంపమని లుడ్విగ్ ఫ్యూయర్‌బా, ఇతర ప్రముఖ వ్యక్తులను కోరాడు. లూయిస్ బ్లాంక్, కేబెట్, ప్రౌడాన్‌తో సహా ప్రముఖ ఫ్రెంచ్ సోషలిస్టులతో వ్యాసాలను రాయించాలని మార్క్స్ నిర్ణయించుకున్నాడు.

పత్రిక నిర్వహణకు అవసరమైన సన్నాహాల కోసం ఒకటి, రెండుసార్లు మార్క్స్ ప్యారిస్ సందర్శించాడు. 1843 అక్టోబరులో మార్క్స్ తన భార్య జెన్నీతో పాటు పారిస్‌కి నివాసాన్ని మార్చాడు. మార్క్స్ సుమారు 18 నెలలు పాటు పారిస్‌లోనే ఉన్నాడు. జీవితంలో అనేక ఒడిదుడుకులను చవి చూశాడు. సుదీర్ఘ కసరత్తు తర్వాత "జర్మన్ ఫ్రెంచ్ జబ్లుచర్" పత్రిక ప్రత్యేక సంచిక 1844లో ఫిబ్రవరి చివరి నాటికి అచ్చయింది. ఈ పత్రిక మొదటి రెండు సంచికలు కలిపి ప్రత్యేక సంచిక.

పత్రిక కోసం మార్క్స్ రెండు వ్యాసాలు రాశారు. మొదటిది యూదుల సమస్య, రెండోది హెగెల్ తత్వశాస్త్రంపై విమర్శ - పరిచయం. పత్రికకోసం ఫెడరిక్ ఎంగెల్స్ కూడా రెండు వ్యాసాలు రాశారు. థామస్ కార్లైల్ రాసిన "ఇంగ్లాండ్ స్థితిగతులు -- నిన్న - నేడు" అన్న గ్రంథ సమీక్ష పై ఒక వ్యాసం, రెండోది రాజకీయ అర్థశాస్త్రంపై ప్రాథమిక విమర్శ. పత్రికలో హేస్, బర్మీస్ రాసిన కథలు, హైన్, హర్వేగ్ రాసిన కవితలు కూడా ఉన్నాయి.

వివిధ సమస్యలపై ఏంగెల్స్ రాసిన వ్యాసాలను చదివి మార్క్స్ ఉత్తేజితుడయ్యాడు. అనేక విషయాలలో మార్క్సుకీ, ఎంగెల్స్‌కీ అభిప్రాయాలు కలిశాయి. సమస్యలపై ఏంగెల్స్ అభిప్రాయాలు మార్క్స్ అభిప్రాయాలు ఒకేలా ఉండటంతో మార్క్స్ చాలా సంతోషపడ్డాడు. వారివురూ పరస్పరం తమ అభిప్రాయాలను చర్చించుకుంటూ ముందుకు సాగారు. మార్క్స్ రచనలలో అసాధారణమైన లక్షణాలను గమనించిన ఎంగెల్స్ చాలా ఆనంద పడ్డాడు. ఆ విధంగా మిత్రులైన ఆ ఇద్దరూ జీవితాంతం మిత్రులుగా, విప్లవకర రచయితలుగా, కార్మికవర్గ ఉద్యమ నాయకులుగా ఉన్నారు. వారివురూ పారిస్‌లోని విప్లవబృందాల ఉద్యమాలలో అతి చురుకుగా పాల్గొన్నారు. తప్పుడు అవగాహననిచ్చే సిద్ధాంతాలతో పోరాడారు.

"జర్మన్ ఫ్రెంచ్ జబ్లుచర్" కథనానికి పాఠకుల నుండి మంచి స్పందన వచ్చింది. జర్మనీ వియన్నాలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో పత్రికకు చందాదారులుగా చేరారు. ప్రష్యన్ ప్రభుత్వం "జర్మన్ ఫ్రెంచ్ జబ్లుచర్" కథనం గురించి తెలుసుకున్న వెంటనే పత్రికను తమ దేశంలోకి రాకుండా నిషేధం విధించింది. పత్రికకు సంబందించిన 2000 కాపీలను జప్తు చేసింది. పత్రికలో ప్రచురించిన అభ్యుదయ బావజాలాన్ని ఇష్టపడని ప్రభుత్వ హాక్కుల శాఖతో పాటు ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న ఆధునిక పత్రికల కోపాన్ని కూడా మార్క్స్ ఎదుర్కోవలసి వచ్చింది. ప్రష్యన్ ప్రభుత్వం విధించిన నిషేధంతో పాటు, మితవాద ప్రతిపక్షరాజకీయ నాయకుల నుండి తీవ్రమైన వ్యతిరేకత వచ్చింది. అయినప్పటికీ రష్యాతో సహా అనేక దేశాలకు పత్రిక కాపీలు వెళ్లాయి. మార్క్స్ రాసిన వ్యాసాలను అనువాదం చేసి రష్యాలో పంపిణీ చేశారు.

"జర్మన్ ఫ్రెంచ్ జబ్లుచర్" లోని కథనాలను పరిశీలిస్తే మార్క్స్ పత్రికకోసం తన జీవితాన్ని ఎందుకు కేటాయించాడో, ఎంత నిబద్ధతతో పనిచేసాడో సమగ్రంగా అర్థం అవుతుంది. ఈ క్రమంలో మార్క్స్ తనలోని భావవాదాన్ని అధిగమించి, చివరికి నికరమైన విప్లవ ప్రజాస్వామ్యవాదిగా అభివృద్ధి అయ్యాడు. కమ్యూనిస్టు, కార్మిక వర్గ సిద్ధాంతకర్త అయ్యారు.

**"అందుకు కార్మికసంఘ నాయకుల్లో ఉన్న అశాస్త్రీయమైన, ఊహాజనిత ఆలోచనలే కారణాలని మార్క్స్ అర్థం చేసుకున్నాడు. మనిషిని మనిషి చేసే దోపిడీని అంతం చేయడానికి శాస్త్రీయ విప్లవకర సిద్ధాంతాన్ని రూపొందించడానికి మార్క్స్ నిశ్చయించుకున్నాడు. కార్మికులను ప్రభావితం చేస్తున్న చిన్న, మధ్యతరహా బూర్జువా ఆలోచనలను, ఊహాజనిత సోషలిస్టు సిద్ధాంతా లను తొలగించటానికి శాస్త్రీయ సామ్యవాద సిద్ధాంతం అవసరమని మార్క్స్ భావించాడు."**



**1844లో పారిస్‌లో మార్క్స్, ఏంగెల్స్‌లు**

మార్క్స్ పారిస్‌లో ఉన్న సమయంలోనే రాజకీయ అర్థశాస్త్రం, ఫ్రెంచ్ సోషలిజంపై అధ్యయనం చేయడం ప్రారంభించారు. అధ్యయనం చేసే క్రమంలో భిన్నమైన అనుభవాలను పొందాడు. యూరో కమ్యూనిజం, ఊహాజనిత సోషలిజం, అరాచకత్వం తదితర అంశాలు కార్మికుల బృందాలపై అనేక విధాలుగా ప్రభావం చూపాయి. గ్రాచూస్ బెబూఫ్, థియోడోర్ డీజామీ, లూయిస్ బ్లాంక్, ఎటీనే కాబెట్, ఆగస్ట్ బ్లాంక్, సెయింట్ సిమోన్, ఫోరియర్ ఆలోచనలు కార్మికులను బలంగా ప్రభావితం చేశాయి. విప్లవ వాగాడంబరం, పిడివాదం, ఒంటెత్తు పోకడలు, పెటీబూర్జువా, సాంప్రదాయిక సామ్యవాద పోకడలు, అరాచకవాదం, క్రిస్టియన్ సోషలిజం–కమ్యూనిజం, శాంతియుత ప్రచార పోకడలు కార్మికుల్లో ప్రతిబింబించాయి. భావవాదులు అశాస్త్రీయమైన ఆధారాలతో ఆగస్టు బ్లాంక్వి కుట్ర పద్ధతిని ప్రతిపాదించారు. డెజామి ఈ ప్రతిపాదనను పూర్తిగా తిరస్కరించాడు. శాంతియుత ప్రచారం, సహకార సంఘాల స్థాపన ద్వారా కమ్యూనిజాన్ని తీసుకురావచ్చని ఎటీనే కాబెట్ భావించారు. గ్రాచూస్ బెబూఫ్ మినహా మిగిలిన ఊహాజనిత సోషలిస్టు సిద్ధాంతకర్తలందరూ విప్లవంలో కార్మికుల ప్రధాన పాత్రను గుర్తించలేకపోయారు.

పారిస్‌లో చిన్న, మధ్య తరహా–హస్తకళా పరిశ్రమలలో పెద్దసంఖ్యలో కార్మికులు పనిచేశారు. బూర్జువా, పెటీబూర్జువా రాజకీయ నాయకులు కార్మికుల నమ్మకాన్ని తిరిగి పొందగలిగారు. ఫ్రెంచ్ కార్మికుల్లో ఉన్న రాజకీయ చురుకుదనం, అవగాహనను చూసి మార్క్స్ చాలా సంతోషపడ్డారు. అదే సమయంలో కార్మికులను ప్రభావితం చేసి వారి మన్ననలు పొందుతున్న చిన్న–బూర్జువా, ఊహాజనిత సిద్ధాంతాల గురించి మార్క్స్ ఆందోళన చెందాడు. వివిధ గ్రూపులకు చెందిన కార్మికులతో మార్క్స్ పరిచయాలు పెట్టుకొని వారితో చర్చలు చేశారు. అదే సమయంలో మార్క్స్ ఫ్రెంచ్ సోషలిస్టులు, అభ్యుదయ భావాలున్న కార్మికులతో, జర్మన్ విప్లవ వలసవాదులతో ఉన్న సంబంధాలను అభివృద్ధి చేసుకున్నారు. ఈ పరిచయాలను ఉపయోగించుకొని ఆదివారం నాడు జరిగే జర్మన్ వలస కార్మికుల సమావేశాలకు మార్క్స్ హాజరయ్యాడు.

పారిస్‌లో ఉన్న కార్మికుల బృందాల్లో వివిధ రకాలైన సోషలిస్టు సిద్ధాంతాలపై చర్చలు జరిగాయి. సైద్ధాంతిక పోరాటాల గురించి, సోషలిస్టు సిద్ధాంతాలపై కార్మిక సంఘాల్లో జరుగుతున్న చర్చలను గురించి రహస్యమార్గాల ద్వారా మార్క్స్ తెలుసుకునే ప్రయత్నం చేసాడు. ఫ్రెంచ్ కార్మిక వర్గం గణనీయమైన రాజకీయ అనుభవాన్ని కలిగి ఉందని మార్క్స్ గుర్తించారు. ఫ్రెంచ్ కార్మికుల మనస్సులు వైవిధ్యభరితమైన సామ్యవాద సిద్ధాంతాల గందరగోళంతో అలజడిగా ఉన్నాయని తెలుసుకున్నాడు. పారిస్ కార్మికుల్లో ఉన్న పోరాట పద్ధతులను, విప్లవ సాధన పట్ల వారికున్న ఉత్సాహాన్ని గుర్తించిన మార్క్స్ వారి గొప్పతనాన్ని వివరిస్తూ 1844 ఆగస్టు 11న, తత్వవేత్త లుడ్విగ్ ఫ్యూయర్‌బాకు లేఖ రాశారు.

కష్టజీవుల హృదయాల్లో నుండి ఉప్పొంగుతున్న ఉదాత్తత, స్వచ్ఛత, మార్పు పట్ల ప్రగాఢమైన విశ్వాసాన్ని అర్థం చేసుకోవాలంటే ఫ్రెంచ్ కార్మికుల సమావేశాలకు హాజరు కావాలని భావించాడు. ఇంగ్లాండ్ కార్మికవర్గం కూడా ముందడుగు వేస్తున్నప్పటికీ, ఫ్రాన్స్ కార్మిక వర్గానికున్నంత సాంస్కృతిక నేపథ్యం ఇంగ్లీషు కార్మిక వర్గానికి లేదు. "ఏది ఏమైనప్పటికీ మన నాగరిక సమాజం ఆటవికులుగా పరిగణిస్తున్న ఈ సాధారణ జనమే మానవాళి విముక్తి బాటలో నూతన అధ్యాయాలు రచించేందుకు సిద్ధమవుతున్నారని" మార్క్స్ అభిప్రాయపడ్డాడు.

కార్మికసంఘాల్లో పెద్దసంఖ్యలో ఉన్న కార్మికులను మార్క్స్ కలుసుకుని వారితో సిద్ధాంతపరమైన అంశాలపై వివరంగా చర్చలు జరిపాడు. అయినప్పటికీ అయనతో కలిసి పనిచేయడానికి ఎవరూ ముందుకు రాలేదు. అందుకు కార్మికసంఘ నాయకుల్లో ఉన్న అశాస్త్రీ

(మిగతా 34వ పేజీలో)

# పెట్టుబడిదారీ వ్యవస్థ బహుళత్వం

మైఖేల్ హార్డ్, టోని నెగ్రి

సార్వత్రిక పరాయీకరణకు సంబంధించి డేవిడ్ హార్వే చేసిన పరిశీలన మన అధ్యయనానికి అద్భుతమైన పునాది అవుతుంది. ఆయన రాజకీయ కార్యాచరణకు ముఖ్యమైన సూచికలను ప్రస్తావించాడు. ఆయన ప్రతిపాదించిన వివరణలు 1844లో మార్క్స్ రాసిన ఆర్థిక, తత్వశాస్త్ర రాతప్రతుల నుండి 1857/58లోని గ్రుండ్రిసె వరకు విస్తారమైన సామాజిక రంగాన్ని విశ్లేషణకు ఉపయోగించుకున్నాడు. అందువలన పనిలో బాహ్య పరిస్థితులకు అనుగుణంగా మన అంతర్గత శక్తులను వినియోగించటం, ఫలితంగా సమకాలీన సమాజంలో పెరుగుతున్న తీవ్రమైన అసంతృప్తి, ఆవేదనలను వివరించటానికి ఇతర విశ్లేషకుల వలెనే డేవిడ్ హార్వే కూడా పరాయీకరణ భావనను వినియోగించుకున్నాడు. దోపిడీ స్వభావం కలిగిన, విపరీతంగా విసుగుపుట్టిస్తున్న ఈనాటి అనేక ఉద్యోగాలను గురించి–షాపింగ్ మాల్స్‌లో సెక్యూరిటీ గార్డ్ వలె– ఆయన సరిగానే విశ్లేషించాడు. పనిలో ఈ విధమైన పరాయీకరణకు సంబంధించి ఆయన చేసిన విశ్లేషణ ఆయనను సరియైన ఉద్యోగాలు కావాలని, గతంలోని ఉక్కు ఫ్యాక్టరీలో కార్మికుల వంటి ఉద్యోగాలను సక్రమమైనవిగా భావించే స్థితికి తీసుకుపోయింది. ఈనాటివి అర్థం లేని ఉద్యోగాలని, గతంలోనివి అర్థవంతమైన ఉద్యోగాలని హార్వే విశ్లేషణను మనం అనుసరించలేం. కాని ఆయన వాదనలో అది ఒక చిన్న భాగం మాత్రమే. నగరాలలో మధ్య తరగతుల విస్తరణ, వారి ఆర్థికస్థాయి పెరుగుదల, పట్టణాలలో సామాజికంగా పరిశ్రమల వాతావరణం రావటాన్ని గురించి అర్థం చేసుకోవటానికి సామాజికంగా పరాయీకరణను వేతనశ్రమను దాటి విస్తరించటం గురించి చేసినది చాలా ముఖ్యమైన విశ్లేషణ. రుణాల సాలెగూడును గురించి వివరించటానికి కూడా ఆయన పరాయీకరణను వినియోగించాడు. రుణగ్రస్తులను బెదిరించటానికి, భవిష్యత్‌ను తమ అదుపులో ఉంచుకోవటానికి సామాజికంగా విస్తారస్థాయిలో ఉన్న ప్రభుత్వ రుణాలు, విద్యార్థి రుణాలు, వ్యక్తిగత రుణాలు, మునిసిపాలిటీల రుణాలను ఆయుధంగా వినియోగిస్తున్నారని ఆయన విశ్లేషించాడు. మొత్తం సామాజిక పెట్టుబడి, ప్రపంచమార్కెట్ దృక్పథం నుండి ఈ పరాయీకరణ లక్షణాలన్నింటినీ ఆయన అధ్యయనం చేశాడు. విస్తారమైన అనేక రంగాలలో, వివిధ స్థాయిలలో పెట్టుబడి ఏ విధంగా పని చేస్తున్నదన్న విషయాన్ని అర్థం చేసుకోవటం కోసం మన దృక్పథాన్ని విస్తృతం చేసుకోవాలి.

### పెట్టుబడిపై వివిధ మార్గాలలో ప్రజల తిరుగుబాటు

ప్రజలు వివిధ మార్గాల ద్వారా పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేస్తారని, అది న్యాయమైనది, అవసరమైనదీ అనిహార్వే చేసిన వాదన మనలను ఎక్కువగా ఆలోచింపచేస్తుంది. ప్రపంచాన్ని మార్చటానికి మొదటగా విప్లవ సిద్ధాంతం అవసరం అని, దానిని మొదట మనం అర్థం చేసుకోవాలని ఆయన సరిగానే చెప్పారు. ఈ మధ్యకాలంలో అనేక తిరుగుబాట్లు– ఆక్యుపై వాల్‌స్ట్రీట్, గెజిపార్క్ ఉద్యమం, 2011లో ఇంగ్లండ్‌లో రంగు జాతుల ప్రజల తిరుగుబాట్లు– ఎందువలన అశక్తంగా ఉన్నాయో, భిన్నమైన రాజకీయ కార్యాచరణలోకి ఎందుకు వెళ్ళాయో తెలుసుకోవటానికి ఈ సూత్రాలు హార్వేకు ఉపయోగపడతాయని భావించవచ్చు. దీనికి భిన్నంగా ప్రపంచాన్ని మార్చటానికి ప్రయత్నించే ముందు దానిని అర్థం చేసుకోవటం అన్న సూత్రం మనకు రెండు అంశాలను స్పష్టం చేస్తుంది. పెట్టుబడిదారీ పాలనలో ఉన్న బహుళత్వాన్ని అర్థం చేసుకోవటం, విస్తారమైన రంగాలలో ఆధిపత్యం చెలాయిం చటం ద్వారా పెట్టుబడిదారీ దోపిడీ తీసు కుంటున్న వివిధ రూపాలు, ఈ పెట్టుబడిదారీ దోపిడీతో కూడిన పాలనా వ్యవస్థను సవాలు చేస్తూ ప్రస్తుతం వివిధ దేశాలలో, విభిన్న రూపాలలో జరుగుతున్న పోరాటాలను అర్థం చేసుకోవలసిన అవసరాన్ని తెలుపుతున్నది. సమకాలీనంగా జరుగుతున్న కొన్ని పోరాటాల ప్రాధాన్యతను చర్చించటానికి ముందు పెట్టుబడి దారీ పాలనలో ఉండే బహుళత్వానికి అర్థం ఏమిటనేది వివరించవలసిన అవసరం ఉన్నది.

### పరాయీకరణ నుండి విలీనం వరకు

సార్వత్రిక పరాయీకరణకు హార్వే పేర్కొన్న పెట్టుబడికి సంబంధించిన మౌలికాంశాలలో కొన్ని నిజమైన విలీనం-రియల్ సబ్‌స్యూంషన్–మార్క్స్ భావనలను పోలి ఉన్నాయి. సామాజికంగా ప్రపంచం నిజమైన విలీనం సార్వత్రిక పరాయీకరణతో సన్నిహితంగా ముడిపడి ఉన్నది. కానీ విలీనానికి సంబంధించిన రెండు అంశాలు, నామమాత్రమైన, నిజమైన విలీనాలు –ఫార్మల్, రియల్–కలిసి పెట్టుబడిదారీ పాలనలోనిబహుళత్వాన్ని పరాయీయరించటం కన్నా మరింత లోతుగా తెలుసుకోనేలా చేస్తాయి. మన విశ్లేషణను మార్క్స్ అనంతర కాలానికి విస్తరించితే, పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా ప్రస్తుతం జరుగుతున్న పోరాటాలను అర్థం చేసుకోవటానికి ఉపయోగపడుతుంది.

ఈ భావనలపై మార్క్స్ విశ్లేషణతో ప్రారంభిద్దాం. కార్మిక కార్యాచరణకు సంబంధించి మౌలికంగా అవి పెట్టుబడిదారీ పాలనలో ప్రారంభమయ్యాయా, ఆ పాలనకు బయట ప్రారంభమయ్యాయా అన్నదానిపై ఆధారపడి

❝ దానికి బదులుగా వాస్తవ విలీనాన్ని వివిధ రకాలైన భిన్నత్వం ఉన్న దానిగా, ఆ సమాజం లోని విబేధాలు పరస్పరం ప్రభావితం చేసుకొనేవిగా ఉంటాయని విశ్లేషిస్తున్నారు. కేవలం కార్మిక సంబంధాలే కాక, అన్ని సామాజిక సంబంధాలు పెట్టుబడి కింద విలీనం అవుతాయి. వర్గం, జాతి, లింగం, ఇతర అంశాల మధ్య జరుగుతున్న మార్పులను సిద్ధాంతీకరించాల్సిన పరిస్థితికి పెట్టుబడి మనలను నెడు తుంది. ❞



ఫ్యాక్టరీలలో ఉత్పత్తిని ఆధునీకరిస్తున్న పెట్టుబడిదారులు

నామమాత్రమైన, నిజమైన విలీనం మధ్య వ్యత్యాసం ఉంటుందని మార్క్స్ భావించాడు. పెట్టుబడిదారీ విధానంలో కార్మికుల సాధారణ విలీనం పెట్టుబడిదారీ పాలనకు బయట రూపొందిందని, ఉదాహరణకు చెరుకు నరకటం పెట్టుబడిదారీ వ్యవస్థకు బయట రూపొంది, పెట్టుబడి పాలనలోకి తీసుకురాబడింది. చెరుకు నరికే కార్మికులు దిన కూలీలుగా మార్చబడ్డారు. మార్క్స్ ఆలోచనా విధానాన్ని అనుసరించి అటువంటి విషయాలలో కార్మికుల స్వభావం, శ్రమ విధానం కానీ ఏ మాత్రం మారలేదు. కాబట్టి కార్మికుల విలీనం సాధారణమైనది. కార్మికులు అదేపనిని కొనసాగిస్తున్నారు. కొత్త పరిస్థితులలో, కొత్త పాలనలో ఆ పనిచేస్తున్నారు. సాధారణ విలీనంలో గతంలో సామ్రాజ్యవాదం నిర్వహించిన పాత్రను మనం అర్థం చేసుకోవటం ఉపయోగకరంగా ఉంటుంది. రోజా లగ్జెంబర్గ్ 2013లో పెట్టుబడి సమీకరణ పుస్తకంలో పేర్కొన్నట్లుగా యూరోపియన్ సామ్రాజ్యవాద దేశాలు తన సహజమైన హింసాత్మక పద్ధతుల ద్వారా ఆయా దేశాలపై బయటి విధానాలను రుద్ది, పెట్టుబడిదారీ విధానానికి బయట ఉన్న ఆర్థికవ్యవస్థలను, సమాజాలను పెట్టుబడి పాలన కిందికి తీసుకువచ్చాయి. అపుడు మార్క్స్ కార్మికుల సాధారణ విలీన క్రమాన్ని వాస్తవ విలీనానికి భిన్నంగా చూశాడు. పెట్టుబడి తన అధికార పరిధిలో నూతన శ్రమ పద్ధతులను రూపొందించుకొంటుంది. శాస్త్రీయ పరిజ్ఞానాన్ని వినియోగించటం ద్వారా శ్రమ పద్ధతులను ఎలా రూపొందిస్తారు, సాంకేతిక పరికరాలను ఎలా వినియోగిస్తారు తదితర అంశాలపై మార్క్స్ కేంద్రీకరించాడు. బయటి నుండి దిగుమతి అయిన వాటి కన్నా పెట్టుబడిదారీ విధానంలో అభివృద్ధి అయిన శ్రమ పద్ధతులు మౌలికంగా భిన్నంగా ఉండేవి. కాబట్టి సాధారణ విలీనం కాక వాస్తవ విలీనమే పెట్టుబడిదారీ సమాజం రూపొందటంలో ప్రధానమైనదని చెప్పాడు. సాధారణ, వాస్తవ విలీనాల గురించి మార్క్స్ భావనలు అనేక విధాలుగా ఉపయోగకరంగా ఉంటాయి. మార్క్స్ ఉపయోగించిన వాటి కన్నా ఈ చర్చలను ముందుకు తీసుకువెళ్ళటం మనకు రెండంశాలలో ఉపయోగకరంగా ఉంటుంది. ఈ చర్చలను మార్క్స్ పరిశీలించిన కార్మికుల వాస్తవ విలీనం నుండి పెట్టుబడి కింద సమాజం విలీనానికి విస్తరించాలి. పెట్టుబడిదారీ విధానం పనితీరు, పెట్టుబడి వ్యతిరేక పోరాటాలు ఫ్యాక్టరీ పరిధులను దాటి విస్తరించటం జరుగుతున్నదని స్పష్టమవటంతో 1970వ దశాబ్దంలో మాలో ఒకరైన టోని నెగ్రి గ్రుండ్రెసిలోని మార్క్స్ వాదనలను తిరిగి చదవటం, మొత్తం సామాజిక క్రమాన్ని పున:పరిశీలించటం అవసరం అని భావించాడు. ఒకవైపున వాస్తవ విలీనాలను సిద్ధాంతీకరించటం జరుగుతుండగా, మరోవైపున అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాలలో పెట్టుబడిదారీ ఉత్పత్తి సంబంధాలు సామాజిక జీవనం అంతటిలోకి అసాధారణంగా విస్తరించటం, లోతుగా చొచ్చుకుపోవటం జరిగింది. ఇంతకు ముందు మనం చెప్పుకున్న "సార్వత్రిక పరాయీకరణ", "వాస్తవ విలీనం" ఇక్కడ ఒకేచోటుకు చేరాయి. మరోవైపున పెట్టుబడిదారీ పాలనతో సామాజిక జీవనం అంతటికీ విస్తరించిన, అన్ని రంగాలకు సంబంధించి వైవిధ్యభరితమైన పోరాటాలు చేయాలని, అందుకు సాధారణ ఉద్యమాల ద్వారానే కార్మికులకు ఫ్యాక్టరీలపై యాజమాన్యం వస్తుందనే – సిండికలిస్టు– సాంప్రదాయిక నిర్మాణాలున్న సంస్థలు పనికిరావనేది ఈ వాదనలో ఒక ముఖ్యమైన అంశం. వాస్తవ విలీనం ప్రాతిపదికగా సమకాలీన పెట్టుబడిదారీ సమాజాన్ని విశ్లేషిస్తే సామాజిక ఏకత్వం అనేది, మార్క్స్ మాటల్లో చెప్పాలంటే విభేదాలు అంతమైన "నిజమైన పెట్టుబడిదారీ" సమాజం కలిపించదు.

### కొనసాగుతున్న బహుళత్వం

దానికి బదులుగా వాస్తవ విలీనాన్ని వివిధ రకాలైన భిన్నత్వం ఉన్న దానిగా, ఆ సమాజం లోని విబేధాలు పరస్పరం ప్రభావితం చేసుకొనేవిగా ఉంటాయని విశ్లేషిస్తున్నారు. కేవలం కార్మిక సంబంధాలే కాక, అన్ని సామాజిక సంబంధాలు పెట్టుబడి కింద విలీనం అవుతాయి. వర్గం, జాతి, లింగం, ఇతర అంశాల మధ్య జరుగుతున్న మార్పులను సిద్ధాంతీకరించాల్సిన పరిస్థితికి పెట్టుబడి మనలను నెడుతుంది. ఈ అంశాలను ఒక కాలానికి చెందిన, సుమారుగా 1970లకు చెందిన వాటిగా మనం భావిస్తే, సాధారణ విలీనం ప్రధానంగా ఉన్న సమాజం నుండి వాస్తవ విలీనం ప్రధానంగా ఉన్న సమాజానికి మనం మార్పు చెందామని స్పష్టమౌతున్నది. అయినప్పటికీ సాధారణంగా విలీనమైన సమాజం పూర్తిగా అంతం కాలేదు. అన్నింటినీ తనలో భాగంగా చేసుకొంటూ, కార్మికులతోనే కాక పెట్టుబడిదారీ విధానానికి బయటి నుండి వచ్చిన వివిధ రకాలైన సామాజిక నిర్మాణాలతో కలిసి పెట్టుబడి ఇప్పటికీ పనిచేస్తున్నది. ఇటువంటి పరిస్థితులలో సాధారణమైన, వాస్తవమైన విలీనాల మధ్య మార్పుల క్రమం కొనసాగుతున్నది. గతానికి ప్రస్తుతానికి సంబంధించిన వాటికి మధ్య, వివిధ విభాగాల మధ్య, పెట్టుబడిదారీ అభివృద్ధిలోని వివిధ

> "కాని జాతి వివక్షతో కూడిన పెట్టుబడిదారీ విధానం, పెట్టుబడిదారీ విధానం సాపేక్షంగా స్వతంత్ర మైనవి. ఒకటి మరొకదానికి లొంగిపోయి ఉండటం లేదా ఒకదానిపై మరొకటి ఆధిపత్యం చెలాయించటం ఉండదు. అదే సమయంలో సమకాలీన సమాజంలో రెండింటి పని, మనుగడ పరస్పరం ముడిబడిపోయి, ఒకటి ఉనికిలో ఉండటంపై మరొకదాని ఉనికి ఆధారపడి ఉన్నాయి."

విభాగాల మధ్య లింకుగా సాధారణమైన విలీనం పనిచేస్తున్నది. పెట్టుబడిదారీ పద్ధతులతో వైరుధ్యాలను, నిర్మాణాలను తన ఆధిపత్యంలో ఉంచుకున్నచోట నిరంతరం ఉత్పత్తి, పునరుత్పత్తి చేస్తుండటాన్ని వాస్తవ విలీనం వెల్లడి చేస్తున్నది. లాంఛనమైన, వాస్తవ విలీనాలను గురించి మన చర్చ డేవిడ్ హార్వే వివరణల నుండి ప్రారంభం కావటం లేదన్న స్పష్టమైన అవగాహనతో మనం ఉండాలి. పెట్టుబడిదారీ విధానంలోని బహుళత్వం ఆయన అంచనాలకు అనుగుణంగా ఉన్నదని మనం భావిస్తున్నాం. పెట్టుబడిదారీ విధానంలోని విభేదాలను, ప్రాంతాల మధ్య, ముఖ్యంగా అభివృద్ధి చెందిన దేశాల నుండి వెనుకబడిన దేశాల వరకు ప్రపంచవ్యాపితంగా ఉన్న బహుళత్వాన్ని ఎత్తిచూపటంలో ఆయన ప్రధానమైన వ్యక్తిగా ఉన్నాడు. ఏ విధమైన బహుళత్వాలను గుర్తించారు, అవి అంతర్గతమైనవా, బాహ్యమైనవా, ఈ బహుళత్వాలను గుర్తించటం ద్వారా ఏ విధమైన రాజకీయ సంస్థల ఏర్పాటు, కార్యాచరణలకు అవకాశాలు కలిగాయనేది వీటన్నింటి కన్నా అతి ముఖ్యమైనది.

### జాతి, పితృస్వామిక పెట్టుబడిదారీ విధానం

సాధారణ, నిజమైన విలీనాల మధ్య జాతి వివక్ష పెట్టుబడిదారీ, పితృస్వామిక పెట్టుబడిదారీ విధానాలు ఉన్నాయి. జాతి వివక్ష, పితృస్వామిక పెట్టుబడిదారీ విధానాలకు చెందిన మేధావులు ఈ పదాలను ఉపయోగించనప్పటికీ సాధారణ, నిజమైన విలీనాలను గురించిన విశ్లేషణలను మరింత ముందుకు తీసుకుపోతున్నారు. ఉదాహరణకు యూరప్‌లో పెట్టుబడిదారీ సంబంధాలు అభివృద్ధి అవుతున్నపుడు వారు ఆఫ్రికన్లను మాత్రమే కాక ఐరిష్, స్లావ్ తదితర జాతుల పట్ల ఉన్న వివక్ష భావాలను కూడా వినియోగించుకున్నారని పేర్కొంటూ సెడ్రిక్ రాబిన్‌సన్ జాతి పెట్టుబడిదారీ విధానంపై తన అధ్యయనాన్ని కొనసాగించాడు. జాతుల చిహ్నాలను, జాతుల వారసత్వాన్ని సాధారణ విలీనం ద్వారా పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానం తనలో ఇముడ్చుకున్నది. రాబిన్‌సన్ భావాన్ని రాబిన్ డి జి కెల్లి మరింతగా విపులీకరించాడు. పెట్టుబడిదారీ విధానం, జాతివాదం పాత వ్యవస్థను బద్దలు కొట్టుకొని రాలేదు. బానిసత్వం, హింస, సామ్రాజ్యవాదం, సామూహిక మానవ హననం తదితరాలపై ఆధారపడిన ఆధునికమైన ప్రపంచ వ్యవస్థ అయినపెట్టుబడిదారీ విధానాన్ని ఏర్పాటు చేయటం కోసం గతంలో ఉన్నవాటి నుండి అభివృద్ధి అయ్యాయని ఆయన చెప్పాడు. కార్మికులను చీల్చటం, బానిసత్వాన్ని, పేదరికాన్ని సమర్థించటం కోసం కొందరు కుట్ర చేయటం ద్వారా పెట్టుబడిదారీ విధానం జాతి వివక్షతో కూడినది కాలేదు. పశ్చిమ దేశాలలోని ఫ్యూడల్ సమాజాలలో ముందుగానే జాతి వివక్ష విస్తరించి ఉన్నది. జాతి, జాతి వివక్షపై ఆధారపడి అధికారం చెలాయించే వ్యవస్థలు ముందు నుండి ఉన్నాయి. ఇవి ప్రమాదవశాత్తు పెట్టుబడిదారీ విధానంలోకి వచ్చి చేరినవో, అనుకోకుండా సంభవించిన సంఘటనలో కావని ఇది స్పష్టం చేస్తున్నది. (తర్వాత కాలంలో వీటిని పెట్టుబడిదారీ విధానంలో భాగస్వాములుగా చేయటం, పునర్వినియోగించుకోవటం జరిగింది). పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానంలో ఒకభాగమైన జాతి వివక్షతో కూడిన పెట్టుబడిదారీ విధానం పెట్టుబడిదారీ పాలన కొనసాగటంలో ముఖ్యపాత్ర నిర్వహిస్తున్నది. జాతి ఆధిపత్య వ్యవస్థ పెట్టుబడి దారీ విధానానికి లోబడి ఉంటుందన్న అంశాన్ని తిరస్కరించటం, జాతి ఆధిపత్య విధానానికే పెట్టుబడి లోబడి ఉంటుందన్న అంశాన్ని చెప్పుకోవటం కోసం జాతి వివక్షతో కూడిన పెట్టుబడిదారీ విధానం ప్రయత్నిస్తుంది. కాని జాతి వివక్షతో కూడిన పెట్టుబడిదారీ విధానం, పెట్టుబడిదారీ విధానం సాపేక్షంగా స్వతంత్ర మైనవి. ఒకటి మరొకదానికి లొంగిపోయి ఉండటం లేదా ఒకదానిపై మరొకటి ఆధిపత్యం చెలాయించటం ఉండదు. అదే సమయంలో సమకాలీన సమాజంలో రెండింటి పని, మనుగడ పరస్పరం ముడిబడిపోయి, ఒకటి ఉనికిలో ఉండటంపై మరొకదాని ఉనికి ఆధారపడి ఉన్నాయి.

### ఫెమినిస్టు పెట్టుబడిదారీ విధానం

జాతి వివక్షపై ఆధారపడిన పెట్టుబడిదారీ విధానాన్ని గురించిన విశ్లేషణలతో పాటే పెట్టుబడి చరిత్ర, కుటుంబ వారసత్వ ఆధిపత్యంపై ఆధారపడిన పెట్టుబడిదారీ విధానం గురించిన సిద్ధాంతాలపై మహిళా ఉద్యమవాదులు – ఫెమినిస్టు– చాలా కాలం నుండి చర్చలు చేస్తున్నారు. పితృస్వామ్య వ్యవస్థ చాలాకాలం క్రితమే పెట్టుబడిని సృష్టించిందని, కాబట్టి జాతి వివక్షతో కూడిన పెట్టుబడిదారీ విధానం నుండి పితృస్వామ్య వ్యవస్థ ఉద్భవించలేదని జాతి వివక్షపై ఆధారపడిన పెట్టుబడిదారుల వలెనే సోషలిస్టు మహిళా ఉద్యమకారులు కూడా చెబుతారు. లింగం, లింగ ఆధిపత్యానికి సంబంధించిన నిర్మాణాలు గతంలో కూడా ఉన్నా పితృస్వామ్య వ్యవస్థ చరిత్ర అంతటా ఒకే విధమైన నిర్మాణంతో ఉన్నదనేది సరికాదు. దానికి బదులుగా పెట్టుబడిదారీ విధానం పితృస్వామ్య వ్యవస్థను తనకు అనుగుణంగా మలచుకొన్నది. సంక్లిష్టమైన, అవసరానికి అనుగుణంగా మార్చుకోగల విధంగా లింగ విభజనతో కూడిన శ్రామికుల విధానాన్ని రూపొందించింది. దానితో పాటుగా నూతనమైన కుటుంబ నిర్మాణాన్ని ఏర్పరచుకొన్నది. లింగ ఆధిపత్య విధానాన్ని గురించిన చారిత్రక అంశాలు ఉన్నా పెట్టుబడిదారీ పాలనలో లింగ ఆధిపత్యం స్వతంత్రంగా ఉండాల్సిన అవసరం ఉండదు. కాని జాతి వివక్షపై ఆధారపడిన పెట్టుబడిదారీ విధాన సమర్థకులు చెబుతున్నట్లుగానే మహిళల ఆధిపత్యానికి సంబంధించిన చారిత్రకాంశాలు కూడా పెట్టుబడిదారీ వారసత్వ విధానంతో అల్లుకుపోయి ఉన్నాయి. అయినప్పటికీ అది సాపేక్షికంగా స్వాతంత్ర్యాన్ని కలిగి ఉంటుంది.

### పెట్టుబడి – పితృస్వామిక వ్యవస్థల మధ్య చారిత్రక సంబంధం

ఫెమినిస్టు సిద్ధాంతం ఏ మాత్రం కేంద్ర స్థానంలో లేకపోయినప్పటికీ పెట్టుబడి, పితృస్వామ్య వారసత్వానికి సంబంధించిన చారిత్రక సంబంధాలను గురించి 1970–80లలో మహిళా సోషలిస్టు ఉద్యమకారులు లోతైన అధ్యయనం చేశారు. 1970లలో జరిగిన చర్చలను గురించి చాలా మంది మహిళా ఉద్యమకారులు ఇపుడు పునరాలోచన చేస్తున్నారు. అయినప్పటికీ జాతి వివక్షతో కూడిన పెట్టుబడిదారీ విధానం, పితృస్వామ్యంపై ఆధారపడిన పెట్టుబడిదారీ విధానం గురించి చాలా చర్చలు

> **“ ప్రాథమికంగా ప్రకృతిపరంగా ఉమ్మడిగా ఉన్నదానిని బలవంతంగా లాక్కోవటం, అత్యంత ముఖ్యమైనది సామాజికంగా ఉమ్మడి ఉత్పత్తిని ప్రభుత్వం కాజేయటం ద్వారా సమకాలీన పెట్టుబడిదారీ ఉత్పత్తి, పునరుత్పత్తి క్రమాలు జరుగుతున్నాయి. ఉమ్మడి అనేది అన్ని కాలాల్లోనూ ఒకే విధంగా ఉండేది కాదు. దానిలో తీవ్రమైన వైవిధ్యంతో కూడిన అంశాలుంటాయి. అవి ఒకదానిపై ఒకటి ప్రభావం చూపుతుంటాయి. ”**




**మహిళా హక్కులకోసం సాగుతున్న ఫెమినిస్టు ఉద్యమాలు**

జరుగుతున్నాయి. కానీ సమకాలీన సమాజంలో సాధారణ, వాస్తవ విలీనాలు పనిచేస్తున్న తీరును గురించి ఇక్కడ మనం ప్రధానంగా చర్చించాలను కుంటున్నాం. మరోవైపున జాతి వివక్ష, పితృ స్వామ్యం పెట్టుబడిదారీ వ్యవస్థకు అనుకోకుండా ఎదురైన అంశాలు కాదు. అవి దాని ఆధిపత్యా నికి లోబడి ఉండవు. అవి సాపేక్షంగా స్వతంత్ర మైన నిర్మాణాలు కలవి. అవి లాంఛనంగా పెట్టుబడిదారీ విధానంలో కలిసిపోయాయి. మరోవైపున జాతి వివక్ష, లింగ ఆధిపత్య వాదా లు చారిత్రకంగా మార్పుకు అతీతమైనవి కాదు. అందుకు భిన్నంగా సంపూర్ణంగా మార్పు చెంద గల, నవీకరించబడే విధంగా పెట్టుబడిదారీ సమాజంలో, దాని ప్రపంచవ్యాపిత ఉత్పత్తి విధానంలో విలీనం అయ్యాయి. సాధారణ, వాస్తవ విలీనాలు ఒకదానికొకటి వ్యతిరేకమైనవి కాదు. అందుకు భిన్నంగా పెట్టుబడిదారీ పాలనలో ఉన్న వైవిధ్యాన్ని అవి వెల్లడిస్తున్నాయి. జాతి వివక్ష, వారసత్వ వ్యవస్థ పెట్టుబడిదారీ విధానంలో భాగంగా ఉండి, సాధారణ, వాస్తవ విలీనాలతో మరింతగా రాటుదేలటానికి అవి అవసరంగా ఉన్నాయి. ఈ వైవిధ్యతల నిరం తర మార్పులలోని సాధారణాంశాలను పరిశోధించటానికి మేము మా నూతన అధ్యయనాలలో ప్రయత్నం చేశాం. ప్రాథమికంగా ప్రకృతి పరంగా ఉమ్మడిగా ఉన్న దానిని బలవంతంగా లాక్కోవటం, అత్యంత ముఖ్యమైనది సామాజికంగా ఉమ్మడి ఉత్పత్తిని ప్రభుత్వం కాజేయటం ద్వారా సమకాలీన పెట్టుబడిదారీ ఉత్పత్తి, పునరుత్పత్తి క్రమాలు జరుగుతున్నాయి. ఉమ్మడి అనేది అన్ని కాలాల్లోనూ ఒకే విధంగా ఉండేది కాదు. దానిలో తీవ్రమైన వైవిధ్యంతో కూడిన అంశా లుంటాయి. అవి ఒకదానిపై ఒకటి ప్రభావం చూపుతుంటాయి. ఆ విధంగా ఉమ్మడి అనేది పెట్టుబడిలోని వైవిధ్యాలను అర్థం చేసుకోవ టానికి తోడ్పడుతుంది.

### జాతి వివక్ష, ఫెమినిస్టు, పెట్టుబడి వ్యతిరేకుల కలయిక

రాజకీయ కార్యాచరణలోకి వెళ్ళేటపుడు పెట్టుబడిదారీ పాలనా నిర్మాణంలోని వైరుధ్యాలను వెల్లడి చేయాలనే విషయంలో స్పష్టంగా ఉండాలి. మహిళల అణచివేతను కేంద్ర అంశంగా చేసుకొని పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని సోషలిస్టులు ఆలోచించటం లేదని ఐరిస్ యంగ్ రాశాడు. జాతి వివక్ష వ్యతిరేక ఉద్యమాలు అతి ముఖ్యమైనవని, కాని అవి పెట్టుబడిదారీ విధానానికి బయటి సమస్య అని మార్క్సిస్టు సిద్ధాంత చరిత్ర అంతటా సమాంతర వాదనలున్నాయి. ఈ విధమైన మార్క్సిస్టు, ఫెమినిస్టు సిద్ధాంతాలకు సంబంధించి సింజియా అర్రుజ్జా ఒక నూతన వాదనను తెచ్చింది. పెట్టుబడి, వాస్తవ విలీనాలకు సంబంధించి ఒక ఐక్య సిద్ధాంతాన్ని అభివృద్ధి చేయటానికి ఆమె ప్రయత్నం చేసింది. ఈ ఐక్య సిద్ధాంతంలోని ప్రధానాంశం ఫెమినిజం, మహిళల అణచివేత, జాతి వివక్ష రెండు స్వతంత్రమైన వ్యవస్థలకు చెందినవి కాదు. గతంలో సామాజిక జీవితంలో ఉన్న పద్ధతులను –ఫార్మ్స్– అంతం చేసిన సుదీర్ఘమైన చరిత్రక్రమంలో అవి పెట్టుబడిదారీ సమాజంలో విడదీయరాని భాగం అయ్యాయి. పితృస్వామిక, జాతి వివక్ష సంబంధాలను పెట్టుబడి విలీనం చేసుకున్న విధంగానే అవి కూడా –జాతి వివక్ష, పితృస్వామిక విధానాలు– పెట్టుబడిదారీ సంబంధాలను విలీనం చేసుకున్నాయి.

ఉమ్మడి సంపదను కాజేసే విధంగా సమకాలీన పెట్టుబడిదారీ ఉత్పత్తి, పునరుత్పత్తి జరుగుతున్నదని నిర్ధారించటానికి మనం ప్రయత్నం చేస్తున్నాం. ఈ వ్యవస్థల మధ్య సంబంధాలు అంతర్గతమైనవి. పితృస్వామిక వ్యవస్థ, జాతి వివక్ష, పెట్టుబడి పరస్పరం సంబంధం కలవైతే ఫెమినిస్టు, జాతి వివక్ష వ్యతిరేక, పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాలు కూడా సమానత ప్రాతిపదికపై కలిసి వ్యవహరించాలి. ప్రస్తుతం విస్తారంగా జరుగుతున్న పోరాటాల ప్రాధాన్యత, శక్తిని తెలుసుకోవటానికి, ఆచరణలో వాటిని కలిపి నడపటానికి పాలనా వ్యవస్థ నిర్మాణంలోని వైవిధ్యాన్ని ముందుకు తీసుకురావటం మనకు సహాయపడుతుంది. అనేకమంది ఆందోళనకారులు ఈ అంశాల ప్రాధాన్యతను గుర్తించారు. వైవిధ్యాన్ని గురించి విశ్లేషణ, పోరాటాల సమన్వయం మధ్య సంబంధాన్ని నీ–ఉన్–మీనోస్ ఉద్యమం సందర్భంగా అర్జెంటైనా, ఇటలీ ఇతర చోట్ల జరిగిన మహిళల సమ్మె పోరాటాలలో స్పష్టంగా చూడవచ్చు. మహిళలను హత్య చేయటం, కుటుంబం, పనిప్రదేశం, బజారులో మహిళలపై జరుగుతున్న అన్ని రకాలైన హింసకు వ్యతిరేకంగా నీ–ఉన్–మీనోస్ ప్రారంభమైంది. మహిళలపై జరుగుతున్న హింస, ప్రత్యేకంగా మహిళలను హత్య చేయటం పితృస్వామిక పద్ధతుల్లో

అత్యంత క్రూరంగా, నిరంకుశంగా అమలు జరుగుతున్నదని స్పష్టం చేస్తున్నది. దానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమం పితృస్వామిక వ్యవస్థ అమలును, దాని నిర్మాణాలను సవాలు చేస్తున్నది. మహిళలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమం పెట్టుబడికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటమని కార్యకర్తలకు తెలుసు. సమ్మెను రాజకీయ ఆయుధంగా మార్చాలి అనే ప్రతిపాదనతో ఫెమినిస్టు పోరాటాలు, పెట్టుబడి వ్యతిరేక పోరాటాలు ఏకం కావాలి. అర్జెంటైనా నీ-ఉన్-మీనోస్ ఉద్యమ కార్యకర్తలు మహిళలకు వ్యతిరేకంగా జరుగుతున్న హింసను రాజకీయంగా ప్రచారం చేయటం కోసం మొదటగా మహిళల సమ్మెను వినియోగించుకున్నారు. మహిళలు కేవలం హింసకు బలయ్యేవారు మాత్రమే కాదని, శక్తివంతంగా ప్రతిఘటించగలవారు కూడానని వారు చూయించారు. రెండోదశలో సమ్మె కొనసాగుతున్నపుడు పెట్టుబడికి, పితృస్వామ్యానికి మధ్య ఉన్న సంబంధం వారికి అర్థమయింది. మహిళా కార్మికులలో ఉన్న వైవిధ్యాన్ని కూడా స్పష్టం చేసింది. ప్రమాదకరమైన, అసంఘటిత, గృహ, వలసలుపోవటం లాంటి పనులు సహాయకంగా కాకుండా ప్రధానమైనవిగానే ఉన్నాయని, ప్రస్తుత దోపిడీకి, అదనపు విలువను గుంజుకోవటానికి అవే ప్రధానమైనవని వెరోనికా గారో వివరించింది. పెట్టుబడిదారీ సామాజిక సంబంధాలను, ఉత్పత్తి సంబంధా లలో అంతర్గతంగా ఉన్న లింగ ఆధిపత్య దృక్పథంతో ఫెమినిస్టు ఉద్యమం విశ్లేషణ చేసింది. సమ్మెకు కార్మికులు వెళ్ళిన విధంగానే మహిళలు కూడా వెళ్ళవచ్చునని చెప్పింది. పెట్టు బడి లింగ ఆధిపత్య ధోరణితోనే పనిచేస్తుందని, మరో విధంగా పని చేయజాలదని కూడా చెప్పింది. అటువంటి సమ్మె పాత పద్ధతిలో కేవలం ఫ్యాక్టరిలో పనిని ఆటంకపరచటమే కాకుండా పనిచేయకుండా ఉండటం, పనినుండి ఉపసంహరించుకోవటం, పనికి విఘాతం కల్పించటంలాంటి వివిధ రూపాలను తీసుకుంటుంది. అర్జెంటైనాలో మహిళా కార్మికుల సమ్మెకు సన్నాహంగా నీ-ఉన్-మీనోస్ ఫ్యాక్టరీ మహిళా కూటములు, విద్యార్థి కూటములు, ఇతరుల వద్దకు వెళ్ళి మీరు ఏ విధంగా సమ్మె చేస్తారు, సమ్మెలో మీరు ఎక్కడ ఉంటారు, మీరు ఏ విధంగా సమ్మెలోకి వెళతారు తదితర అంశాలపై అధ్యయనం నిర్వహించారు. మహిళల సమ్మె ఈ సందర్భాలను, అనుభవాలన్నింటినీ కలిపింది. ఉత్పత్తి అంతకంతకు ఎక్కువగా

**"ఇంతకు ముందు మనం ప్రస్తావించిన ఫెమినిస్టు, జాతి వివక్ష వ్యతిరేక ఉద్యమాలు పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాలు మాత్రమే కాక, వారసత్వ ఆధిపత్యానికి, తెల్లజాతి ఆధిపత్యానికి, వలసవాదం తదితరాలకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాలు కూడా. అవి పెట్టుబడిదారీ వ్యతిరేక పోరాటాలు కాబట్టి, పెట్టుబడిదారీ వ్యతిరేక పోరాటాలు జాతి వివక్ష, లింగ ఆధిపత్యాలను ప్రతిఘటిస్తాయి కాబట్టి ఈ పోరాటాలను ఐక్యంగా సాగించవచ్చు."**

సామాజికం కావటం వలన సాంప్రదాయ పద్ధతిలో జరుగుతున్న సమ్మె కూడా సామాజిక సమ్మెగా మార్పు చెందాలనే ఒక ముఖ్యమైన సాధారణ అంశం నీ-ఉన్-మీనోస్ చేసిన అధ్యయనంలో ముందుకొచ్చింది. మహిళలపై హింసకు వ్యతిరేకంగా, పితృస్వామిక నిర్మాణాలకు వ్యతిరేకంగా జరుగుతున్న మహిళల పోరాటాలు పెట్టుబడికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాలేనని నీ -ఉన్-మీనోస్ స్పష్టం చేసింది. జాతి వివక్ష వ్యతిరేక పోరాటాలు, అమెరికాలో జరిగిన బ్లాక్ లైవ్స్ మేటర్ పోరాటాలు, దక్షిణాఫ్రికాలోని ఫాలిస్ట్ విద్యార్థుల ఉద్యమాలు, రోడ్స్ మస్ట్‌ఫాల్, ఫీస్ మస్ట్‌ఫాల్ ఉద్యమాలు వీటికి సమాంతరంగా జరుగుతున్నాయి.

సామాజిక ఉత్పత్తి, సామాజిక యూనియనిజం, సామాజిక సమ్మె, పోలీసు కార్యకలాపాల నుండి జైళ్ళు, పారిశ్రామిక కేంద్రాల వరకు, జాతిపరంగా విభజించబడ్డ ప్రభుత్వ విదానాలు, కార్మిక వ్యవహారాలు, సంపదను గుంజుకోవటానికి జాతి వివక్షను ఉపయోగించుకొంటున్న ప్రభుత్వాలు పెట్టుబడిదారీ పాలనతో ముడిపడి ఉన్నాయని, మన విశ్లేషణతో స్పష్టమౌతున్నది. తెల్లజాతి ఆధిపత్యాన్ని సవాలు చేయాలంటే పెట్టుబడిదారీ విధానాన్ని సవాలు చేయాలి. పెట్టుబడిదారీ విధానాన్ని సవాలు చేయాలంటే తెల్లజాతి ఆధిపత్యాన్ని సవాలు చేయాల్సినంతగా అవి పరస్పరం అల్లుకుపోయా యి. జాతి వారసత్వ ఆధిపత్యానికి తీవ్రమైన సవాలు ఎదురైందంటే అది పెట్టుబడిదారీ విధానానికి కూడా మరణాంతకమైన ప్రమాదం అవుతుంది. కార్మిక ఉద్యమాలు, పెట్టుబడిదారీ విధాన వ్యతిరేక ఉద్యమాలు గతం కన్నా ఎక్కువగా జాతి వివక్ష, మహిళల అణచివేతకు వ్యతిరేకంగా సాగుతున్న ఉద్యమాలను గురించి తీవ్రంగా ఆలోచించాలి. జాతి వివక్షకు వ్యతిరేకంగా జరుగుతున్న ఫెమినిస్టు ఉద్యమాలు మరింత ప్రత్యక్షంగా, చైతన్యవంతంగా పెట్టు బడిదారీ విధానానికి వ్యతిరేకంగా ఉండాలి. నిస్సందేహంగా ఇది ముఖ్యమైన విషయం అయినప్పటికీ మనం ప్రధానంగా చర్చిస్తున్న విషయం ఇదికాదు. పోరాటాలు ఒక క్రమంలో సాగటం నుండి వైవిధ్యభరితంగా సాగటంపై చర్చ జరగాలి. ప్రధానంగా ఎక్కువ ప్రాంతాలలో పెట్టుబడి, తెల్లజాతి ఆధిపత్యం, వారసత్వ ఆధిపత్య విధానం మధ్య సంబంధాలు, అంతర్గత మైనవా, బహిర్గతమైనవా అన్న అంశంపైకి మన చర్చ మళ్ళుతుంది. జాతి, లింగ వివక్ష సమస్యలు బాహ్యమైనవి అయి, అవి పెట్టుబడి విధానంలోకి చొరబడినవి అయితే అపుడు వివిధ రకాలైన పోరాటాలు విడిగానే సాగాల్సి ఉంటుంది. అందుకు బదులుగా జాతి, లింగ ఆధిపత్య ధోరణులు పెట్టుబడికి అంతర్గతమైనవి అయితే, జాతి వివక్ష, వారసత్వ ఆధిపత్యం పెట్టుబడికి కాక, పెట్టుబడిదారీ పనితీరుకు సంబంధించి చారిత్రకంగా అభివృద్ధి అయినవి అయితే ఆ పోరాటాలను ఐక్యంగా నడపటం సాధ్యం కావటమే కాక, తప్పనిసరి అవసరం కూడా. ఇంతకు ముందు మనం ప్రస్తావించిన ఫెమినిస్టు, జాతి వివక్ష వ్యతిరేక ఉద్యమాలు పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాలు మాత్రమే కాక, వారసత్వ ఆధిపత్యానికి, తెల్లజాతి ఆధిపత్యానికి, వలసవాదం తదితరాలకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాలు కూడా. అవి పెట్టుబడిదారీ వ్యతిరేక పోరాటాలు కాబట్టి, పెట్టుబడిదారీ వ్యతిరేక పోరాటాలు జాతి వివక్ష, లింగ ఆధిపత్యాలను ప్రతిఘటిస్తాయి కాబట్టి ఈ పోరాటాలను ఐక్యంగా సాగించవచ్చు.

ఈ సంబంధాలు బాహ్యమైనవని భావించే వారు సమైక్య పోరాటాలను విమర్శించవచ్చు. 1905 విప్లవ వైఫల్యం తర్వాత విఫలమైన తిరుగుబాటు తమ స్వంత పోరాటాలకు అంతర్గతమైనదని, తమ సామాజిక, రాజకీయ

> **"మొదటి అంశం మనం పైన చెప్పిన విధంగా వైవిధ్యం ఉమ్మడిగా పెట్టుబడిని ఉత్పత్తి, పునరుత్పత్తి చేస్తుంది. పెట్టుబడిలో ఉన్న తీవ్రమైన వైవిధ్యాలను అర్థం చేసుకోవటానికి అది దోహదం చేస్తుంది. రెండవది వైవిధ్యం రాజకీయ కార్యాచరణకు, వివిధ రాజకీయ అభిప్రాయాలతో ఉన్నవారిని ఐక్యంగా కలుపుకెళ్ళటానికి దారితీస్తుంది. సామాజికపరమైన వైవిధ్యం ఉన్నవారిలో విరుద్ధాంశాలను చూడటం కాక ఐక్యతకు విస్తృతంగా ఉన్న అవకాశాలను చూడాలి."**




నల్లజాతి వారి అణచివేతకు వ్యతిరేకంగా అమెరికాలో ఉద్యమాలు

చరిత్రలో ఒక అధ్యాయమన్న విషయాన్ని అర్థం చేసుకోవటంలో విఫలమై, అది తమకు బాహ్యమైనదని భావించిన జర్మన్ కార్మికవర్గం రష్యన్ కార్మికవర్గానికి అంతర్జాతీయ సంఘీభావం మాత్రమే తెలపటాన్ని రోజా లగ్జెంబర్గ్ విమర్శించింది. బలహీనమైన రష్యన్ సోదరులకు సానుభూతి తెలపటాన్ని తక్కువగా చూసిన లగ్జెంబర్గ్ పోరాటాల మధ్య అంతర్గత సంబంధాన్ని గుర్తించకపోవటమే లోపమని భావించింది. సంఘీభావాన్ని వ్యక్తం చేయటంపై లగ్జెంబర్గ్ చేసిన విమర్శ మన చర్చకు ఉపయోగపడుతుంది. పెట్టుబడికి, పితృస్వామిక ఆధిపత్యానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాలను ఐక్య కూటములుగా ఏర్పాటుచేయవచ్చు. వాటికి సంఘీభావం తెలుపవచ్చు. జాతి వివక్ష పెట్టుబడిదారీ విధానం, పితృస్వామ్య పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాలు అంతర్గతమైనవి. కాబట్టి ఇతరులు చేసే పోరాటాలు బాహ్యమైనవి అవుతాయి. ఈ పోరాటాలు, ఇటువంటి వాటినన్నింటినీ కలిపే విధంగా విప్లవ కార్యచరణ సాగాలి.

ఫెర్గుసన్ పోరాటాల పెట్టుబడిదారీ వ్యతిరేక స్వభావాన్ని అర్థం చేసుకోలేని డేవిడ్ హార్వే అశక్తతను డేవిడ్ రోడిగర్ విమర్శించాడు. జాతి వివక్ష, పితృస్వామిక అణచివేత ఉన్న పెట్టుబడిదారీ విధానాన్ని వీటితో నిమిత్తం లేని పెట్టుబడిదారీ విధానంగా ఆయన అర్థం చేసుకోవటంలోనే ఈ లోపం ఉన్నదని ఆయన చెప్పాడు. పెట్టుబడి పాలనలో వైవిధ్యాలు ఉన్నాయని సైద్ధాంతికంగా గుర్తించి, పితృస్వామిక, తెల్లజాతి, పెట్టుబడి ఆధిపత్యానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాల మధ్య ఆచరణలో ఐక్యత ను సాధించటం ఒక మంచి ప్రారంభం అవు తుంది. వీటన్నింటినీ కలపటానికి కొన్ని నిబంధనలు ఉండాలి. మార్క్సిస్టు సాంప్రదాయం ప్రకారం దీనిని విశదీకరించా లంటే రాజకీయ పోరాటాలు జరపటానికి వర్గ సమీకరణను తక్షణ ప్రాతిపదికగా చూడరాదు. అందుకు బదులుగా ఈ రోజు వర్గ పొందిక ఎలా ఉందనేది అధ్యయనం చేయాలి. ఆ ప్రాతిపదికపై రాజకీయ కార్యకలాపాలు నిర్వహించాలి. సమకాలీన సమాజంలో పెట్టుబడి ఉత్పత్తి, పునరుత్పత్తిలో పెట్టుబడి పాలన, జాతి వివక్ష, లింగ ఆధిపత్యా లు సహజమైన అవసరాలుగా ఉన్నాయి. జాతి వివక్ష, పితృస్వామిక పెట్టుబడిదారీ విధానాల విశ్లేషణ స్పష్టం చేసిన విధంగా పెట్టుబడిదారీ పాలనలో ఇవి ముఖ్యాంశాలుగా ఉన్నాయి. వైవిధ్యాలను గుర్తించటం వలన ప్రస్తుతం వర్గా లలో జరుగుతున్న పరిణామాలను, సాధారణం గా జరుగుతున్న పోరాటాలలోని రాజకీయ అంశాలను అర్థం చేసుకోవటానికి దోహదం చేస్తుంది.

మొదటి అంశం మనం పైన చెప్పిన విధంగా వైవిధ్యం ఉమ్మడిగా పెట్టుబడిని ఉత్పత్తి, పునరుత్పత్తి చేస్తుంది. పెట్టుబడిలో ఉన్న తీవ్రమైన వైవిధ్యాలను అర్థం చేసుకోవటానికి అది దోహదం చేస్తుంది. రెండవది వైవిధ్యం రాజ కీయ కార్యాచరణకు, వివిధ రాజకీయ అభిప్రాయాలతో ఉన్నవారిని ఐక్యంగా కలుపుకెళ్ళటానికి దారితీస్తుంది. సామాజికపరమైన వైవిధ్యం ఉన్నవారిలో విరుద్ధాంశాలను చూడటం కాక ఐక్యతకు విస్తృతంగా ఉన్న అవకాశాలను చూడాలి. చివరి అంశం వైవిధ్యంతో ఉన్న వాటిని రాజకీయ పోరాటాల ద్వారా ఐక్యం చేయటానికి అవకాశం ఉంటుంది. విభిన్నంగా ఉన్న సమస్యల విశ్లేషణతో పెట్టుబడిదారీ విధానంలోని రాజకీయ వైవిధ్యాన్ని గుర్తించటం, స్థిరమైన రాజకీయ లక్ష్యంతో పోరాటాలు కొనసాగించేవరకు మన దృక్పథం విస్తరించింది.

ఆ విధంగా డేవిడ్ హార్వే విశ్లేషణ చేసిన సార్వత్రిక పరాయీకరణ జరుగుతున్న సమాజంలో బహుళత్వం అమలులో ఉన్న వాటిని ప్రశ్నిస్తూ, శక్తివంతంగా అభివృద్ధి అవుతున్న వైరుధ్యాలను అర్థం చేసుకోవాలి. ఇందుకోసం పెట్టుబడిలో ఉన్న వైవిధ్యాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలి. అందుకోసం అంతర్గతంగా జరుగుతున్న పోరాటాలను సమన్వయం చేయటం అవసరం. జరుగుతున్న పోరాటాల ప్రాధాన్యతను వివరించటానికి, వాటి విప్లవశక్తిని గుర్తించి, వెలికి తీయటానికి అవసరమైన నిర్మాణాలను ఏర్పరచటానికి తగిన అవకాశాలను ఇది మనకు ఇస్తున్నది. ❊

**కారల్ మార్క్స్ ద్వి శతజయంతి ప్రత్యేకం**

# యువతలో మళ్లీ ఆదరణ పొందుతున్న మార్క్సిజం



రచయిత మార్క్సిస్టు మాసపత్రిక సంపాదకులు

**ఎస్ వెంకట్రావు**

మహా మహోపాధ్యాయుడు కారల్ మార్క్స్ శతజయంతి సంవత్సరం ముగింపుకొచ్చింది. 200 ఏళ్ల క్రితం పుట్టి, 136 సంత్సరాల క్రితం చని పోయిన మార్క్స్ భౌతికంగా లేకపోయినా ఆయన భావాలు మాత్రం ప్రపంచ మంతా పరిభ్రమి స్తూనే ఉన్నాయి. సామాజిక మార్పు కోసం పోరాడుతున్న కోటానుకోట్ల ప్రజల చేతుల్లో సైద్ధాంతిక ఆయుధంగా మారుతున్నాయి. మార్క్స్ తోపాటే ఆయన భావాలను ఈ లోకంలో లేకుండా చేయడానికి గత 13 దశాబ్దాల కాలంలో అనేక ప్రయత్నాలు జరిగాయి. మార్క్సిజం పని అయిపోయింది అని బూర్జువా సిద్ధాంత వేత్తలు సంబరాలు చేసుకున్న రోజుల న్నాయి. కానీ మార్క్స్ భావాలు అంతం కాలేదు. వాస్తవానికి మార్క్స్ చనిపోయిన తరువాత మాత్రమే కాదు. ఆయన జీవించిన కాలంలో కూడా ఆయననూ, ఆయన భావాలనూ బూర్జువాలు వెంటాడారు, వేటాడారు. దేశాల నుండి తరిమేయడానికి ప్రయ త్నించారు. మార్క్స్ చనిపోయినప్పుడు ఆయన సమాధి వద్ద ఏంగెల్స్ ప్రసంగిస్తూ దీని గురించి ఇలా చెప్పాడు. "అందువల్ల మార్క్స్ అత్యధికుల చేత అసహ్యించు కోబడ్డాడు, దుష్ప్రచారానికి గురయ్యాడు. ప్రభుత్వాలు-నియంతృత్వ ప్రభు త్వాలు, రిపబ్లికన్ ప్రభుత్వాలు కూడా ఆయనను తమ దేశానుండి బహిష్కరించాయి. ఆయనపై అసత్యాలు ప్రచారం చేయడానికి బూర్జువాలు-కన్సర్వేటివ్‌లూ, అల్ట్రా ప్రజాస్వా మికవాదులూ ఒకరితో ఒకరు పోటీ పడ్డారు. వాటన్నిటినీ ఆయన లెక్కచేయకుండా పక్కకు నెట్టేశాడు. వాటి గురించి పట్టించుకోలేదు. బాగా అవసరం అయినప్పుడు మాత్రం సమాధానం చెప్పాడు. అటువంటి మహనీయుడు చనిపోయిన ఈ క్షణంలో అటు సైబీరియా నుండి ఇటు కాలిఫోర్నియా వరకు, యూరప్, అమెరికాల్లోని అన్ని ప్రాంతాల్లో నివసించే లక్షలాది మంది విప్లవకర కార్మికులకు ప్రీతిపాత్రుడు, ఆదర్శప్రాయుడు అయినాడు. వారందరి నివాళులందుకుంటు న్నాడు. నేను ఈ సందర్భంగా ఒక్క విషయం చెప్పగలను. ఆయనకు అనేకమంది వ్యతిరేకు లుండవచ్చు, కానీ వ్యక్తిగత శత్రువు ఒక్కరు కూడా లేరు.

"ఆయన పేరు, ఆయన కృషి యుగ యుగాలు నిలిచి ఉంటాయి." నిజం. మార్క్స్ బతికున్నపటిలాగే చని పోయిన తరువాత కూడా ఆయన కృషిని చెరిపేయడానికి ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. కానీ 'సమాధిలోకి నెట్టేకొద్దీ మార్క్స్ మళ్లీ మళ్లీ బతికొస్తూనే ఉన్నాడు.' పెట్టుబడిదారీ వ్యవస్థలో అధికోత్పత్తి సంక్షోభం అనివార్యంగా వస్తుందని మార్క్స్ చెప్పిన విషయం చరిత్ర చెత్తబుట్టలో కలిసి పోయిందని పెట్టుబడిదారీ పండితులు రెండు న్నర దశాబ్దాల క్రితం బల్లగుద్ది మరీ చెప్పారు. పెట్టుబడిదారీ వ్యవస్థ పరిష్కారం కాని వైరుధ్యాల తో నిండి ఉంటుందనీ, దాన్ని నాశనం చేసే బీజాలు దానిలోనే ఉంటాయనీ చెప్పే మార్క్సిస్టు సిద్ధాంతవేత్తలను వారు పిచ్చివారుగా చూశారు. సోవియట్ యూనియన్ పతనం తరువాత కూడా మార్క్సిజాన్ని పట్టుకొని వేలాడ్డం మార్క్సిజం కాదు. 'మూర్ఖిజం' అన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థ చిట్టచివరి సామాజికార్థిక వ్యవస్థ అని చరిత్ర నిరూపించింది కదా! ఇంకా ఏమిటి? అని ప్రశ్నించారు

కానీ పాతిక సంవత్సరాల్లోనే (మానవజాతి సుదీర్ఘ చరిత్రలో చాలా చిన్న భాగంలోనే) చరిత్ర చక్రం 180 డిగ్రీలు తిరిగింది. 2008 ఆర్థిక సంక్షోభం తరువాత మళ్లీ బూర్జువా శాస్త్రవేత్తలు మార్క్సిజం పుస్తకాల దుమ్ముదులుపుతున్నారు. ప్రస్తుత పెట్టుబడిదారీ సంక్షోభానికి వివరణ అందులో దొరుకు తుందేమోనని వెదుకుతున్నారు. "కొన్నాళ్లు నిరాదరణకు గురైన కారల్ మార్క్స్ తిరిగి వచ్చారు" అని బ్రిటిష్ లేబర్ పార్టీకి నాయకుడు జాన్ మెక్ డొన్నెల్ లేబర్ పార్టీ మహాసభలో చెప్పారు. మార్క్స్ సిద్ధాంతాలు మళ్లీ ఇప్పుడు ప్రధాన స్రవంతి ఆలోచనలుగా మారాయి అని పేర్కొంటూ," మార్క్స్‌నిర్ధారణలతో కొందరు ఏకీభవించక పోవచ్చు గానీ ఆయన విశ్లేషణలు చాలా ఆసక్తికరమైనవి. ..మార్క్స్ చనిపోయిన 130 సంవత్సరాల తరువాత కూడా పెట్టుబడి దారీ వ్యవస్థ ఎలా పనిచేస్తుందో చెప్పే అత్యుత్తమ విశ్లేషణ ఆయనదే" అని మెక్‌డొన్నెల్ పేర్కొన్నారు. బ్రిటిష్ లేబర్ పార్టీ తరుపున ప్రధాని పదవికి పోటీ పడుతున్న జెరెమీ కార్బిన్..."కారల్ మార్క్స్‌కు మనమంతా రుణపడి ఉన్నాం" అని బిబిసికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రకటిం చారు. "ఆయన (మార్క్స్)రచనలు విజ్ఞాన ఖనులు, ప్రపంచంలో జరుగుతున్న దాన్ని ఆయన గొప్పగా విశ్లేషించారు, మార్క్స్ తత్వశాస్త్రం నిజంగా అద్భుతం" అని కార్బిన్ చెప్పడంతోనే ఆయనకు అందరూ మార్క్సిస్టుగా పేర్కొనడం ప్రారంభిం చారు. కార్బిన్ మాత్రమే కాదు పెట్టుబడిదారీ వ్యవస్థను విమర్శిస్తూ ప్రకటనలు చేస్తున్న పోప్ ఫ్రాన్సిస్‌ను కూడా మీడియాలో 'మార్క్సిస్టు పోప్' అని పేర్కొనడం ప్రారంభించారు. ఇంతకీ పోప్ ఏం చెప్పారు?

2015 జులై9న బొలీవియా రాజధాని శాంతాక్రుజ్‌లో ప్రపంచ ప్రజా ఉద్యమాల సదస్సులో ప్రసంగిస్తూ పోప్ ఫ్రాన్సిస్ ఇలా చెప్పారు, "మనకు మార్పు కావాలి. నిజమైన మార్పు వ్యవస్థాపరమైన మార్పు కావాలి. ఈ వ్యవస్థను భరించలేకుండా ఉన్నాం. రైతులు దీన్ని భరించలేకపోతున్నారు. కార్మికులు భరించలేక పోతున్నారు. కమ్యూనిటీలు భరించలేకపో తున్నాయి. ప్రజలు భరించలేకపోతున్నారు... చివరికి ఈ భూమి-మన భూ మాత కూడా భరించలేకపోతున్నది. అందుకే మన జీవితాల్లో మార్పు రావాలి. మన ఇరుగుపొరుగు జీవితాల్లో మార్పు రావాలి. మన నిత్య జీవిత వాస్తవికతలో మార్పు రావాలి. ఈ మొత్తం ప్రపంచంలో మార్పు రావాలని మనం కోరుకుంటున్నాం."

మార్క్సిజం పట్ల ఆసక్తి కేవలం పాతతరం సిద్ధాంత వేత్తలోనూ, రాజకీయ నాయకుల్లో మాత్రమే కాదు. కొత్తగా వచ్చిన యువతరంలో బాగా పెరుగుతోందని పలువురు పశ్చిమ దేశాల

> **"విషయమేమంటే, థాచర్ పరిపాలించినప్పుడూ, మార్క్సిజం అనేది సోవియట్ యూనియన్‌తో ముడిపడి నప్పుడూ నేటి యువతరం లేదు" అని లండన్‌లోని గోల్డ్‌స్మిత్ కళాశాలలో ఇంగ్లీష్‌డ్రామా విభాగం విద్యార్థి 22 ఏళ్ల జస్విందర్ బ్లావెల్-పాల్ పేర్కొన్నది. "ఇప్పుడు మా చుట్టూ ఏం జరుగుతున్నది అన్నదాన్ని మేం విశ్లేషిస్తున్నాం."**

రచయితలు రాస్తున్నారు. అంతేకాదు మార్క్సిస్టు సిద్ధాంతాన్ని ప్రతిబింబించే సినిమా లు, సాంస్కృతిక ఉత్పత్తులు కూడా పెరుగు తున్నాయి. "మార్క్స్, మార్క్సిస్టు ఆలోచనా విధానం పట్ల ఆసక్తి పెరుగుతోంది అన్నదానికి మార్క్స్ రాసిన 'పెట్టుబడి' గ్రంథం అమ్మకాలు 2008 సంక్షోభం తరువాత విపరీతంగా పెరగడమే నిదర్శనం అని గార్డియన్ పత్రికలో స్టార్ట్ జెఫ్రీస్ రాశాడు. 2012లో జర్మనీలోని ఒక బ్యాంకు పదిమంది ప్రముఖుల పేర్లు ఇచ్చి బ్యాంకు మాస్టర్ కార్డుపై ఎవరి పేరు పెడితే బాగుంటుంది అని కస్టమర్ల అభిప్రాయం కోరింది. కార్ల్ మార్క్స్ చిత్రం పెట్టాలని ఎక్కువ మంది కోరారు. లండన్‌లో సోషలిస్టు వర్కర్స్ పార్టీ మార్క్సిజంపై నిర్వహిస్తున్న సందస్సులకు ఇటీవలి కాలంలో యువకులు పెద్ద సంఖ్యలో వస్తున్నారని పార్టీ నాయకుడు జోసెఫ్ చూనారా చెప్పాడు. 'మార్క్సిజం మీద ఆసక్తి ప్రజల్లో ముఖ్యంగా యువతీయువకుల్లో పెరుగుతోంది. ఎందుకంటే, అది పెట్టుబడిదారీ వ్యవస్థను విశ్లేషించే మంచి సాధనం కనుక, మరీ ముఖ్యం గా పెట్టుబడిదారీ వ్యవస్థ నేడున్న పరిస్థితుల్లో మార్క్సిజం మాత్రమే దాన్ని సరిగ్గా విశ్లేషించ గలదు" అని ఆయన చెప్పారు.

యూరప్‌లోనూ, అమెరికాలోనూ ఇప్పుడు కొత్తతరం మార్క్సిస్టులు వస్తున్నారు. వీరిని "మిల్లీ నియం మార్క్సిస్టులు" అంటున్నారు. వీళ్లంత సోవియట్ కూలిపోయినప్పుడు పుట్టలేదు. లేక ఆనాటికి వారు చిన్న పిల్లలు. థాచరిజం, రీగనిజం (నయా-ఉదారవాద) విధానాల ఎదురు దాడి వీరికి తెలియదు. వారు పెద్దవాళ్లయే నాటికి రాజకీయ- ఆర్థిక అసమానతలు బాగా పెరిగాయి. ఈ సంక్షోభాన్నీ, ఈ అసమానతలనూ విశ్లేషించే సాధనాలు మార్క్సిజంలో మినహా మరో సిద్ధాంతంలో వారికి కనిపించడం లేదు. అందుకే రానురాను యువ మేధావులు మళ్లీ మార్క్సిజం వంక చూస్తున్నారు. ఫ్రెంచ్ ఆర్థిక వేత్త థామస్ పిక్కెటి నయా-ఉదారవాద యుగంలో పెరుగుతున్న ఆర్థిక అసమానతలను నిరూపిస్తూ రాసిన 700 పేజీల పుస్తకం "21వ శతాబ్దంలో పెట్టుబడి" ప్రపంచ వ్యాపితంగా సంచలనం సృష్టించింది. ఆయన మార్క్సిస్టు కాదు. కానీ అవధులు లేని స్వేచ్ఛా మార్కెట్ వ్యవస్థ అసమానతలను ఎలా పెంచు తుందో ఆయన తన గ్రంథంలో నిరూపిస్తూ, పెట్టుబడికి స్వేచ్ఛ ఇవ్వకపోవడమే మంచిదని చెప్పారు. సోషలిజం గురించి చెప్పకపోయినా, పెట్టుబడిపై సామాజిక నియంత్రణ ఉండాలని చెప్పాడు. పికెట్టీ రచన, యువ మిలీనియం మార్క్సిస్టుల రచనలు పాశ్చాత్య దేశాల్లో నేడు ప్రాచుర్యం పొందుతున్నాయి. "విషయమేమంటే, థాచర్ పరిపాలించినప్పుడూ, మార్క్సిజం అనేది సోవియట్ యూనియన్‌తో ముడిపడినప్పుడూ నేటి యువతరం లేదు" అని లండన్‌లోని గోల్డ్‌స్మిత్ కళాశాలలో ఇంగ్లీష్ డ్రామా విభాగం విద్యార్థి 22 ఏళ్ల జస్విందర్ బ్లావెల్-పాల్ పేర్కొన్నది. "ఇప్పుడు మా చుట్టూ ఏం జరుగుతున్నది అన్నదాన్ని మేం విశ్లేషిస్తున్నాం" ...అని ఆమె పేర్కొంది.

ముఖ్యంగా ఈ మిలీనియం మార్క్సిస్టులు అమెరికాలో 2011లో ప్రారంభమైన "వాల్‌స్ట్రీట్ ముట్టడి" ఉద్యమం నుండి పుట్టుకొచ్చారు. అమెరికాలోనూ, పశ్చిమ దేశాల్లోనూ ఆర్థిక అసమానతలు తీవ్రంగా పెరిగిపోయిన తరుణంలో అమెరికా అధ్యక్షునిగా బరాక్ ఒబామా 'మార్పు' అన్న నినాదంతో పోటీ చేసినప్పుడు ఆయనకు యువకులు పెద్ద ఎత్తున మద్దతిచ్చారు. తరువాత వారిలో పెద్ద సంఖ్యలో న్యూయార్క్‌లో కార్పొరేట్ల కార్యాలయాలుండే ప్రాంతం వాల్‌స్ట్రీట్ పక్కనే ఉన్నజుకొట్టీ పార్క్‌ను ఆక్రమించి పెద్ద ఉద్యమం నడిపారు. ఈ ఉద్యమంలో పాల్గొన్న యువకుల్లో ఎక్కువ మంది యువ జర్నలిస్టులు, ఇతర రచయితలు తరువాత మార్క్సిజం పట్ల ఆసక్తి పెంచుకుని మార్క్సిస్టు రచయితులుగా మారారు. వారు జాకోబిన్, ఎస్+1, ఇన్సెంట్ మొదలైన పేర్లతో వెబ్ పత్రికలు ప్రారంభించి సమకాలీన ఆర్థిక-సామాజిక పరిస్థితులను మార్క్సిజం కోణం నుండి విశ్లేషించడం ప్రారంభించారు. ఇందులో ట్రినిడాడ్ టొబాగో నుండి అమెరికాకు వలస వచ్చిన సుంకర భాస్కర్ 2013లో ప్రారంభించిన జాకోబిన్ పత్రిక ముఖ్యమైనది. బాబ్ హెర్బర్ట్, యానిస్ పరోఫికస్, హిలరీ వైన్‌రైట్, కరీమ్ అబ్దుల్-జబ్బర్, జెరెమీ కార్బిన్ (బ్రిటిష్ లేబర్ పార్టీ నాయకుడు) మొదలైన వారు దీనికి వ్యాసాలు రాస్తున్నారు. ఈ పత్రిక మార్క్సిజం పట్ల పశ్చిమదేశాల యువకుల్లో ఆసక్తికి నిదర్శనమని టాబ్లెట్ మ్యాగజైన్ అధిపతి మిచెల్లె గోల్డ్ పేర్కొన్నారు. జాకోబిన్ వెబ్ పత్రికగా ప్రారంభమై ప్రింటింగ్ పత్రికగా మారింది. వివిధ దేశాల్లో దీని ఆధ్వర్యంలో 70 సోషలిస్టు రీడింగ్ గ్రూపులు నిర్వహించబడుతున్నాయి. మార్క్సిజం మీద అనేక పుస్తకాలు ముద్రిస్తోంది. మొత్తం మీద జర్నలిస్టు తిమోతీ షెంక్ ఈ యువ మార్క్సిస్టుల గురించి రాస్తూ "ఇప్పుడిక మార్క్స్‌కు వారసుల్లొచ్చారు. వారంతా సహజంగానే సోషల్ మీడియాలో ఉన్నారు." అని పేర్కొన్నారు. సినిమాలు, డాక్యుమెంటరీలు ఇతర సాంస్కృతిక ఉత్పత్తి రంగాల్లో కూడా పెట్టుబడిదారీ వ్యవస్థను మార్క్సిస్టు దృక్కోణం నుండి విమర్శించే రూపకాలను యువ కళాకారులు రూపొందిస్తున్నారు. మైఖేల్ మూర్ 2009లో తీసిన డాక్యుమెంటరీ 'క్యాపిటలిజం:ఎ లవ్ స్టోరీ' ఎంతో సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. హాలీవుడ్ బిగ్ బాక్సాఫీస్ సినిమా 'ఎలీసియమ్' ఆర్థిక అసమానతలపై యువతీ యువకుల్లో పెద్ద చర్చకు దారితీసింది. చైనీస్ థియేటర్ డైరెక్టర్ హీ నియాన్ ఇటీవల పెట్టుబడి గ్రంథంలోని అంశాలను తీసుకుని ఒక నృత్య నాటకాన్ని తయారు చేయడం విశేషం. మనదేశంలో కూడా గత రెండు దశాబ్దాలుగా ఉన్న పరిస్థితులు మారుతున్నాయి. మళ్లీ మార్క్సిస్టు సిద్ధాంతం యువకుల్లో ఆదరణ పొందే పరిస్థితులు తలెత్తుతున్నాయి. ఇటీవలి కాలంలో మద్రాసు ఐఐటి, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ, జెఎన్‌యూలో జరిగిన ఘటనలు, ఆ సందర్భంగా జరిగిన చర్చను దృష్టిలో ఉంచుకున్నప్పుడు ఇది మరింత స్పష్టమవుతోంది. పెట్టుబడిదారీ వ్యవస్థ తనకు గోరీ కట్టే శక్తులను తనే తయారుచేసుకుంటుందని మార్క్స్ చెప్పాడు. పెట్టుబడిదారీ వ్యవస్థను అత్యంత ప్రతిభావంతంగా విశ్లేషించడం ద్వారా ఆయన ఆ శక్తులకు గొప్ప సైద్ధాంతిక ఆయుధాన్ని-మార్క్సిజాన్ని-సమకూర్చాడు. ఒకసారి దేదీప్యమానం కావచ్చు, మరోసారి మిణుమిణుకుమనొచ్చు. కానీ మార్క్సిస్టు విజ్ఞానజ్యోతి ఆరిపోవడం జరగదు. ❋

**కారల్ మార్క్స్ ద్వి శతజయంతి ప్రత్యేకం**

# మార్క్సిజం ఒక మహా సైద్ధాంతిక ప్రవాహం



రచయిత సిపిఐ(యం) తెలంగాణ రాష్ట్రకమిటీ సభ్యులు

**బండారు రవికుమార్**

విశ్వ విఖ్యాత ఆర్థికవేత్త, శాస్త్రవేత్త, తత్వవేత్త, రాజనీతిజ్ఞుడు, మహా మహోపాధ్యాయుడు, గడచిన సహస్రాబ్దిలో ప్రపంచాన్ని ప్రభావితం చేసిన వారిలో ప్రథముడుగా గుర్తించబడ్డ విశ్వ మానవుడు కారల్ మార్క్స్ 134వ వర్ధంతిని నేడు జరుపుకుంటున్నాము. ప్రస్తుత ప్రపంచం ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యలకు మార్క్సిజం కోణంలో కారణాలను అన్వేషించాలి. మార్క్సిజం అనే శాస్త్రాన్ని పిడివాదంగా పరిగణించకుండా నిరంతరం మెరుగులు దిద్దుకునే, సైద్ధాంతిక ప్రక్రియగా అర్థం చేసుకోవాలి. ఎందుకంటే 'నిర్దిష్ట పరిస్థితులను నిర్దిష్టంగా అధ్యయనం చేయడం'పై మార్క్సిజం ఆధారపడి ఉన్నది కనుక.

మార్క్సిజాన్ని సృజనాత్మకంగా తన కాలమాన పరిస్థితులకు అన్వయించిన లెనిన్ పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశగా 'సామ్రాజ్యవాదం' అని విశ్లేషణాత్మకంగా రుజువు చేశారు. కార్ల్ మార్క్స్ తన కాలంలోనే భారతదేశంలో ఆంగ్లేయుల వలస పాలనపై వ్యాఖ్యానిస్తూ "బ్రిటిష్ ధనస్వామ్యం మాటలకందని క్రౌర్యం, అంతులేని తన దోపిడీ పద్ధతుల ద్వారా భారతీయులను, ఆ దేశ వనరులను దోపిడీచేసి ప్రపంచంలో బలమైన ఆర్థిక శక్తిగా ఎదిగింది" అని అన్నారు. 20వ శతాబ్దంలో ప్రపంచ పెట్టుబడిదారీ విధానం కోట్లాది ప్రజల ప్రాణాలను తీసిన రెండు ప్రపంచ యుద్ధాలకు కారణమైంది. అణ్వాయుధ పోటీలోకి ప్రపంచాన్ని అది నెట్టింది. నేటికీ అది స్వతంత్ర దేశాల ఆంతరంగిక వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటూ అనేక కుట్రలకు, యుద్ధాలకు పాల్పడుతున్నది. 1989 అనంతరం సోవియట్ పతనమైన తర్వాత భూమ్మీద ఏకధృవ ప్రపంచం ఏర్పడింది. అమెరికా నాయకత్వంలోని సామ్రాజ్యవాద దేశాలు గత 25 ఏళ్ళుగా ప్రపంచాన్ని రాజకీయ, సైనిక, ఆర్థిక ఆధిపత్యంతో పెత్తనం చేస్తున్నాయి. అయినా సరే మార్క్స్ చెప్పినట్టుగా "పెట్టుబడి అతి కొద్దిమంది చేతుల్లో పోగుబడి, సంపద కేంద్రీకరించబడడానికి దారితీస్తుంది. మరోవైపు కోట్ల మంది ప్రజా బాహుళ్యం చేతిలో కొనుగోలు శక్తి క్షీణిస్తుంది. ఉత్పత్తి సామాజికంగా జరిగినా ఉత్పత్తి, సహజ వనరులపై కొద్దిమంది వ్యక్తులకే ఆధిపత్యం ఉండటం అనే పెట్టుబడిదారీ వ్యవస్థ పునాదిలోనే సంక్షోభం ఉంటుంది." ఉపాధిరహిత, ఉపాధిని దెబ్బతీసే అభివృద్ధి నమూనా వల్ల కొత్త ఉపాధి అవకాశాలు క్షీణించడంతో పాటు, కోట్లాది ప్రజలు జీవనాధారం కోల్పోవడం, స్థిరత్వం, భద్రత లేని కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పద్ధతుల్లోనే పరిమితంగానైనా ఉపాధి వెతుక్కోవల్సి రావడం నేడు చూస్తున్నాం.

ప్రపంచ సంపదపై ఆక్స్‌ఫాం నివేదిక ప్రకారం ఒక్క శాతం వారి వద్దనే ప్రపంచంలోని సగం సంపద పోగుబడింది. నేటి ప్రపంచీకరణ, ఆర్థిక యుద్ధాల విధానాల ద్వారా ప్రస్తుత నూతన రూపం సంతరించుకున్న పెట్టుబడిదారీ వ్యవస్థ అత్యంత అధ్వాన్నమైన అసమానతలను సృష్టించింది. ఇందుకు మార్క్స్ చెప్పినట్లు "మేధో, శారీరక శ్రమలను దోచుకొని పెట్టుబడిని గుట్టలుగా పోగు చేసుకోవడం అనే సాధారణంగా జరిగే ప్రక్రియ ఒక కారణం." కాగా నేడు అదనంగా బలవంతంగా, నిలువు దోపిడీ ద్వారా కొల్లగొట్టడం అనే రెండవ ప్రక్రియ తోడైంది. ఉదాహరణకు ప్రభుత్వరంగ సంస్థలుగా ఉన్న ప్రజల ఆస్తులను, జాతి సంపదగా ఉండాల్సిన సహజ వనరులను లూటీ చేయడం, గనులు, భూములు, అడవులు, నదులు, సముద్రాలు, ఇంధనం లాంటి అన్నింటినీ కొద్ది కుటుంబాల వారే లూటీ చేయడం, కార్పొరేట్, గుత్త సంస్థల అపరిమితమైన, అనుచితమైన లూటీకి అడ్డంకిగా ఉన్న లాభాలతో నడుస్తున్న ప్రభుత్వరంగ సంస్థలున్న ఇనుము-ఉక్కు, చమురు, సహజవాయువు, బొగ్గు, బ్యాంకులు, ఇన్సూరెన్స్, ఓడ రేవులు, రవాణా, విద్యుత్, కమ్యూనికేషన్స్ ఇంకా అనేక రంగాలను కారుచౌకగా లేదా ఉచితంగా కొట్టేయడం నయా ఉదారవాద ఆర్థిక విధానాలు అనే క్రూరమైన ముసుగులో యథేచ్ఛగా నడుస్తున్నది. పర్యావరణ విధ్వంసం భావి తరాలకు ప్రమాదంగా మారింది. ఉరకలు వేస్తున్న అవినీతి, లంచగొండితనం పెద్ద ఎత్తున నైతిక విలువలు దిగజారే పరిస్థితిని సృష్టించి ప్రజాస్వామ్య మనుగడ ప్రమాదంలో పడింది.

భూమి మీద అత్యధిక జనాభాపై వినాశనాన్ని రుద్దుతున్న ప్రపంచంలో మనం బతుకుతున్నాం. ప్రకృతిని, పర్యావరణాన్ని నిర్దాక్షిణ్యంగా నాశనం చేస్తూ అంతులేని లాభాపేక్ష కోసం మానవాళి మనుగడకే తీవ్రమైన ప్రమాదాన్ని ప్రపంచీకరణ దశ తెచ్చిపెట్టింది. గ్లోబల్ వార్మింగ్ (వాతావరణం వేడెక్కడం) భారాలను, అలాగే గ్రీన్‌హౌస్ వాయువుల భారాన్ని వర్ధమాన దేశాలపై నెట్టడానికి ధనిక దేశాలు బరితెగించాయి. అందుకే పెట్టుబడిదారీ విధానాన్ని, అంతులేని లాభాపేక్షను వ్యతిరేకించి పోరాడుతూనే, మానవత్వం కోసం, పర్యావరణం కోసం పోరాడటం కూడా వామపక్ష రాజకీయాలలో భాగంగానే ఆయా శక్తులను, సంస్థలను కలుపుకుపోవాల్సి ఉంది. అందుకే మార్క్స్ క్యాపిటల్ గ్రంథంలో "పెట్టుబడి నఖశిఖ పర్యంతం రక్తం, చెమటతో నిండి ఉంటుంది" అని వ్యాఖ్యానించారు. గత రెండు దశాబ్దాలుగా ఆయా దేశాల్లో వనరులను కొల్ల గొట్టడానికి సామ్రాజ్యవాదులు అనేక దేశాలపై యుద్ధాలు చేశారు. అమెరికా-నాటో జోక్యం ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్, సిరియా, లిబియాలలో

> "సిరియాలో అమెరికా, దాని మిత్ర దేశాలైన సౌదీ అరేబియా, టర్కీ, కతార్‌లతో కలిసి తీవ్రవాదులకు మద్దతు ఇవ్వడంతో ఐఎస్ఐఎస్‌లాంటి శక్తుల ఆవిర్భావానికి పరిస్థితులను సృష్టించింది. మళ్ళీ ఉగ్రవాదంపై యుద్ధం పేరుతో అమెరికా-నాటో దేశాలే బాంబు దాడులను చేస్తూ అమాయక పౌరులను లక్షల సంఖ్యలో హతమారుస్తున్నారు."




నిరుద్యోగంతో కునారిల్లిపోతున్న యువత

విధ్వంసకర ప్రభావాలకు దారి తీసింది. గతంలో తాలిబాన్లను పెంచి పోషించినట్లే లిబియాలో గడాఫీకి వ్యతి రేకంగానూ, ఇరాక్‌పై దురాక్రమణ చేయడంలోనూ, ఇస్లామిక్ తీవ్రవాదులకు మద్దతు ఇచ్చింది అమెరికా. సిరియాలో అమెరికా, దాని మిత్ర దేశాలైన సౌదీ అరేబియా, టర్కీ, కతార్‌లతో కలిసి తీవ్రవాదులకు మద్దతు ఇవ్వడంతో ఐఎస్ఐఎస్ లాంటి శక్తుల ఆవిర్భావానికి పరిస్థితులను సృష్టించింది. మళ్ళీ ఉగ్రవాదంపై యుద్ధం పేరుతో అమెరికా-నాటో దేశాలే బాంబు దాడులను చేస్తూ అమాయక పౌరులను లక్షల సంఖ్యలో హతమారుస్తున్నారు. సామ్రాజ్యవాద దేశాలు తమ దేశ సంక్షోభ భారాలను తమ దేశ పౌరులపైనా, అంతకంటే ఎక్కువగా వర్ధ మాన దేశాల ప్రజలందరిపైనా నెడుతున్నాయి. ఇంటర్నెట్, టెలికమ్యూని కేషన్స్‌ను ట్యాప్ చేస్తూ దేశాలు, ప్రభుత్వాలు, సంస్థలు, వ్యక్తులపై గూఢచర్యానికి అమెరికా ప్రపంచ నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసింది. ఇది దేశాల జాతీయ సార్వ భౌమత్వాన్ని నేరుగా ప్రమాదంలో పడవేయడం, వ్యక్తుల ప్రాథమిక హక్కులను కాలరాయడమే.

భారతదేశంలో మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం గతంలోని యుపిఎ-2 ప్రభుత్వం కంటే దూకుడుగా కార్పొరేట్లకు, విదేశీ పెట్టుబడికి గులాంగిరి చేసే విధానాలను అమలు చేయడం చూస్తున్నాము. మన దేశంలో 80 శాతం గ్రామీణ కుటుంబాలు, 45 శాతం పట్టణ ప్రాంత కుటుంబాలు రోజుకు యాభై రూపాయల కంటే తక్కువ ఖర్చు పెట్టగలిగే స్థితిలో ఉన్నాయి. తలసరి ఆహార ధాన్యాల వార్షిక లభ్యత దిగజారి పోయింది. ప్రభుత్వ రాయితీల వల్ల కార్పొరేట్ రంగం, బడా సంపన్నులు లాభ పడ్డారు. స్వతంత్రం వచ్చినప్పటి నుంచి మన దేశం నుంచి అక్రమంగా వెలుపలికి తరలిపోయిన ధన ప్రవాహం రూ.20.92 లక్షల కోట్లు ఉంటుందని ప్రభుత్వమే అంగీకరించింది. "బడా కార్పొరేట్లు, బ్యూరోక్రాట్లు, రాజకీయ నేతల దుష్టత్రయం" ఉమ్మడి పాత్ర అనేక కుంభకోణాల్లో బయటపడింది. ప్రజల సదుపాయాలకు, సంక్షేమానికి కోత పెట్టడం, ధరలు, పన్నులు పెంచడం అంతకంతకూ ఎక్కువవుతు న్నాయి. ప్రపంచ మార్కెట్‌లో చమురు ధరలు భారీగా కనిష్ఠ స్థాయికి తగ్గినా, మన దేశంలో మాత్రం తగ్గకపోగా పెరుగుతున్నాయి. ఇవి మొత్తం ఆర్థిక వ్యవస్థనే ప్రభావితం చేస్తున్నాయి.

అందుకే మార్క్స్ "పెట్టుబడిదారీ విధానం ఒక వ్యవస్థగా ఎప్పుడూ దోపిడీ సాగించకుండా, సంక్షోభరహితంగా ఉండజాలదని" విశ్లేషించడం నేటికీ రుజువవుతున్న సత్యం. ప్రపంచ సైనిక వ్యయంలో అమెరికా వాటా 41.5 శాతంగా ఉన్నది. యుద్ధాల ప్రభావంతో అన్ని దేశాలూ తమ బడ్జెట్‌లో రక్షణ రంగానికి గణనీయంగా కేటాయింపులు చేస్తున్నాయి. ఒకప్పుడు 'ప్రచ్ఛన్న యుద్ధ కాలం' అని, కమ్యూనిస్టు భూతం అని నంగనాచి కబుర్లు చెప్పిన పెట్టుబడిదారీ మేధావులు నేటి 25 సంవత్సరాల కాలం పరిణామాలకు ఏమి కారణం చెబుతారు? భారతదేశ సామాజిక, ఆర్థిక నిర్దిష్ట పరిస్థితులకు సృజనాత్మకంగా మార్క్సిజాన్ని అన్వయించాలి. లాటిన్ అమెరికా దేశాల్లో ఈ తరహా ప్రయోగాలు జరిగాయి. పెట్టుబడిని కట్టడి చేయడానికి, రాజకీయ రంగం వైపు నుంచి అదుపు చేయడం జరగాలి. ప్రపంచంలో నిర్లక్ష్యానికి, ఆధిపత్యానికి, దోపిడీకి గురైన వారందరినీ, అభివృద్ధి చెందిన దేశాలలో నివసించే వారితో సహా సమన్వయపరచాలి. 21వ శతాబ్దపు సోషలిజం అనేది అంతర్జాతీయంగా, మరింత మెరుగైన ప్రజాస్వామికంగా, బహుళత్వంగా, విస్తృతంగా జరగాలి. ❋

## అశాస్త్రీయ సిద్ధాంతాలతో మార్క్స్ పోరాటం

(24వ పేజీ తరువాయి)

యమైన, ఊహాజనిత ఆలోచనలే కారణాలని మార్క్స్ అర్థం చేసుకున్నాడు. మనిషిని మనిషి చేసే దోపిడీని అంతం చేయడానికి శాస్త్రీయ విప్లవకర సిద్ధాంతాన్ని రూపొందించడానికి మార్క్స్ నిశ్చయించుకున్నాడు. కార్మికులను ప్రభావితం చేస్తున్న చిన్న, మధ్యతరహా బూర్జువా ఆలోచనలను, ఊహాజనిత సోషలిస్టు సిద్ధాంతా లను తొలగించటానికి శాస్త్రీయ సామ్యవాద సిద్ధాంతం అవసరమని మార్క్స్ భావించాడు. ఇంగ్లండ్, ఫ్రాన్స్‌లో "లీగ్ ఆఫ్ జస్ట్" అనే పేరుతో ఆశాస్త్రీయ సోషలిస్ట్ భావాలు గల సభ్యుల సంస్థ ఉంది. ఈ సంస్థ నాయకులను మార్క్స్ కలుసు కున్నాడు. క్రమంగా ఊహాజనిత సోషలిస్టు లెందరో మార్క్స్ ప్రతిపాదించే శాస్త్రీయ సోషలిజం వైపు ఆకర్షితులయ్యారు.

అనువాదం: కె హరికిషోర్

# జెన్నీ మార్క్స్

(2వ పేజీ తరువాయి)

కంట కనిపెడుతూనే ఉంది. ఫ్రెంచి ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంతో ఫ్రాన్సు వదిలిపోవాలని మార్క్స్‌ను ఆదేశించారు. ప్రష్యన్ వ్యతిరేక ఉద్య మం నుంచి తప్పుకుంటే ఫ్రాన్స్‌లో ఉండొచ్చని ప్రభుత్వం అన్నది. తన భావాలనూ, ఆందోళనలో పాత్రనుగాక ఫ్రాన్స్‌నే వదులుకోవాలని నిశ్చయించుకున్నాడు మార్క్స్. అక్కడ నుంచి బ్రస్సెల్స్ చేరాడు. బెల్జియం ప్రభుత్వం కూడా ఆనాటి రాజకీయాలపై ఎలాంటి రచనలూ చేయరాదని ఆంక్ష విధించింది. అయినా ఆ దంపతులులొంగలేదు. బ్రస్సెల్స్‌లో ఉండగానే ఆ దంపతులకు ఇద్దరు పిల్లలు, లారా (1845), ఎడ్గార్ (1846) జన్మించారు. మరోవైపు ఆ కుటుంబానికి దరిద్రం చుట్టుముట్టింది. పోలీసుల దౌర్జన్యాలూ వేధిస్తున్నాయి. మార్క్స్ కుటుంబం మాత్రం సడలని ధైర్యంతో తమ ఉద్యమాన్ని కొనసాగించింది. మార్క్స్ మేధస్సు విప్లవకారులకు ఆశ్రయం. కానీ జెన్నీ ఆతిథ్యం, ఆమె చాకచక్యం, ఆకర్షణ, పాండిత్యం ఆ ఇల్లు విప్లవకారులకు సొంతిల్లయ్యింది. జర్మన్ సోషలిస్టులకూ, ఫ్రెంచి విప్లవకారులకూ, పోలెండ్, బెల్జియం, రష్యన్ ప్రజాతంత్రవాదులకు అందరికీ వారి ఇల్లు అతిథి గృహం.

ఆ సమావేశాల్లో వారంతా అనేక విషయాలు చర్చించేవారు. ప్రతి సమావేశం లోనూ విధిగా జెన్నీ పద్య పఠనం చేసేది. తన సంగీత విన్యాసం, పాండిత్యంతో ఆ సమావేశాలను ఆమె ఎంతో ఆనందదాయకం చేసేది. అత్యంత ఉన్నతమైన గృహిణిగా అందరినీ ఆదరించేది. బాధాతప్త హృదయాలెన్నింటికో, బాధపడుతున్న మిత్రులు ఎందరికో ఆమె మాతృ వాత్సల్యం ఉపశమనమిచ్చేది. సేద తీర్చేది. 1848 ఫిబ్రవరి చివరినాటికి కమ్యూనిస్టు ప్రణాళిక ప్రచురణ ప్రారంభమైంది. విప్లవకారుల విశ్వకుటుంబం ఆనందోత్సాహాలతో వెల్లివిరిసింది. వీటి మధ్యనే విప్లవ కార్యాచరణ ప్రారంభమైంది. బ్రస్సెల్స్‌లో 'బ్యాంకర్ల సార్వభౌముడు' అని పేరుగాంచిన లూయిస్ ఫిలిప్‌ను కార్మికవర్గం కూలదోసింది. మార్క్స్ కలలుగన్న నూతన శక్తి ఆవిర్భావం ప్రారంభమైంది. కానీ విప్లవ ప్రతీఘాతశక్తులు ఊరుకోలేదు. రాజధానిలో రాజు సాయుధ బలాలను సమీకరించాడు. బెల్జియన్ ప్రజాతంత్రవాదులతో జర్మన్ ప్రవాసితుల సంబంధాలు మరింత సన్నిహితమైనాయి. బ్రస్సెల్స్ కార్మిక వర్గానికి ఆయుధాలు అవసరమయ్యాయి. ఈ స్థితిలో మార్క్స్ తండ్రి మరణించారు. ఆయన వారసుడుగా మార్క్స్‌కు కొంత ఆస్తి అందింది. ఆ ఆస్తి తమ కుటుంబానికి కలిగించ గల భద్రతనూ, ఇవ్వగల సౌఖ్యాన్నీ కాదని విప్లవకారుల ఆయుధాల కోసం ఇచ్చేశారు మార్క్స్-జెన్నీలు. యూరప్‌లో ప్రజాతిరుగుబాట్లు జయప్రదమయ్యాయి.


అయితే ప్రజా విజయంపై భ్రమలు పెంచుకున్న నాయకత్వం ఆ విజయాలను స్థిరపరుచుకోవడంలో ఏమరపాటు ప్రదర్శించ డంతో యూరప్‌లో విప్లవం వెనకడుగు వేసింది. విప్లవ వ్యతరేక శక్తులు పైచేయి సాధించాయి. ఇవి మార్క్స్‌ను వేటాడటం ప్రారంభించాయి. మార్క్స్, ఏంగెల్స్‌లు జర్మనీలో ఓ మూలకు పోయి ప్రవాస జీవితం గడపాలనుకున్నారు. ఏదో ఒక నీడ దొరికేవరకూ జెన్నీ, పిల్లలను ట్రయర్‌లో ఉంచడం మంచిదని భావించారు. కానీ ప్రయాణానికి డబ్బులేదు. జెన్నీ తన వద్దనున్న వెండి సామానులను కుదవబెట్టి డబ్బు ఇచ్చింది. అయితే జర్మనీలో తుదిపోరాటం విఫలమయ్యింది. మార్క్స్ మారోమారు పారిస్ వచ్చాడు. జెన్నీ పిల్లలు కూడా పారిస్ చేరుకున్నారు. రూడేలిల్లీ ప్రాంతంలో చిన్న ఇల్లు తీసుకున్నారు. రెండు రోజుల తరువాత ఓ పోలీసు అధికారి వచ్చి వారక్కడ ఉండేందుకు వీలులేదనీ, బ్రిటానీ జిల్లాలో మాత్రమే ఉండాలని ఉత్తర్వు ఇచ్చివెళ్లాడు. బ్రిటానీ తేమ హెచ్చుగా ఉండే ప్రాంతం. అప్పటికే వారి పిల్లలు వ్యాధిగ్రస్తులయ్యారు. ఇక బ్రిటానీలో కాపురం పిల్లలను మృత్యువుకు అప్పగించడమేనని భావించి ఇక ఆ దేశం వదలడమే మార్గమనుకున్నారు మార్క్స్-జెన్నీలు. కానీ డబ్బులేదు. ఎక్కడికివెళ్లానేదీ ప్రశ్నే. తుదకు వారు లండన్ ప్రవాస జీవితాన్ని ఎన్నుకున్నారు.

ముందుగా మార్క్స్ ఒక్కడే లండన్ వెళ్లాడు. పిల్లల ప్రయాణానికి అవసరమైన ఏర్పాట్లు జరిగేవరకూ జెన్నీ పారిస్‌లోనే ఉండిపోవాల్సి వచ్చింది. కానీ వారు పారిస్‌లో ఉండేందుకు కేవలం 15 రోజులే వ్యవధి నిచ్చారు. అష్టకష్టాలు పడి ఎలాగయితేనేం జెన్నీ తన పిల్లలతో లండన్ చేరింది. అక్కడ ఆమె పడిన బాధలు ఒళ్లు గగుర్పొడుస్తాయి. ఇంటి అద్దె చెల్లించలేని స్థితి. ఇంటివారు వారి సామాన్లు, బట్టలు సైతం తీసుకుపోయారు. ఆఖరికి పిల్లల ఊయల సైతం ఊడదీసుకు పోయారు. లండన్‌లో వారు కాస్త కుదురుకుని ఏ ఇల్లు తీసుకున్నా చివరికి అదే పరిస్థితి పునరావృతమయ్యేది. చివరికి వారి పరిస్థితి ఎంతఘోరంగా తయారయ్యిందంటే పిల్లలకు కొద్దిగా పాలు కూడా కొనివ్వలేని స్థితి దాపురించింది. ఆకలి తీరక పిల్లలు జెన్నీ చనుబాలతో పాటు రక్తాన్ని పీల్చేవారు. పాలిండ్లు పగిలి భయంకరమైన పుళ్లయిపోయాయి. జెన్నీ ఇన్ని బాధలు దిగమింగుతూ కూడా రోజువారీ ఇబ్బందుల నుండి మార్క్స్ దృష్టిని మరల్చి, సిద్ధాంత నిర్ణయాలు చేసేందుకు అనువైన ప్రశాంత వాతావరణం కల్పించేది. అంతేకాదు ఆమె మార్క్స్‌కు సలహాదారు. కార్యదర్శి. ఆయన ఉత్తరప్రత్యుత్తరాలన్నీ ఆమే జరిపేది. మార్క్స్ తన ప్రతి సిద్ధాంత నిర్ధారణనూ జెన్నీతో చర్చించేవాడు. ఆమె అంతటి మేధావి. మార్క్స్ రచనలన్నింటినీ ఆమె అచ్చుకు అనువుగా తీర్చిదిద్ది రాసేది. నిత్య దారిద్ర్యం, సరయిన పోషణలేక పిల్లలు హెన్‌రిచ్, ఎడ్గార్ ప్రాణాలు విడిచారు. పిల్లల మరణంతో వారిల్లక అనాథగా, ఎడారిగా తయారయ్యింది. ఆ దంపతులు ఆ బాధను తట్టుకోలేకపోయారు. మాంచెస్టర్‌కు వెళ్లి ఏంగెల్స్‌తో కొంతకాలం గడిపి సేదతీరారు. మార్క్స్ తిరిగి సిద్ధాంత రచనలు ప్రారంభించాడు. రాజకీయ అర్థశాస్త్ర గ్రంథం పూర్తి చేశాడు. మార్క్స్ రచనలన్నీ జెన్నీ చదివిన తరువాతనే ప్రచురించబడేవి. మార్క్స్ భావా లనూ అభిరుచులనూ ఆమెలాగా అవగతం చేసుకున్నవారు లేరు. మార్క్స్ రూపొందించే ప్రతి పథకంలోనూ ఆమె భాగస్వామి.

లండన్ గ్రాఫ్టన్ టెర్రేస్‌లో నివాసం ఏర్పరుచుకున్న తరువాత వారు పడిన బాధలు అసామాన్యమైనవి. మార్క్స్ నిరాశా నిస్పృహలకు లోనయిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. జెన్నీకి పిచ్చిపట్టిందా అన్నంతగా బాధలు పడింది. దారిద్ర్యం ఆమెను శారీరకంగా, మానసికంగా కృంగదీసింది. మరో బిడ్డ పుట్టి చనిపోయింది. వరసగా బిడ్డలు చనిపోవడంతో ఆమె మానసిక వ్యధకు గురయ్యింది. ఎంతో స్థైర్యంగల ఆమె చలించిపోయేది. మార్క్స్‌పై కారల్ వాగ్ట్ నిందా ప్రచారం సాగించడంతో జెన్నీ మరింత కుంగిపోయింది. ఆ నిందలకు మార్క్స్ సమాధానం రాస్తున్నంతకాలమూ ఆమె ఉద్విగ్నంగా ఉండేది. ఆమెకు ఇన్‌స్సోమ్నియా పదే పదే సోకింది. దారిద్ర్యం ఆమె రోగనిరోధక శక్తిని హరించివేసింది. ఆమె మంచాన పడింది. మార్క్స్ ప్రేమాస్పదమైన సేవలు ఆమెను కాస్త తేలికపరిచాయి. 1864 సెప్టెంబర్ 28న సెయింట్ మార్టిన్ హాలులో శ్రామిక జన సభ జరిగింది. ఆ విధంగా అంతర్జాతీయ సంస్థ ఏర్పడింది. ఆ నిర్మాణం జెన్నీకి ఎంతో ఆనందాన్నిచ్చింది. మార్క్స్‌పై విసిరిన నిందలన్నీ గాలికి పొట్టులాగా ఎగిరిపోవడం ఆమె జీవితకాలంలోనే చూడగలిగింది. జెన్నీకి క్యాన్సర్ వ్యాధి సోకింది. చాలా ఏళ్లపాటు ఆమె ఆ వ్యాధితో పోరాటం చేసింది. 1881 డిసెంబర్ 2న చివరిశ్వాస విడిచింది. 'కార్మికవర్గ పాత శ్రేణిలో, విప్లవ సోషలిజం శ్రేణిలో ఒక అనుభజ్ఞురాలు రాలిపోయింది' అన్నాడు ఏంగెల్స్. ❋

RNI Reg. No. APTEL/2006/17554 Posted on 05-05-2019 (36 pages) Postal Regd. No D/VJ/172/2018-20

# యజమానుల దురాశతో జీవశ్ఛవాలుగా కార్మికులు



కారల్ మార్క్స్

"బొగ్గు గనుల యజమానులు, సొంతదారుల మధ్యగల పోటీఫలితంగా... వారు అతి స్పష్టంగా కనిపించే భౌతికమైన చిక్కులను అధిగమించడానికి అవసరమైన దానికంటే ఎక్కువ ఖర్చులు పెట్టడమే లేదు : చేయాల్సిన పనికి అవసరమైన దానికంటే ఎక్కువ సంఖ్యలో ఉన్న బొగ్గు కార్మికుల మధ్య పోటీ ఉంది. ఈ పరిస్థితిలో తమ చుట్టూ ఉన్న వ్యవసాయ జనాభాకంటే కాస్త ఎక్కువగా లభించే వేతనాల కోసం వారు పెద్ద పెద్ద ప్రమాదాలను, విషపూరిత కాలుష్యాలను ఎదుర్కొవడానికి సంతోషంగా సిద్ధమవుతారు. పైగా గనుల్లో తమ పిల్లలను కూడా లాభకరంగా ఉపయోగపెట్టుకోగలుగుతారు. అత్యంత దోషభూయిష్టమైన మురుగు నివారణ సౌకర్యాలూ,గాలికోసం ఏర్పాటు చేసిన కిటికీలతో (Ventilator) తరచూ అరకొరగా నిర్మించిన సొరంగ మార్గాలూ, పనికిమాలిన పనిముట్లూ, అసమర్థ ఇంజనీర్లతో అరకొరగా నిర్మించిన నడవాలతో, రోడ్లతో అనేకానేక గనులను పనిచేయించడానికి ఈ జంట పోటీ చాలు. ఇవి ప్రాణహానికీ అంగవైకల్యానికీ, అనారోగ్యానికి కారణభూతమవుతున్నాయి. వీటి గణాంక వివరాలు భయంకరమైన చిత్రాన్ని మన ముందుంచుతాయి." (బొగ్గు గనుల్లో పిల్లల నియామకంపై ప్రథమ నివేదిక, ఏప్రిల్ 21, 1829 పుట102) 1860 ప్రాంతాల్లో ఇంగ్లీషు బొగ్గు కార్మికులు సగటున వారానికి 15 మంది చొప్పున ప్రాణాలు కోల్పోయారు. బొగ్గు గని ప్రమాదాల నివేదిక (ఫిబ్రవరి 6, 1862) ప్రకారం 1852 - 61 మధ్యకాలంలోని పదేళ్ళలో మొత్తం 8466 మంది దుర్మరణం పాలయ్యారు. అయితే అసలు సంఖ్య ఇంతకంటే ఎక్కువే ఉండొచ్చునని ఆ నివేదిక అంగీకరించింది. ఎందుచేతనంటే, ఇన్‌స్పెక్టర్లను నియమించిన తొలి కొద్ది సంవత్సరాల్లో వారి అజమాయిషీలోని జిల్లాలు కూడా మరీ పెద్దవిగా ఉన్న ఆ రోజుల్లో ఎన్నో ప్రమాదాలు, చావులు నమోదు కాలేదు. తనిఖీ వ్యవస్థ ఏర్పాటయ్యాక, ఇన్‌స్పెక్టర్లు తక్కువమందే ఉన్నప్పటికీ, వారికి ఇచ్చిన అధికారాలు పరిమితమైనవే అయినప్పటికీ ప్రమాదాలు ఇంకా ఎక్కువగానే ఉన్నా, వాటి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. పెట్టుబడిదారీ దోపిడీ స్వభావం ఎలాంటిదో మనకీ వాస్తవం స్పష్టంగా నిరూపిస్తున్నది. మనుషులు ఇలా బలి కావడానికి ప్రధాన కారణం బొగ్గుగని యజమానుల విపరీతమైన అత్యాశే. గనికి తరచుగా ఒకే ఒక గొయ్యిమార్గం ఉండేది. అందువల్ల సరిగా గాలి ఆడే సౌకర్యం లేకపోవడమే కాక ఆ గని గొయ్యికి ఏదైనా అవరోధం ఏర్పడితే, కార్మికులు తప్పించుకునే మార్గమే ఉండేదికాదు.

సమతల సొరంగ మార్గాల్లో భద్రతా ఏర్పాట్లు లేకపోవడం ఎంత ప్రమాదకరమో నిరంతరం సంభవించే ప్రమాదాలు చెప్పక చెబుతున్నప్పటికీ (అందులో అనేకం ప్రాణాంతకమైనవి), భద్రతా చర్యలకు ఎక్కువ ఖర్చు కానప్పటికీ, అవి ఉత్పత్తికి భంగకరం కానప్పటికీ వాటి అమలుకు సంబంధించిన చట్టపరమైన నిబంధనలను అనేకమంది యజమానులు ప్రతిఘటిస్తున్నారని 1855లోనే లియొనార్డ్ హార్నర్ వాపోయాడు. (ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్ల రిపోర్ట్‌లు, 1835,పుట 6) వీరి ప్రతిఘటనను జీతాలు లేని ఆనాటి జడ్జీలు (Justices of Peace)

"బాహాటంగానే సమర్థించారు. ఈ జడ్జీలలో ఎక్కువమంది స్వయంగా కార్ఖానా యజమానులు లేక వారి మిత్రులు కనుక ఆ విధంగానే వారికి అనుకూలంగా తీర్పులు చెప్పేవారు. ఈ పెద్దమనుషులు ఏ తరహా తీర్పులిచ్చేవారో సుపీరియర్ జడ్జి కాంప్‌బెల్ వెల్లడి చేశారు. అలాంటి ఒక తీర్పు పై తనకు అప్పీలు చేసుకొన్న ఒక కేసులో ఆ తీర్పును గురించి ప్రస్తావిస్తూ ఆయన ఇలా అన్నారు. " అది పార్లమెంటు చట్టానికి భాష్యం కాదు, అది పార్లమెంటు చట్టాన్ని రద్దు చేయడమే." ( అదే నివేదిక పుట 44) ఫ్యాక్టరీ చట్టాలను వ్యతిరేకించడానికి ఆ కాలంలో ఫ్యాక్టరీ యజమానుల కొక ట్రేడ్ యూనియన్ ఉండేది; మాంచెస్టర్ లోని ఆ ట్రేడ్ యూనియన్ పేరు నేషనల్ అసోసియేషన్ ఫర్ ది అమెండ్‌మెంట్ ఆఫ్ ది ఫ్యాక్టరీ లాస్. ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టరు తమ సభ్యులపై పెట్టిన కేసుల విచారణలో కోర్టు ఖర్చులు చెల్లించడానికీ, యూనియన్ పేరుతో కేసులు నడపడానికీ 1855 మార్చిలో ఒక్కో ఆశ్విక శక్తికి రెండు షిల్లింగుల చొప్పున మొత్తం 50 వేల పౌండ్లకు పైగా వసూలు చేసింది. చంపడం లాభంకోసం జరిగినప్పుడు, అది హత్యకాదని రుజువు చేయడం వారి లక్ష్యం. స్కాట్లాండ్‌కు చెందిన ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్ సర్‌జాన్ కిన్కెయిడ్ గ్లాస్కోలోని ఒక సంస్థ గురించి ఇలా చెబుతున్నాడు. గ్లాస్కోలోని ఆ సంస్థ తన యంత్రాలను కప్పే రక్షణ కవచాలను చేయడానికి తన ఫ్యాక్టరీలోనే లభించిన ఇనుము రద్దును ఉపయోగించిందనీ, అందుకైన మొత్తం ఖర్చు 9 పౌండ్లు 1 షిల్లింగు మాత్రమే అని, ఆయన చెప్పాడు. కాగా అది గనుక ఆ ట్రేడ్ యూనియన్‌లో చేరి ఉండివుంటే దాని 110 ఆశ్విక శక్తికిగాను మొత్తం 11 పౌండ్లు ఖర్చయివుండేది. అంటే యంత్రాల రక్షణ పరికరాల తయారీ ఖర్చుకంటే ఈ ఖర్చే ఎక్కువన్నమాట. అయితే 1854లో యూనియన్ ఏర్పాటయింది. అలాంటి భద్రతా చట్టాన్ని స్పష్టంగా వ్యతిరేకించడానికే 1844 నుంచి 1854 వరకూ ఫ్యాక్టరీ యజమానులు ఏనాడూ ఆ చట్టాన్ని లక్ష్యపెట్టిన పాపానపోలేదు. పామర్‌సకటర్ ఆదేశాల మేరకు చట్టాన్ని చిత్తశుద్ధితో అమలు పరుస్తామని ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్లు; యజమానులకు తెలపగానే వారు హుటాహుటిన తమ అసోసియేషన్‌ను ఏర్పాటు చేసుకున్నారు. అందులోని అతి ప్రముఖ సభ్యుల్లోని చాలామంది గౌరవ జడ్జీలే (Justices of Peace) కనుక వారు ఆ హోదాలో చట్టాన్ని అమలు పరచవలసి ఉండింది. ఫ్యాక్టరీ తనిఖీ అధినేత లియొనార్డ్ హార్నర్‌ను ఫ్యాక్టరీ యజమానులు ఊహించడానికి వీలున్న అన్ని పరిస్థితుల్లోనూ వెన్నాడి వేధించారు. ఆయనపై నీలాపనిందలు వేశారు."

**(కారల్ మార్క్స్ రచించిన పెట్టుబడి గ్రంథం మూడవ సంపుటంలోని 5వ అధ్యాయం నుండి ఈ వ్యాక్యాలు గ్రహించబడ్డాయి)**

Printed and Published by B.V. Raghavulu on behalf of CPIM AP Committee. Printed and Published at Prajasakti Printers & Publishers private Ltd. D .No 14-12-19, Krishna Nagar, Tadepalli (M) Guntur Dt.
Ph: 9490098977. Editor : S. Venkatarao, RNI Reg.No. APTEL/2006/17554. Vol.14, No.11. Published on May 1, 2019